Vol. VI

Book 2

20th March, 1984
Tuesday
30 Phalgun, 1905 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

PAGES

1. Oral Answers To Questions ... ... ... ... 100

2. Short Notice Questions And Answers ... ... 127

3. Matters Under Rule 329 ... ... ... ... 138

 Re : Damage to Crops by BPH Cheffy Earheads and Other Diseases in Nalgonda District.

 Re : Disolution of Gudivada Municipality.

4. Calling Attention Matters ... ... ... ... 149

 Re : Election of Chairman of the District Grandhalaya Samstha, Karimnagar District.

 Re : Collection of Capitation Fee by a Private B. Ed. College at Kurnool.

5. Business of the House ... ... ... ... ... 163

6. Papers Laid on the Table ... ... ... ... 164

7. Messages From the Council ... ... ... ...... 164

(Contd on 3rd Cover)

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at Navayugam Power Press for M/s The Nellore Printer's Association, Nellore.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : ... | Sri T. Satyanarayana |
| Deputy Speaker : ... | Sri A. Bheem Reddy |
| Panel of Chairmen : .. | 1. Sri D. Narayana Swamy |
| | 2. Sri T. Vasudeva Rao |
| | 3. Sri M. M. J. Thomas Chowdary |
| | 4. Kumari K. Prasuna |
| | 5. Sri Mandali Venkata Krishna R |
| | 6. Sri P. Ramachandra Reddy |
| Secretary : ... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries : ... | Sri M. Viswanadham. |
| | Sri C. Venkatesan |
| Assistant Secretaries : ... | 1. Sri N. Pattabhi Rama Rao |
| | 2. Sri P. Satyanarayana Sastry |
| | 3. Sri P.V.K.LN.V Raghava Sarm |
| | 4. Sri K.V.N. Appa Rao |
| | 5. Sri V. V. Subrahmanyam |
| | 6. Sri V. V. Bhaskara Rao |
| Chief Reporter : ... | Smt. M. V. S. Jayalakshmi. |

CONTENTS — (Contd)

PAGES

8. Annual Financial Statement (Budget) For 1984-85 ... 166

Demands For Grants

Police Administration

Jails Administration

Stationery and Printing Department

Fire Services.

Treasury and Accounts Administration

Pensions

Loans to Government Servants and other Miscellaneous Loans

Administration of Justice

9. Annual Financial Statement (Budget) For 1984-85 ... 176

Demands for Grants

Education (Discussion Contd)

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Twenty Second Day of the fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## TUESDAY THE 20th MARCH, 1984

The House met at Half-past Eight of the Clock

( MR. SPEAKER IN THE CHAIR )

## ORAL ANSWERS TO QUESTIONS.

### DEATH OF THOUSANDS OF SHEEP DUE TO BLUE TONGUE DISEASE IN WARANGAL DISTRICT

201—

*3985—Q.— Sarvasri M. Jagannadham, (Wardhannapet) K. Papaiah, (Ramannapet) K. Narasimha Reddy, (Bhongir) K. P. Reddaiah, (Vuyyur) D. L. Ravindra Reddy, (Mydukur) G. Narasimulu Naidu, (Makthal) D. Ravindra Naik, (Deverkonda) M. Kasi Reddy, (Kanigiri) K. Nagarjun Reddy, (Cumbum) V. V. Narayana Reddy, (Markapur) D. Chowdri, (Parchur) P. Ashoka Gajapathi Raju, (Vizianagaram) A. Madan Mohan, (Siddipet) S. Sidda Reddy, (Madhira) B. Lakshmikanth Rao, (Indurthi) and M. Omkar, (Narasampet) : Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) whether it is a fact that thousands of sheep died of Blue Tongue disease in Warangal district ;

(b) the steps taken by the Animal Husbandry Department to prevent the said disease ; and

(c) whether it is also a fact that the District Officials of the Animal Husbandry Department had failed in preventing the said disease ?

వ్యవసాయ శాఖమంత్రి ( శ్రీ కె. జానారెడ్డి ) :-

(ఎ) గత సంవత్సరం వరంగల్లు జిల్లాలో గొర్రెలకు బ్లూ టంగ్ (మూతి వాపు) వ్యాధి సోకినట్లు కనుగొన్నారు. ఈ వ్యాధి సోకినంత మాత్రాన గొర్రెలు

---

*An asterick before the name indicates confirmation by the Member.

వెంటనే మరణించవు. కానీ, యీ వ్యాధి సోకితే అవి తిండి మానేసి కృశించి పోవడం వల్లే ఎక్కువగా చనిపోతున్నాయి.

(బి) తుపాను మూలంగా సంభవించే ప్రకృతి భీభత్సానికి ముందు, అటు తరువాత తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను గురించి పశు సంవర్ధకశాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలను మంద నుండి వేరు చేసి, వాటి ఆలనపాలన చూడడం, వాటికి గంజి రాగించడం, రోగనిరోధక మందులతో చికిత్స చేయడం, వాటి మృతులను ఖననం చేయడం మొదలైన పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. పై విషయాలన్నింటినీ ప్రచురణల ద్వారాను, రేడియో, టెలివిజను ద్వారా కూడా తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా, శాఖ సాంకేతిక సిబ్బంది ఆ వ్యాధి సోకిన ప్రదేశాలకు స్వయంగా వెళ్ళి కూడా యీ విషయాలను తెలియజేస్తున్నారు.

(సి) లేదండీ, జిల్లా, క్షేత్ర స్థాయిలలోని శాఖీయ అధికారులు వ్యాధి సోకిన గొర్రెలకు సకాలంలో చికిత్సచేసి, వాటిని సంరక్షించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ వింత వ్యాధికి మనదేశంలో టీకామందు ఏదీలేదు. ఇది మన రాష్ట్రంలో కొత్తగా సోకిన వ్యాధి అయినందువల్ల, యిది మళ్ళీ వ్యాపించకుండా అరికట్టడానికిగాను భారత పశువైద్య పరిశోధనా సంస్థ యీ వ్యాధి కారణాలను గురించి పరిశోధన జరుపుతున్నది.

శ్రీ ఎం. జగన్నాథం :- అధ్యక్షా, బ్లూటంగ్ వ్యాధి వలన వరంగల్ జిల్లాలో ఎన్ని గొర్రెలు చనిపోయాయి? ఈ వ్యాధి సోకిన వెంటనే నిముషాల మీద మందలోని సగం గొర్రెలకు కూడా వ్యాపించడం, చనిపోవడం జరుగుతోంది. డిపార్టుమెంటు వారు వచ్చి చూడడం జరుగుతుంది. కానీ ఈ వ్యాధి నివారణకు ఏ మందులు వాడాలో తెలియదు. అందుకుగాను బడ్జెటు లేదు. ప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకోవాలి. చనిపోయిన గొర్రెల నిమిత్తమై ఏ సహాయం చేస్తారు? ప్రయివేటు వారు ఈ వ్యాధి సోకిన గొర్రెలను రక్షించడానికి గాను స్ప్రింగ్ లనే టాబ్లెట్‌ను వాడి కొంత వరకు అదుపు చేయగలుగుతున్నారు. ఆ టాబ్లెట్ ఖరీదు రు. 1-50 ప్రభుత్వం దీనిని కొనే విషయంలో చర్య తీసుకోవాలి. వేలాది గొర్రెలు చనిపోవడం వల్ల గొర్రెల కాపరులకు ఎంతో నష్టం కలుగుతోంది. ఏ రకంగా చర్య తీసుకుంటారు?

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, వరంగల్ జిల్లాలో 15,567 గొర్రెలు ఈ వ్యాధి వలన చనిపోయాయి. కాని ఈ వ్యాధి సోకిన గొర్రెలు 1 లక్ష 50 వేల పైన ఉన్నాయి. నివారణలో వైఫల్యం వలన చాలా మంది ఈ వ్యాధి సోకిననే గొర్రెలను అమ్మేసుకుంటున్నారు. ఇది చాలా కొత్త వ్యాధి. విచిత్రమైనది. ఇంతకు ముందు ఎప్పుడూ ఈ వ్యాధి రాలేదు. గత సంవత్సరం అక్కడక్కడా ఉంది. ఈ సారి విపరీతంగా ఉంది. దీని నివారణకు ప్రత్యేకంగా మందులు కాని వాక్సిన్ గానీ

లేదు. భారత పశు పరిశోధనా సంస్థలోని నివారణోపాయం లేదు. ఈ వ్యాధి సోకిందని తెలియగానే భారత పరిశోధనా సంస్థను సంప్రదించి, నివారణకు గాను గొర్రెలకు ఆంటీబయాటిక్స్ వాడమనీ, రాగి గంజిని త్రాగించమనీ, పొటాషియం పెర్మాంగనేటుతో వాటి మూతులను శుభ్రం చేయాలనీ గొర్రెల పెంపకందార్లకు వివరించడం జరిగింది. ఎక్కడ ఈ వ్యాధి సోకిందో తెలియగానే, డిపార్టుమెంటు వెళ్లి ఈ విధంగా చేయాలని ప్రచారం చేయడం కూడా జరిగింది. వరంగల్‌లో రు. 1,35,000 కేటాయించడం జరిగింది. డబ్బు లేని కారణంగా గొర్రెలు చనిపోతున్న మాట మాత్రం వాస్తవం కాదు.

శ్రీ వి. వి. నారాయణరెడ్డి :- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో ఈ గొర్రెల సంపద ఉన్న మాట వాస్తవమా ? ఎన్నో గ్రామాలలో యీ గొర్రెలు ఈ వ్యాధి వలన తుడిచిపెట్టుకుపోయిన మాట వాస్తవమా ? ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోనే ఎక్కువగా ఈ గొర్రెల సంపద ఉన్న మాట వాస్తవం కాదు. మహబూబ్‌నగర్, నల్గొండలలో ఎక్కువగా ఉంది. ఈ వ్యాధి నివారణకు అసలు మందే లేదనేది వాస్తవం. డబ్బు లేకపోవడం వల్ల నివారణ కావడం లేదు అనేది వాస్తవం కాదు. పరిశోధనా సంస్థలో కూడా ఫలానా మందు వల్ల ఈ వ్యాధి నివారించబడుతుందనేదిలేదు. విదేశీ సైంటిస్టులను కూడా సంప్రదించడం జరిగింది. ఈ వ్యాధి వల్ల చనిపోయిన గొర్రెకు రు. 100 సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :- అధ్యక్షా, మొత్తం రాష్ట్రంలోనే యీ వ్యాధి ఎక్కువగా వుంది. లక్షలాది గొర్రెలు చనిపోతున్నాయి. నల్గొండలో అయితే దాదాపు సోర్సె లేకుండాపోయింది. దారిద్ర్య రేఖ నుంచి పైకి తేవడానికిగాను అప్పులు యివ్వగా కొనబడిన గొర్రెలన్నీ చనిపోయాయి. అప్పులు ఎక్కడనుంచి కడతారు ? వారికి ఏ రకంగా సహాయం చేస్తారు ? మందు లేదనేది ఒకటే మాటా ? సహాయంచేసే మార్గమేమిటి ? ఇచ్చిన అప్పులను రద్దు చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, భీమా చేసిన వాటికైతే డెత్ సర్టిఫికేట్ వుంటే ఆటోమాటిక్‌గా ప్రభుత్వ సహాయం లభిస్తుంది. లేకపోతే మాత్రం లీగల్‌గా చిక్కు వస్తుంది. అయినప్పటికీ సైక్లోన్ సమయంలో యీ వ్యాధిసోకి చనిపోయిన వాటి లెక్కలను తీసుకుని గొర్రెకు రు.100 సబ్సిడీ, మిగతాది బ్యాంకునుంచి అప్పు యిప్పించే విధానం చూసి ఏర్పాటు చేయడం జరుగుతుంది. బ్యాంకులు యివ్వని పక్షంలో డి. ఆర్. డి. ఎ. స్కీముల ద్వారా యివ్వబడే అప్పులను యింకా పెంచి, గొర్రెల పెంపకం దారులకు తిరిగి గొర్రెలు కొనుక్కునే ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూరు) :- ఈ వ్యాధికి వాక్సిన్ లేదని మంత్రిగారు చెప్పారు. పోయిన వర్షాకాలంలో వచ్చిన యీ వ్యాధి యీ సంవత్సరం వర్షాకాలంలో కూడా రావచ్చు. అది రాకుండా చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? మన దేశంలోని వైటాలజికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో కొన్ని విదేశాలనుండి కొని ఏదైనా వాక్సిన్ కనిపెట్టే ప్రయత్నం చేశారా? వచ్చే సంవత్సరం యీ వ్యాధి రాకుండా చూస్తామనే హామీ యివ్వగలరా? విదేశాలనుండి అయినా మందు తెప్పించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- వాక్సిన్ గురించి భారత పరిశోధనా సంస్థలో రిసెర్చి జరుగుతున్నది. ఇతర దేశాలనుండి తెప్పించటానికి, మన దేశంలో తయారు చేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ టి. శీరాం (అబ్బిదాలపలస) :- భారత పరిశోధనా సంస్థ పరిశోధన చేస్తున్నదని చెప్పారు. వచ్చే సంవత్సరం తిరిగి యీ వ్యాధి రాకుండా అప్పటికైన వాక్సిన్ తెప్పించే ప్రయత్నం చేస్తారా? ఈ వ్యాధివల్ల నష్టపడిన వారికి ఏమి సహాయం చేస్తున్నారో తెలుపుతారా?

శ్రీ కె. జానారెడ్డి :- వ్యాధి రాకుండా చూడటానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. వ్యాధి రాకుండా గ్యారంటీ యిస్తారా అంటే ఎలా యివ్వగలమో తామే చెప్పండి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (సుజాత్‌నగర్) :- గొర్రెలను కోల్పోయిన వారికి చేస్తున్న సహాయం గురించి మంత్రిగారు చెప్పాలి. వాక్సిన్ కనిపెట్టడం ఒకటి, మందు గొర్రెలను కోల్పోయిన వారికి చేస్తున్న సహాయం ఏమిటి?

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :- మంత్రిగారు 15567 గొర్రెలు చనిపోయాయని చెప్పారు. జిల్లాపరిషత్ మీటింగ్‌లో 75 వేలకుపైగా గొర్రెలు చనిపోయినట్లు మా వరంగల్ జిల్లా కలెక్టరు చెప్పారు. సహాయం కూడా చేస్తున్నామనీ, లోన్స్ యివ్వడం జరుగుతున్నదని కూడా కలెక్టరుగారు చెప్పారు. ఇన్స్యూర్ చేసినవారికే వంద రూపాయల సబ్సిడి వస్తున్నది కాని మిగిలిన వాటికి యివ్వడం లేదు. బ్యాంకుల ద్వారా లోన్స్ తీసుకొన్న వాటికే ఇన్స్యూరెన్స్ వున్నది కాని స్వంతంగా కొనుక్కున్న వాటికి ఇన్స్యూరెన్స్ లేదు. వాటికికూడా వందరూపాయల సబ్సిడి యిస్తారా? బ్యాంకుల నుండి లోన్స్ యిప్పిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- వరంగల్ నుండి డిపార్టుమెంటు సేకరించిన సమాచారం బట్టి 15 వేల చిల్లర గొర్రెలని చెప్పడం జరిగింది. సభ్యులు 75 వేలు అన్నారు. కావాలంటే తిరిగి లెక్కలు తీయించటానికి అభ్యంతరం లేదు. వరంగల్ జిల్లాకు 2 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది. ఇంకా అవసరమైతే యివ్వటానికి సిద్ధంగా

వున్నాము. లోన్ తీసుకున్నవారికి మాఫీ చేయడం సహజం. లోన్ తీసుకున్నవారికి ఇన్స్యూర్ చేయించడం జరుగుతుంది. వారికి సంద రూపాయలు వస్తుంది. ఇంకా డి. ఆర్. డి. ఎ. క్రింద, యితరత్రా సహాయం చేయడం జరుగుతుంది. అప్పులు యిప్పించే ఉద్దేశ్యం వుంది. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ పరహా సహాయం అందించడం జరుగుతుంది. పెద్ద పెద్ద భూస్వాములు, వేలకొలది గొర్రెలు గలవారి విషయంలో ..

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :- భూస్వాముల గురించి మేము అడగడం లేదు. షెప్పర్డ్ కమ్యూనిటికి చెందిన చిన్నవారి గురించి మేము అడుగుతున్నాము. ఈ జబ్బు మనుషులకు కూడా వచ్చే ప్రమాదం వుంది. జబ్బు రాగానే కసాయివాడికి అమ్మితే వాడు వాటి మాంసం అమ్మినప్పుడు అది తిన్నవారికి ఆ జబ్బు రావడానికి అవకాశం వుంది. అలా అమ్మకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఇక రెండవది, డాక్టర్ నుంచి పోస్ట్‌మార్టమ్ సర్టిఫికేట్ తెస్తేనే సబ్సిడి యిస్తామని అంటున్నారు.

No doctor is coming forward to conduct post-mortem and by virtue of it, they are loosing the subsidy amount. How are you going to help them and what action is the Government taking in this regard?

శ్రీ కె. పి. రెడ్డయ్య :- కాంపెన్‌సేషను యివ్వాలంటే ఇన్స్యూర్ చేయాలంటున్నారు. గొర్రెలకు అప్పులు యిచ్చేటప్పుడే వాటిని ఇన్స్యూర్ చేయాలి అంటే ఎవరైతే అప్పు యిచ్చి కొనిపిస్తారో ఆ కొనే సమయంలోనే వాటిని ఇన్స్యూర్ చేయాలి, కాని కొన్నతరువాత వారుచేసుకోవాలంటే అయ్యేపనికాదు. ఆఫీసర్సుచేతనే చేయించాలి. ఈ రోగాన్ని అదుపులో పెట్టడానికి యానిమల్ హజ్బెండరి డిపార్టుమెంటు ద్వారా ఇంజక్షన్సు గాని ట్యాబ్లెట్సు గాని సప్లయి చేయించి రోగం వున్నా లేకున్నా ప్రివెంటివ్ మెజరుగా యిప్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? వ్యాధి ప్రతి సంవత్సరం రావడం ఖాయం. పశువుల ఆసుపత్రిలలో ఇంజక్షన్సుగాని ట్యాబ్లెట్సు గాని స్టాక్సు పెడితే వారు వాడుతారు. ఇదివరలో మా కృష్ణా జిల్లాలో వరదలు వచ్చినప్పుడు పశువులు పోయినవారికి కాంపెన్సేషను యిస్తామని, లేకపోతే కొని యిస్తామని లేకపోతే సబ్సిడి యిస్తామని శ్రీనివాసులు రెడ్డిగారు హామీ యిచ్చారు. కాని యింతవరకు ఏ ఒక్కడానికి కాంపెన్సేషను యివ్వలేదు, సబ్సిడి యివ్వలేదు. ఆ విషయాన్ని పట్టించుకున్న నాధుడు లేడు. ఈ విషయం గురించి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తుంది. వరద బాధితులకు సబ్సిడి యివ్వడం లేదు.

శ్రీ ఎస్. సంజీవరావు (చెన్నూరు) :- ఈ బ్లూటంగ్ వ్యాధి మా చెన్నూరు తాలూకాలో కూడా వచ్చింది. మంత్రిగారు కూడా చూశారు. భీమారం ఏరియాలోని పొనూరు, శివారం, కిష్టాపురం, వేలాలలో యీ వ్యాధి సోకి రెండు వేల గొర్రెలు చనిపోయినవి, వాటికి సబ్సిడి మంజూరు అయినట్లు తెలుస్తున్నది. అక్కడ వున్న వెటర్నరీ డాక్టరు వారికి అందకుండా చేస్తున్నట్లు తెలుస్తున్నది. దాని గురించి పరిశీలిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ రోగ నివారణకు ప్రతిపాదనలు వున్నవని మొదటి సారి జవాబులో చెప్పాను. దాని కొరకు యిక్కడి సైంటిస్టులు రీసర్చి చేయడమే గాకుండా భారత పరిశోధనా సంస్థ వారితో మీటింగ్సు నడుస్తున్నవి. వారితో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే సంవత్సరానికి తగినటువంటి వాక్సిన్ తయారు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎర్జంటుగా వుండి భారత పరిశోధన సంస్థతో కరస్పాండెన్సు జరుపుతున్నది. ఇతర దేశాల నుండి కూడా దీని విషయములో ఆలోచన జరుగుతుంది. వెంటనే దీనిని అరికట్టడానికి తీవ్రమైనటువంటి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం చాలా ఎర్జంటుగా వుండవలెనని మనవి చేస్తున్నాను. యిన్స్యూరెన్సును లోను యిచ్చేప్పుడే చేయాలనే ప్రతిపాదనను ఆలోచన చేసి ఆ విధంగా చేయడానికి పరిశీలన చేస్తాము. కృష్ణా జిల్లాలో 15 వేల రూపాయలు రిలీజు చేయడం జరిగింది. సైక్లోను సమయములో కోల్పోయినవారికి - వంద రూపాయల చొప్పున సబ్సిడి యివ్వడానికి - డిస్ట్రిబ్యూషను సంగతి ఆ డిపార్టుమెంటునుండి తెలుసుకోవచ్చు. చెన్నూరు ఏరియాలో డబ్బు రిలీజు అయినప్పటికీ వారికి అందకుండా చేస్తున్నారని చెప్పారు, ఆ విషయం పరిశీలించి అక్కడ ఎలాట్ చేసిన ప్రకారం వారికి అందేట్లు చూస్తాను. సమరసింహారెడ్డిగారు అడిగినవి రెండు ప్రశ్నలు. ఒకటి వాక్సిన్ గురించి, భారత పరిశోధనా సంస్థతో కరస్పాండెన్సు చేస్తున్నాం. రెండవది, సబ్సిడి ఏ విధంగా యిస్తారు ఎట్లా రక్షిస్తారు అనేది వుంది. దానిని పరిశీలిస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- వారు చెప్పినది నేను అడుగలేదు, నేను అడిగినవి వారు చెప్పలేదు.

ఆంధ్ర ప్రదేశ శాసన సభ 8వ సమావేశం

## SUBSIDY TO FISHERMEN IN A. P. WHO PURCHASED MECHANISED BOATS

202—

*2609—(K)-Q.—Sarvasri Vasantha Nageswara Rao, (Nandigama) T. S. L. Naikar, (Sampara) and C. Ramachandra Rao, (Tallarevu) :- Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) whether there is any proposal with the Government to give subsidy to the fishermen in A. P. who purchase the mechanised boats run with High Speed Diesel Oil ;

(b) if so, the particulars in that regard ;

(c) whether the Government are considering to exempt the fisherman who own and run the said mechanised boats from the Sales Tax ?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

ఎ) మరపడవలపై సబ్సిడీ ఇచ్చే పథకాన్ని పునరుద్ధరించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

బి) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున, ఆ పథకాన్ని పునరుద్ధరించ డానికిగాని, ఇంకో విధంగా గాని నిర్ణయం తీసుకున్న తరువాత వివరాలను తయారు చేయడమవుతుంది.

సి) లేదండీ.

శ్రీ వి. నాగేశ్వరరావు :- మన రాష్ట్రములో ఫిషర్‌మెన్ ఎక్కువగా వున్నారు. చిన్న చిన్న పడవలతో చేపలు పట్టుకోవడం కష్టంగా వుంది. మెకనైజ్డు బోట్సు కొన డానికి వారిని అభివృద్ధిపరచడానికి ఏవైనా పథకాలు వున్నాయా అంటే వున్నవి అన్నారు. ఆ పథకాల వివరాలు ఏమిటో చెప్పాలి. మరి వాటిని నడుపుకునే వారిని సేల్స్ టాక్సు నుండి ఎగ్జంప్ట్ చేస్తారా ? ఈ రాష్ట్రములో మత్స్య పారిశ్రామికులు ఎక్కు వగా వున్నారు, వారి శ్రేయస్సు కొరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వున్నవి, వాటి వివరాలు చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి :- వివరాలు ఏమి చెప్పాలి ? డీసెల్ ఆయిల్‌తో నడిచే మర పడవలను కొనుగోలు చేయునట్టి ఆంధ్ర ప్రదేశ్‌లోని మత్స్యకారులకు సబ్సిడి యిచ్చే పథకం ప్రభుత్వము ఆలోచనలో వుందా అంటే అది ప్రభుత్వ ఆలోచనలో వుంది అని చెప్పాను. ఏ విధంగా యిస్తారనేది ఆ ఆలోచన పూర్తి అయిన తరువాత చెప్ప డానికి వీలుంటుంది. గతములో సబ్సిడి ఇచ్చినట్లుగా వుండాలా, అది రివైజ్ చేయాలా, లేకపోతే కొత్త రూపములో యివ్వాలా అనేది ఆ పథకము పూర్తి అయిన తరువాత వివరించడానికి సాధ్యం అవుతుంది. పరిశీలనలో వున్నప్పుడు ఎట్లా చెబుతాము ?

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ :- పెద్ద పెద్ద ట్రాలర్సుకు ఆయిల్ సబ్సిడి యిస్తున్న మాట వాస్తవమా ? చిన్న చిన్న మెకనైజ్డు బోట్సు మీద ఎందుకు యివ్వడం లేదో తెలియపరుస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :- ఆయిల్ సబ్సిడి అనేది కేంద్ర ప్రభుత్వ విషయం గాని రాష్ట్ర ప్రభుత్వానిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆయిల్ సబ్సిడి చేస్తున్నట్లు ఏమీ లేదు.

## REMOVAL OF SURFACE EARTH IN ARUNDALPET, GUNTUR

203—

*413-(W.)-Q.-Sri Nissankara Rao Venkata Ratnam (Guntur-II) :- Will the Minister for Law & Municipalities be pleased to state :

(a) whether the Guntur Municipality passed a resolution on 28-2-83, sanctioning Rs. 96,000 for removal of surface earth on Arundalpet 2nd and 12th line, Guntur ;

(b) who is the contractor and what is his quotation ;

(c) whether the surface earth is due to drainage excavation under taken by the Public Health Department ;

(d) whether it is not the duty of the Public Health Department to restore the roads to its natural position after drainage work was completed ;

(e) whether the drainage work was completed in those line and if so completed whether the roads are restored to their original position and if not restored, what is the action taken by the Municipality against the Public Health Department ?

న్యాయ మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు)

(ఎ) లేదండీ. అరండల్‌పేట 2వ లైను నుండి 12వ లైను వరకు ప్రతి లైను లోను పడివున్న మట్టిని తొలగించేందుకు గుంటూరు మునిసిపల్ కౌన్సిలు 30-11-82 తేదీనాడు తమ 1119వ తీర్మానంలో రూ. 89,000-ల అంచనా మొత్తాన్ని మంజూరు చేసింది. పై పని నిమిత్తం రూ. 48,600/-ల అతి తక్కువ టెండరును 23-2-83న కౌన్సిలు తమ తీర్మానంలో అంగీకరించింది.

(బి) కంట్రాక్టరు పేరు శ్రీ వి. సాంబిరెడ్డి. ఆయన పెట్టియున్న టెండరు మొత్తం రూ. 48,600/-లు మాత్రమే.

(సి) మురుగునీటి కాలువలు, కందకాలలో చేరిన పూడికను, తీసివేసినందువల్ల పాత భవనాలు పడిపోయినందువల్ల ఆ వీధులలో మట్టిపేరుకుపోయి ఉంది. అక్కడ క్రొత్త భవనాల నిర్మాణం చేపట్టినారు.

(డి) అవునండి. కాని క్రొత్తరోడ్డు వేయడం ప్రజారోగ్యశాఖ కర్తవ్యం కాదు.

(ఇ) 1980-81లో ప్రజారోగ్య ఇంజనీరింగు శాఖ మురుగునీటి కాలువలు శుభ్రం చేసే పనులు నిర్వహించింది. తన పని పూర్తి అయిన తర్వాత రోడ్లలో ఏర్పడిన గోతులు పూడ్చివేసింది. దరిమిలా ఎక్కడైనా ఆ మార్గంలో గుంటలు ఉన్నట్లు కనిపిస్తే వాటిని కూడా, ఎప్పటికప్పుడు పూడ్చివేస్తున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :- డ్రైయినేజి వేయడానికి మధ్యలో సిమెంటురోడ్లు పగలగొట్టి. గోతులు త్రవ్వినారు. అసలు కాంట్రాక్టు విషయం ఏమిటంటే, రోడ్లు పగలగొట్టి, ప్రక్కన మట్టి వేయడానికి, మరల పూడ్చేటప్పుడు ఆ మట్టినేవేసి పూడ్చాలని కాంట్రాక్టరుకు యిచ్చారు. డ్రైయినేజి పని అయిపోయిన తరువాత మట్టిని వేసి గోతులను పూడ్చలేదు, అయితే ఆ పనిని మాత్రం ప్రత్యేకంగా యింకో కాంట్రాక్టరుకు యిచ్చారు. ఆరోజు సమావేశములో నేను కూడా వున్నాను. రు. 96 వేలకు ఒక తీర్మానాన్ని యాక్సెప్ట్ చేశారు. అందువల్ల ఆ కాంట్రాక్టరే ఆ పనిని చేయవలసి వున్నప్పుడు దానిని మరొక కాంట్రాక్టరుకు ఎందుకు యిచ్చారు ? ఇది రెండు ప్రశ్నల విషయం. టవున్ మొత్తము చూస్తే కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నది. అతను ఆ పనిని చేయకపోతే, ఆనాడు ఈ ప్రశ్న వేశాము, ఆ తరువాత అతనికి నోటీసు ఇమ్మని పబ్లిక్ హెల్త్ వాళ్లను అడిగారు. "నీవు చేయవలసిన పనిని చేయకుండా వెళ్లిపోయావు. అందువల్ల ఇప్పుడు మేము ఖర్చు చేస్తున్నాము. ఆ డబ్బు సంగతి ఏమిటి తెలియజేయవలసింది" అని నోటీసు ఇమ్మని అడిగారు. దానిపై కాంట్రాక్టరు నుంచి డబ్బు రాబట్టుకోడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఆన్సర్‌లో చదివిన ప్రకారం చివరి ప్రశ్న డ్రైయినేజి దాగువేయడానికి పబ్లిక్ హెల్త్ వాళ్ల పర్మిను టేకప్ చేశారు, ఏదయితే డ్రైయినేజి చివరి లైన్ల ఎక్స్‌కవేషన్‌లో ఎర్త్ వచ్చిందో, దాన్ని పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వాళ్లు రిమూవ్ చేశారు. కాకపోతే ఆ వీధుల్లోని పాత బిల్డింగులను పడగొట్టడంవల్ల, కొత్త బిల్డింగులను కట్టడం వల్ల డెబ్రిస్ ఆ వీధుల్లో ఏర్పడింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :- అది వాస్తవము కాదు. అది గోతులు త్రవ్వగా వచ్చిన మట్టి. డ్రైయినేజి వేసిన తరువాత ఆ మట్టిని మరల అందులోనే వేస్తారు. అంతేగాని ఆ మట్టిని రిమూవ్ చేయరు. తమరికి తెలుసు. డ్రైయినేజి గొట్టాలు వేసిన తరువాత ఆ త్రవ్విన మట్టిని అందులోనేవేసి పూడ్చుతారు. అది ఆ కాంట్రాక్ట్‌లో వున్న విషయం. అది పబ్లిక్ హెల్త్ వాళ్లు రిమూవ్ చేయవలసిన అవసరము లేదు, ఆ విధంగా కండిషన్‌లోనే వున్నపుడు కాంట్రాక్టరుమీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఏవైతే ట్రెంచెస్‌వల్ల గోతులు ఏర్పడ్డాయో, మరల ట్రెంచెస్‌వల్ల తీసిన మట్టితోనే గోతులను భర్తీ చేయడం జరుగుతుంది. ఇక్కడ ఈ కేసులో రెండవ కాంట్రాక్టరుకు ఇవ్వడంలో కారణం ఏమిటంటే పాత బిల్డింగులు పడగొట్టడంవల్ల, కొత్త బిల్డింగులు కట్టడంవల్ల ఏర్పడిన డెబ్రిస్‌ని ఆ వీధుల్లోని ప్రజలు తీయాలని గొడవ చేసినందువల్ల యింకో కాంట్రాక్టరుకు రు. 8,600 లకు యివ్వడం జరిగింది. లోయర్ కొటేషన్‌వారికి పని యిచ్చాము. పని పూర్తిచేయడానికి మునిసిపల్ కార్పొరేషన్ ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :- ఇది మరి దారుణంగా వుంది. ఏదో ప్రమాదాన్ని రక్షిద్దామని ప్రశ్న వేస్తే, కాంట్రాక్టరును రక్షించడానికి సమాధానము చెబుతున్నారు. ఆ మట్టిలోనే గోతులను పూడ్చాలని ఆ కాంట్రాక్ట్ లోనే వుంది. అలను పూడ్చలేమంటే అందుకు ఆనాడు ఒప్పుకున్నారు. ఆనాడు మీటింగు జరిగిన రోజున కాంట్రాక్టరుకు నోటీసు యివ్వమని చైర్మన్‌గారు క్లియర్‌గా పబ్లిక్ హెల్త్ వాళ్లకు ఆదేశించారు. నేనుకూడా ఆ మీటింగులో వున్నాను, "మేము డబ్బు అదనంగా ప్రజల కోసం ఖర్చు చేస్తున్నాము, మీరు డబ్బు ఇస్తారా లేదా" అని నోటీసు ఇమ్మని అన్నారు. ఇపుడు వారిని సేవ్ చేసే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఎప్పుడైనా సరే ఆ కాంట్రాక్టరు ఎవరో, ఆయనమీద వున్న పేరును బట్టి, డబ్బును రాబట్టే ప్రయత్నము చేస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఈ విషయం తప్పకుండా ప్రభుత్వము పరిశీలిస్తుంది. ఎందుకంటే నా దగ్గరున్న ఇన్‌స్పెక్షన్ బట్టి చెప్పడం జరిగింది. తప్పకుండా దానిపై చర్య తీసుకొంటాము.

## LEGAL AID TO POOR

204—

*1619—Q—Sarvasri V. Ram Bhupal Chowdary, (Kurnool) N. Prakash Jain, (Adoni) Will the Minister for Law & Municipalities be pleased to state :

(a) Whether the Government are granting any legal aid to the poor ;

(b) if so, the number of poor people provided the said aid during 1982-'83 in Kurnool District, and

(c) the amount spent during 1982-'83 on this account in Kurnool District ?

(Sri Y. Ramakrishnudu)

(a) Yes Sir,

(b) One, and

(c) Rs, 150/-

శ్రీ వి. రామభూపాల చౌదరి :- రెండవ ప్రశ్నకు సమాధానంగా ఒకరని అన్నారు. ఎంతోమంది పేద ప్రజలు న్యాయస్థానాలకు పోలేకపోతున్నారు; అనేది ప్రభుత్వము గ్రహించిందా ? పబ్లిసిటీ లోపం వల్లనా లేక ఏ కారణం చేత పేద ప్రజలు ఆర్థిక సహాయాన్ని స్వీకరించలేక పోతున్నారు ? మన ప్రభుత్వము పేద ప్రజలకు లీగల్ ఎయిడ్ అందించడం కోసము భారీ ఎత్తున ప్రతిపాదనలు చేయదలచుకొన్నదా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- రు. 150 లు మాత్రమే యింతవరకు యిచ్చారు. రు. 150 లకు ఏ లాయర్ దొరుకుతాడు ? దొరకడు కాబట్టి ఆ ఎమౌంటును ఎక్కువ చేస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇది కర్నూలు జిల్లాకు సంబంధించిన లీగల్ ఎయిడ్ స్కీము. 15 కేసులు రాగా, వాటిని నారమ్స్ను బట్టి సెలక్ట్ చేయడం జరుగుతుంది. దానిలో యిప్పటివరకు ఒకటి మాత్రమే సెలెక్టు చేశాము. 3 కేసులు పెండింగ్‌లో వున్నాయి. మిగతా కేసులు రెజెక్ట్ చేశాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :- 1982-83 సంవత్సరానికి సంబంధించింది చెప్పారు. అసలు బడ్జెట్ ప్రొవిజన్ ఎంత వుండింది ? ఎంత ఖర్చు చేశారు ? 1983-84 లో ఎంత బడ్జెట్ వుండింది ? ఎంత ఖర్చు చేశారు ? 1982-83 లో ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి రాష్ట్రం మొత్తం మీద ?

శ్రీ వై. రామకృష్ణుడు :- 1982-83 లో రు, 5 లక్షలు బడ్జెటు వుండింది. ఇప్పటివరకు 1982-83 లో 467 కేసులకు గ్రాంటు యివ్వడం జరిగింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- 467 కేసులు వస్తే ఒకే అప్లికేషన్ ఎందుకు సెలక్టు చేశారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను ముందు చెప్పింది ఒక అప్లికేషన్ కర్నూలుకు సంబంధించింది. స్టేట్ వైడ్‌గా 82-83 లో 467 కేసులకు గ్రాంటు బెనిఫిట్ పొందారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- 467 మందికి లీగల్ ఎయిడ్ క్రింద గ్రాంట్ మంజూరు అయిందని అన్నారు. ఇచ్చిన డబ్బు ఎంత ? డబ్బు యిచ్చేందుకు మీ నారమ్స్ ఏమిటి ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఈ కేసులు సెలెక్టు చేయడానికి మీన్స్ టెస్టు, పర్సన్ టెస్టు, ప్రియిమాఫేసీ టెస్టు. ఈ మూడు టెస్టులు జరుగుతాయి. మీన్స్ టెస్టులో రు. 500 ల కంటే ఎక్కువ ఆదాయం వుండకూడదు. అదేవిధంగా రు, 15 వేల కంటే ఎక్కువ ప్రాపర్టీ వుండడానికి వీలులేదు. ప్రియిమాఫేసీ టెస్టు ఆ కేసు లోని పాయింట్స్‌ని బట్టి నిర్ణయం చేస్తారు. అదేవిధంగా రీజన్స్ కూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. ఈ టెస్టులు చేసిన తరువాత, అప్పుడు ఆ కేసును సెలెక్టు చేయడం జరుగుతుంది. డబ్బు కూడా యివ్వడం జరుగుతుంది. 1982-83 లో 467 కేసులకు గ్రాంటు యిచ్చాము, ఈ ఎమౌంట్ వివరాల గురించి నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. సభ్యులకు అందజేస్తాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :- అసలు ప్రభుత్వము లీగల్ ఎయిడ్ చేస్తున్నదని పేద ప్రజలకు తెలుసా ? వారు చెప్పిన నారమ్స్‌కు సరిపోయేటట్లు అప్లికేషన్స్ రాలేదా ? లేకపోతే డబ్బు ఖర్చు కాకపోవడం కారణం ఏమి ? కోర్టుకు వెళ్లలేని నిర్భాగ్యులు, దౌర్భాగ్యులు ఈ రాష్ట్రములో చాలా మంది వున్నారు. వాళ్ల సహాయార్థం ప్రభుత్వము తలపెట్టిన యీ కార్యక్రమం వాళ్లకు తెలియజేయాలంటే ప్రభుత్వము తీసుకోదలచిన ప్రచార సాధనాలుగాని, ప్రభుత్వ కార్యక్రమాలు గాని,

ఏరకంగా తీసుకోదలచుకొన్నారు ? జిల్లాకు ఒకటి అంటే తాలూకా లెవెల్ లో వుంది. అంటే స్టేట్ మొత్తము కింద 23 అంటే పూర్తిగా నామినల్ గా బోర్డు పెట్టినట్లు వుంది. ఈవాళ ప్రభుత్వము మా పక్షాన అందగా వుండాలి చెప్పుకోదానికి ఆశ్చర్యకరముగా చర్యలు ఏమి తీసుకొన్నారు ? భవిష్యత్తులో ఎంత ఖర్చు పెట్టదలచుకున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఈ స్కీముపెట్టి 3 సంవత్సరాలయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 73 క్యాంపులు అన్నిచోట్ల వేయడం జరిగింది. పబ్లిసిటీ తక్కువగా వున్న మాట వాస్తవమే. ప్రతిచోటా లీగల్ ఎయిడ్ క్యాంపులు జరిపినా కూడా పబ్లిక్ లిటిగెంట్స్ చాలా తక్కువగా రావడం జరిగింది. వారు చేసిన సాంక్షన్ ప్రకారం వచ్చిన అప్లికేషన్స్ ని స్క్రూటినీ చేసి, ఎలిజిబిల్ అప్లికేషన్స్ కు మాత్రమే డబ్బు యివ్వడం జరిగింది. బడ్జెటు లాస్ట్ ఇయర్ అంటే ముందు సంవత్సరము కూడా 5 లక్షలు కేటాయించడం జరిగింది. యీ సంవత్సరం అంతకంటే ఎక్కువ పెట్టాలని నిర్ణయించాము.

శ్రీ ఎం. సంజీవరెడ్డి (నంద్యాల) :- 1982-83లో మన రాష్ట్రములో Legal aid to the poor, how much amount is allotted ? దీనికి స్టేట్ లెవెల్ లో ఒక కమిటీ, జిల్లా లెవెల్ లో ఒక కమిటి, తాలూకా లెవెల్ లో ఒక కమిటి వుంది, ఈ కమిటీలకు అప్లికేషన్స్ వస్తే స్క్రూటినింగ్ చేయడం వాస్తవమేనా ? మంత్రిగారు అప్లికేషన్స్ సరిగ్గా రావడం లేదు, కర్నూలు జిల్లాలో ఒకటి వచ్చిందని అన్నారు, నాకు తెలిసినంతవరకు

number of applications are pending at the Block level and district level. Is it a fact are not ?

శ్రీ వై. రామకృష్ణుడు :- కర్నూలు జిల్లాలో ఒకటే అప్లికేషన్ వచ్చిందని చెప్పలేదు. 15 అప్లికేషన్స్ వస్తే, ఎలిజిబిల్ అప్లికేషన్ ఒకటే అయింది. దానికి మాత్రమే యివ్వడం జరిగింది. మూడు అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. మిగతా అప్లికేషన్స్ రెజెక్ట్ చేయబడ్డాయి.

శ్రీ ఎం. సంజీవరెడ్డి (నంద్యాల) :- ఆ అప్లికేషన్స్ ఎవరెవరికి ? ఏ కమిటి వారు స్క్రూటినీ చేసి సెలెక్ట్ చేశారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :- మన రాష్ట్రములో లీగల్ ఎయిడ్ కమిటీలను పెట్టిన తరువాత, ప్రతి జిల్లాకు ఒక లీగల్ ఎయిడ్ కమిటి ఒక తాలూకాకు మాత్రమే యివ్వడం జరిగింది. ఇది ఫేస్డు ప్రోగ్రాం క్రింద ఒక్కొక్క తాలూకాలో పెట్టాలని ప్రభుత్వ ఆలోచనలో వుంది. 83 సంవత్సరము మొదట్లో స్టేట్ వైడ్ కమిటి వేసి, అప్పుడు యింకో తాలూకాలో ఎక్స్ట్రా కమిటి పెట్టాలని అనుకొని మరల 23 జిల్లాలలో 23 లీగల్ ఎయిడ్ కమిటీలు పెట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. ప్రజలకు

దగ్గరగా ఈ కమిటీలను ఏర్పాటు చేస్తే అప్పుడు పబ్లిసిటీ ఎక్కువగా రావడానికి ప్రోత్సాహకరంగా వుంటుందని భావిస్తున్నాను.

శ్రీ డి. మునుస్వామి (కొడుమూరు) :- ఈ స్కీములన్నీ పాల్సుగా తయారయ్యాయి. కర్నూలు జిల్లాలో 15 అప్లికేషన్స్ వస్తే, అందులో ఒకటి మాత్రమే సెలెక్ట్ చేశామని అన్నారు, నాకు తెలిసినంతవరకు.

How many Harijan applications are there and have you sanctioned atleast one application amongst them for legal aid in the district ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇప్పటివరకు ఒక అప్లికేషన్ మంజూరు చేశాము. ఎవరికి అనేది నా దగ్గర సమాచారము లేదు. తప్పకుండా .

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- లీగల్ ఎయిడ్ పేద వాళ్లకు ఇస్తున్నట్లు తెలియని వాళ్లు చాలా మంది వున్నారు. ప్రభుత్వము లీగల్ ఎయిడ్ ఇస్తున్నట్లు తాలూకా స్థాయిలో జిల్లా స్థాయిలో ప్రచార నిమిత్తం ప్రభుత్వము ఏ ఏర్పాట్లు చేస్తున్నది ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇంతకు ముందే చెప్పడం జరిగింది. ప్రచార నిమిత్తం అనేకచోట్ల లీగల్ ఎయిడ్ క్యాంపులు పెట్టాము. 81-82లో 32 క్యాంపులు, 82-83లో 26 క్యాంపులు, 1-4-83 నుండి 31-12-83 వరకు 15 క్యాంపులు మొత్తము 73 క్యాంపులు పెట్టడం జరిగింది. బడ్జెటును ఇంకనూ ఎక్కువ చేయాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశము. ఇపుడు జిల్లాకు ఒక తాలూకాలో మాత్రమే వుంది. దాన్ని యింకో తాలూకాలో ఎక్స్ట్రాగా పెట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. ప్రతి తాలూకాలో ఈ కమిటీలు వస్తే ప్రజానీకంతటకు తెలియటానికి వీలుంటుంది. వచ్చిన దరఖాస్తులను నారమ్సును బట్టి సెలెక్ట్ చేయడం జరిగింది.

శ్రీ టి. సీతారాం :- ఏ ఏ సెంటర్లలో క్యాపులు పెట్టడం జరిగింది. ఎన్ని తాలూకాలలో లీగల్ ఎయిడ్ యిచ్చారు ?

SRI M. VENKAIAH NAIDU (Udaygiri) : Point of order, Sir? Can any Member of the Assembly sit in the Visitors' Gallery, Sir ?

MR. SPEAKER : Who is there ?

SRI D. K. SAMARASIMHA REDDY : He is the Member of the Council Sir.

SRI M. VENKAIAH NAIDU : I am sorry, Sir.

శ్రీ మొహమ్మద్ రజాబ్ అలీ :- లీగల్ ఎయిడ్ కమిటీలు కొన్ని జిల్లాలలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నవి. మా జిల్లాకు సంబంధించినంతవరకు సెషన్ జడ్జి చైర్మన్‌గా వున్నారు. దానిలో నేను కమిటీ మెంబరుగా వున్నాను. ప్రతి తాలూకాలో సెమినార్స్ జరపాలి. అప్లికేషన్స్ కోకొల్లలుగా వస్తున్నాయి. నిధులు తక్కువగా

వున్నందున, పండ్సు కొరకు వ్రాశాను. దానిమీద ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొన్నది ? రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షలు కేటాయించారు. విస్తృత ప్రచారం కొరకు పండ్సు ఫుల్‌గా లేకపోవడంవల్ల, లీగల్ ఎయిడ్ ఎమౌంటును ఫుల్ వాడలేకపోతున్నది. ఈ విషయంలో స్పష్టంగా ఆన్సర్ చేయాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :- నిధులు సరిపోకపోవడంవల్ల యీ సంవత్సరము కూడా ఎక్కువ చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :- 1982 - 83 సంవత్సరానికి రు. 5 లక్షలు కేటాయించడం జరిగిందని అన్నారు 1983-84 సంవత్సరానికి బడ్జెటు ప్రొవిజన్ చెప్పలేదు. 467 మందికి లీగల్ ఎయిడ్ యిచ్చామని అన్నారు, ఎంతెంత ఎమౌంట్ యిచ్చారని అంటే ఇన్వెస్టిగేషన్ తరువాత యిస్తామని అన్నారు, అందులో ఎవరిని ఏ విధంగా వేసుకొంటారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- లీగల్ ఎయిడ్ కమిటీలను వేయడం 1981 లోనే జరిగింది. దానికి సంబంధించిన రూల్సు, నార్మ్సు ప్రభుత్వమే ఫ్రేం చేసింది. దాని ప్రకారం ఎవరయితే కమిటీలలో వాళ్ళు ఏర్పడతాయో, అప్పుడు వేసుకోవడం జరుగుతుంది. లాయర్లను వేసుకోవడం జరుగవచ్చు. ఎవరినైనా వేసుకోవడానికి అవకాశముంది. ఆ జిల్లాకు సంబంధించిన వారికి ఎక్కువగా వేయడానికి ప్రొవిజన్ వుంది. ప్రభుత్వమే యీ కమిటీని వేస్తుంది. 1982-83 లో 467 మందికి డబ్బు ఇవ్వడం జరిగింది. 1-4-1983 నుండి 31-12-1983 వరకు మొత్తంగా 85[illegible] మందికి డబ్బు యివ్వడం జరిగింది. 1983-84 లో రు. 5 లక్షలు కేటాయించాము

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- లీగల్ ఎయిడ్ విషయం ప్రభుత్వం దృష్టికి ప్రత్యేకంగా వచ్చిందో లేదో తెలియదు. కమిటి విషయంలో తాలూకాలలో తహశీల్‌దారులు ప్రెసిడెంటుగా వేశారు. తహశీల్‌దార్లకు తాలూకాలో ఎన్ని యాక్టివిటీస్ వున్నాయంటే అసలు లీగల్ ఎయిడ్ గురించి పట్టించుకొనే పరిస్థితిలో లేరు. కంప్లీటుగా యీ డబ్బులు సంబంధించి మునిసిఫ్ మ్యాజిస్ట్రేటు లేక లోకల్ బార్ ఎసోసియేషన్ సంబంధించినవారి దగ్గర పెట్టి సహాయం తక్షణమే అందజేసే ఏదయినా ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వుందా ? వుంటే ఎప్పుడు అమలు చేస్తారు ?

శ్రీ వై. రామకృష్ణుడు : దీనికి తహశీల్‌దారుల అథారిటీ ఏమీ వుండదు. ఈ కమిటీకి తాలూకా లెవెల్‌లో మునసబు మేజిస్ట్రేటు వుంటారు. లీగల్ ఎయిడ్ కమిటీ వుంటుంది. ఆ కమిటీ స్క్రూటినైజ్ చేసి రికమెండ్ చేసిన తరువాత డిస్ట్రిక్టు జడ్జి దానికి ఎమౌంటు యిస్తారు. ఈ విషయంతో సభ్యులు చేసిన సూచనను పరిశీలిస్తాను,

శ్రీ బి. సమ్మయ్య : ఈ లీగల్ ఎయిడ్ కోసము కేటాయించిన నిధులు చాలా తక్కువ. కొన్ని జిల్లాలలో అప్లికేషన్స్ వచ్చినా కాని ఆ డబ్బు ఖర్చు పెట్టడంలేదు.

కొన్ని జిల్లాలలో ఆ కమిటీవారు ఎక్కువ డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఎక్కువ ఖర్చు పెట్టినచోట మిగిలిన అప్లికేషన్స్‌కు డబ్బు సరిపోవడం లేదు. కాబట్టి యీ లీగల్ ఎయిడ్‌కు నిధులు పెంచే అవసరం వుంది. ఏ జిల్లాలో అయితే యాక్టివ్‌గా పని జరుగుతూ ఇంప్లిమెంటేషన్ బాగా జరురుగుతున్న అక్కడకు యితర జిల్లాలలో ఖర్చు కాని డబ్బునుంచి నిధులు ట్రాన్సఫర్ చేయడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఈ లీగల్ ఎయిడ్‌కు యీ సంవత్సరంలో నిధుల పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తరువాత ఇతర జిల్లాల నుంచి ఖర్చు కాని నిధులు ట్రాన్స్‌ఫర్ విషయంలో ఆ ట్రాన్సఫర్ ఇపుడు జరుగుతోంది. ఈ సంవత్సరం కూడా అదే విధంగా చేస్తాము.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం :- గుంటూరు జిల్లా లీగల్ ఎయిడ్ కమిటీలో నేను సభ్యుడుగా ఉన్నాను. ఈ గుంటూరు జిల్లాలో చాలా వాస్తవంగా యీ పని జరుగులోంది. కమిటీ సభ్యులు మా జిల్లాలో చాలా చోట్లకు తిరగడం జరిగింది. ఇది వరకు లా మినిష్టరు అయ్యపురెడ్డిగారు కూడా ఒక సభకు వచ్చారు. ఒక సభకు హైకోర్టు జడ్జిగారు వచ్చారు. మా జిల్లాలో యీ లీగల్ ఎయిడ్ కొరకు చాలా అప్లికేషన్స్ వచ్చాయి. దానికి సిస్టమేటిక్‌గా స్క్రూటినీ కూడా జరిగింది. ఇక్కడ ఉన్న విషయం ఏమిటంటే డిస్ట్రిక్టు జడ్జి ఎవరు అయితే ఉన్నారో ఆయన ఇంటరెస్టు తీసుకుంటే యీ లీగల్ ఎయిడ్ పని జరుగుతుంది. లేకపోతే పని జరగదు. నారాయణస్వామిగారు డిస్ట్రిక్టు జడ్జిగా ఉన్నపుడు ఆయన ఇంటరెస్టు తీసుకొని ప్రతీ చోట మీటింగులు పెట్టి ప్రచారం చేసారు. మేము కూడా ఆ మీటింగుకు వెళ్లాము. కాని యిపుడు ఆ విధంగా జరగడంలేదు. మొత్తం జిల్లాకు 10,000 రూపాయలు లీగల్ ఎయిడ్ కొరకు యిచ్చారు. ఇది చాలదు. ఆ నిధులు ఎక్కువ చేయాలి. ఈ యాక్టు ప్రకారంగా తాలూకాలలో కమిటీలు ఉన్నాయి. కాని డబ్బు లేదు. డబ్బు లేనిచోట విస్తృతమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డిస్ట్రిక్టులో యీ లీగల్ ఎయిడ్ కమిటీకి డిస్ట్రిక్టు మునుసబు మెజిస్ట్రేట్ చైర్‌మెన్‌గా ఉంటారు. స్టేట్ ఎయిడ్ కమిటీకి హైకోర్టు లెవెల్‌లో ఉంటుంది. హైకోర్టు కమిటి మీటింగు జరిపి జిల్లా జడ్జిలు అందరికి ఒక సర్క్యూలర్ పంపించి విధిగా యీ లీగల్ ఎయిడ్ కమిటీ నెలకు రెండు, మూడు సార్లు యీ కార్యక్రమాల కోసం జిల్లాలలో తిరిగి మీటింగులు జరపాలని ప్రచారం చేయాలి. ఆ పని హైకోర్టు లెవెల్‌లో జరగాలి. ప్రభుత్వం నుంచి వారు డబ్బు అడగాలి. కాని యీ పని జిల్లాలలో జరిగే చోట జరుగు తున్నది. జరగని చోట అసలు ఏమీ జరగటంలేదు.

శ్రీ ఎం. జె. థామస్ చౌదరి (తిచ్చిపల్లి) :- ఈ లీగల్ ఎయిడ్ కమిటీ పని ఎలా ఉందంటే ప్రభుత్వం యిచ్చే 10,000 రూపాయలు జిల్లాలలో యీ కమిటీ పనివారి జీతాలకు యిస్తున్నారు. అసలు యీ రు. 10,000 ఏ రేషియో ప్రకారంగా యిస్తున్నారు. జీతాలకు ఎంత, లీగల్ ఎయిడ్ కోసం ఎంత కేటాయించారు ?

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- నన్ను గత సంవత్సరం జూన్‌లో స్టేట్ లీగల్ కమిటీకి మెంబరుగా వేశారు. నేను ఇంతవరకు ఒక స్టేట్ లెవెలు లీగల్ ఎయిడ్ మీటింగు జరిగినట్లు చూడలేదు. ఇప్పుడు వెంకటరత్నం గారు జిల్లాలలో లీగల్ ఎయిడ్ మీటింగులు జరిగేలా స్టేట్ కమిటీవారు చూడాలన్నారు. కాని స్టేట్ లెవెల్‌లోనే మీటింగు జరగకపోతే జిల్లాలలో ఏమి మీటింగులు జరుగుతాయి. తరువాత యీ కమిటీ మీటింగులు జరుపునేది హైకోర్టువారు సంబంధించిన వారు అయితే డబ్బు యిచ్చేది గవర్నమెంటువారు. ఈ రెంటికీ పొంతన కుదరడంలేదు. నేను స్టేట్ కమిటీ మెంబరును అయినా నాకు మీటింగు అయిపోయిన తరువాత నోటీసు వచ్చింది

శ్రీ వై. రామకృష్ణుడు :- స్టేట్ లెవెల్‌లో లీగల్ ఎయిడ్ కమిటీ మీటింగు జరిగింది, చంద్రశేఖర్ గారికి ఆ మీటింగు నోటీసు లేటుగా అందివుండవచ్చును. కాని అది పోస్టల్ వారి డిలే అయి ఉంటుంది. ఇప్పుడు మళ్ళీ యీ స్టేట్ లెవెల్ కమిటీ మీటింగు తొందరలోనే పెడతాము. ఇప్పుడు బడ్జెటు వచ్చే సంవత్సరానికి రిలీజు అయిన తరువాత మీటింగు పెట్టి ఆ డబ్బు ఏ విధంగా ఎలాట్ చేయాలి అనేది చూస్తాము. తరువాత శాలరీస్‌కు డబ్బు సరిపోతున్నదని గౌరవ సభ్యులు అన్నారు. ఇది వరకు పెర్మనెంటు పోస్టులు యీ లీగల్ ఎయిడ్ కమిటీకి జిల్లాలలో ఉంటే ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువ అవుతున్నదని ఫుల్ టైము పోస్టులను మార్చి పార్ట్ టైము పోస్టుగా చేసి నెలకు సెక్రటరీకి 100 రూపాయలు ఆనరేరియమ్ క్రింద, సబ్ కోర్టులో ఉండే టైపిస్టుకే పార్టు టైముగా ఏర్పాటు చేసి 75 రూపాయలు యిచ్చి యీ లీగల్ ఎయిడ్ కమిటీ పనిచేసేట్లుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఇంతకు ముందు యీ లీగల్ ఎయిడ్ కమిటీ స్టేట్ మొత్తానికి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి జిల్లాలలో ప్రచారం చేసి పేద ప్రజానీకానికి సహాయం చేయమని చెప్పడం జరిగింది. వచ్చే సంవత్సరం 1984-85 కు ఎక్కువ బడ్జెటు ప్రొవిజన్ పెంచడంద్వారా ఎక్కువ నిధులు యివ్వడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

## HANDING OVER OF LANDS ACQUIRED FOR CONSTRUCTION OF HOUSES TO THE OWNERS AT NANDYAL.

205—

725—Q—Sri Y. Bhima Reddy (Uravakonda) :- Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) Whether it is a fact that the A. P. Housing Board advertised in all the leading news papers inviting applications for allotment of residential flats to be constructed by the Board in the lands adjacent to Pratap Talkies at Nandyal;

(b) Whether it is also a fact that the this Government interfered and directed the A. P. Housing Board to give up the

lands so acquired for the purpose of construction of houses and hand over to the respective land owners; and

(c) Whether the Chief Minister received any representation on behalf of the Nandyal A. P. Housing Board Applicants Association on 23-3-1983 and if so, the action taken thereon?

శ్రీ వై. రామకృష్ణుడు :-

(ఎ) అవునండీ.

(బి) నంద్యాలలో సేకరించిన భూములను ఆయా భూమి యజమానులకు తిరిగి యిచ్చివేయవలసిందని 15-9-1982 తేదీ నాటి గృహ నిర్మాణశాఖ ఎం. ఎస్. నెం. 42 జీ. ఓ లో ఉత్తరువులు జారీచేసిన విషయం నిజమే. అందుచేత ప్రభుత్వ ఉత్తరువులను సవాలుచేస్తూ దరఖాస్తుదారులు హైకోర్టులో నెం. 9017/82 రిట్ పిటిషను దాఖలుచేశారు.

(సి) నంద్యాలలోని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి దరఖాస్తుదారుల సంఘంనుండి ఎట్టి విజ్ఞాపన పత్రం అందలేదు.

శ్రీ ఎమ్. సంజీవరెడ్డి : అధ్యక్షా, యీ నంద్యాల భూమి వ్యవహారం అంతా గూడుపుఠానీ మాదిరిగా జరిగింది. ఎందుకంటే హవుసింగ్ బోర్డు యీ ప్రతాప్ టాకీస్ వెనుక 30 ఎకరాలు సేకరించారు. ఆ 30 ఎకరాలులోను ఒక వ్యక్తికి 5 ఎకరాలు భూమి మాత్రమే వుంది. ఆ వ్యక్తి 5 ఎకరాలు భూమి లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఒక యూనియన్ మినిష్టరు, జిల్లా కలెక్టరు, హవుసింగ్ బోర్డు చైర్మన్ ముగ్గురూ గూడుపురాని అయి హవుసింగ్ బోర్డు సేకరించినభూమిని సెక్షను 4 : 1 : సెక్షను 6 : 1 : క్రింద నోటిపై అయిపోయిన దానిని కూడా తిరిగి హాండోవరు చేసుకున్నదానిని కూడా మరల డీనోటిపై హవుసింగుబోర్డు వారిచేత చేయించారు. ఏ ఉద్దేశ్యంతో యీ డీనోటిపై చేశారో కారణాలు మంత్రిగారు చెబుతారా? దీనికిగాను వేరేభూమి హవుసింగు బోర్డువారు సేకరించారు. ఆ భూమి ఏమీ పనికిరాదు. దానిమీద హవుసింగుబోర్డు కొన్నభూమి ప్లాట్ మెంబర్సు హైకోర్టులో రిట్ వేశారు. అది హైకోర్టులో పెండింగులో వుంది. ఇపుడు మంత్రిగారు ముఖ్యమంత్రిగారికి యీ విషయంతో మెమోరాండము యివ్వలేదని అన్నారు. కాని మెమోరాండము ముఖ్యమంత్రిగారికి, యితరులకు సమర్పించడము జరిగింది. ఇపుడు హవుసింగుబోర్డువారు తిరిగి అదే భూమిని సేకరించ గలరా? అని అడుగుతున్నాను. అసలు ఆ భూమిని కొనడం ఏ కారణాలమీద కాన్సిల్ చేశారో విచారణ చేసి అదే భూమిని సేకరించేట్లు మంత్రిగారు చూడగలరా?

శ్రీ వై. రామకృష్ణుడు : ఇపుడు చదివిన ప్రకారం 51.55 సెంట్లు భూమిని హవుసింగు బోర్డువారు కలెక్టరు ద్వారా ఎక్వయిర్ చేశారు. తరువాత లాండ్ ఓనర్సు పిటిషను గవర్నమెంటుకు పెట్టుకుంటే గవర్నమెంటు దానిని కలెక్టరుకు రిఫర్ చేసిన తరువాత కలెక్టరునుంచి దానిని హవుసింగు బోర్డును గవర్నమెంటు రిమార్క్సు

అడిగారు. కలెక్టరు రికమెండేషన్ ప్రకారంగా ఆ భూమి గ్రామకంఠం పైరులకు సంబంధించినది చాలా వాల్యూబుల్ పెట్ లాండు అని దీనికి నామ ప్రయిలాంటుకు తీసుకుంటే బాగుంటుందని రఫ్‌గా ఒక ఇన్ఫర్మేషన్ యిచ్చారు. ఈ లాండు సింహాచలం టాంకు దగ్గర టాంకు ఆయకట్టులో వుంది ఆ లాండు హౌసు సైట్స్‌కు సూటబుల్‌గా లేదని కలెక్టరు రికమెండు చేసి గవర్నమెంటుకు పంపించారు. ఆ కలెక్టరు రికమెండేషన్ మీద గవర్నమెంటు ఆ లాండును డిలీట్ చేయడం జరిగింది. తరువాత సింహాచలం బోర్డు వారు కొన్ని అబ్జక్షన్స్ చెప్పితే ఆ అబ్జక్షన్స్‌ను ఓవర్ రూలు చేసి రిజర్వు చేయమని ఆర్డరు వేసిన తరువాత ఆ లాండుకు సంబంధించిన దేవస్థానము హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు.

ఈ కేసు కోర్టులో పెండింగు ఉండటం వలన ఇంత కంటే వివరాలు చెప్పడం మంచిది కాదు. కోర్టు ఏ విధంగా జడ్జిమెంట్ ఇస్తే దానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.

9-30 a. m. శ్రీ వై. భీమారెడ్డి :- అధ్యక్షా, విలువైన భూమిని చెబుతున్నారు. చెరువు క్రింద ఆయకట్టు అంటున్నారు. కానీ దీనికి ఎంతో ప్రక్కగా ఉన్న భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. ఇది ఆయకట్టు కాదు. ఒక మంత్రి గారి జోక్యం వల్ల ఈ గూడుపుఠాణి జరిగింది. హైకోర్టు తీర్పు తరువాతైనా సమగ్రమైన విచారణ చేయిస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, జిల్లా కలెక్టరు గారే ఆ వివరాలు వ్రాశారు. ఆ ప్రకారంగానే ప్రభుత్వం డిలీట్ చేసింది. హైకోర్టు తీర్పు ఏ విధంగా ఇస్తారో తెలియదు. ఏ రకంగా తీర్పు వస్తే దానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. అమలు చేయడం జరుగుతుంది.

## REMOVAL OF WATER USED FOR IRRIGATION FROM KANNURU TANK OF PATARAJANAPALEM VILLAGE

206—

*2611-(L)—Q—Sarvasri P. Appala Naidu, (Paravada) P. Appala Narasimham, (Pendurthi) Ch. Ayyanna patrudu, (Narsipatnam) and G Yerru Naidu, (Chodavaram) :- Will the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the water used for irrigation was removed from Kannuru tank of Patarajanapalem village hamlet of Cheepurupalli east circle, Anakapalli taluq, Visakhapatnam district and casurina property plantations are raised in the tank, declaring it as own property ;

(b) whether it is also a fact that the Revenue Officials failed to take action on the petition submitted by the ryot through the Legislator of Parawada constituency ;

(c) the action of the Government in this regard ;

(d) the reasons for the failure in taking action on the representation submitted by the ryots through the Legislator ; and

(e) the steps proposed to be taken by the Government thereon ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- (ఎ) చెరువును అనుసరించి ఉన్న కొందరు రైతులు అందులో సరుగుడు చెట్లు నాటిన మాట నిజమే.

(బి) విచారణలో కొంత ఆలస్యం జరిగింది.

(సి) గ్రామ ప్రజలు స్వయంగా చెట్లను తొలగించి, రెవెన్యూ అధికారులు తీసుకోవలసిన చర్యకు అవకాశం లేకుండా చేశారని విచారణ చేసిన రెవెన్యూ అధికారి నివేదికలో చెప్పారు.

(డి) 1983లో అనకాపల్లి ప్రాంతంలో వచ్చిన సైక్లోను సహాయ పునరావాస కార్యక్రమాలలో అధికారులు నిమగ్నమై ఉన్నందున అట్టి విజ్ఞాపన పత్రాల విచారణలో ఆలస్యం జరిగింది.

శ్రీ జి. ఎర్రినాయుడు :- అధ్యక్షా, సేద్యానికి ఉపయోగించే చెరువును గట్లు తెగనరికి, పూర్తిగా వాటర్ తీసేసినట్లుగా చెబుతున్నారు. ఇల్లీగల్‌గా వ్యవసాయానికి పనికి వచ్చే దానిని ఈ రకంగా చేసిందెవరు ? ఆయనపై తీసుకున్న చర్య ఏమిటి ? విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా కూడా, రైతులు స్వయంగా సరుగుడు తోటను పెరికివేసే వరకూ ఏ చర్య ఎందుకు తీసుకోలేదు ? బాధ్యులైన వారిపై ఏ చర్య తీసుకుంటారు ?

శ్రీ పి. మహేంద్రనాద్ :- నాటిన వారు కన్నూరు భీముడు, కన్నూరు సోములు, గొర్రెబోయిన సోములు, గొర్రెబోయిన సన్నాసి.

శ్రీ జి. ఎర్రినాయుడు :- అధ్యక్షా, వారికి పట్టా ఆర్. డి. వో తహసిల్దారు ఇచ్చారా ? పట్టా లేకుండా తోట ఎట్లా వేశారు ? స్థానిక తహసిల్దారుకు దీనిలో భాగం ఉంది. వారిపై ఏ చర్య తీసుకుంటారు ? బదిలీ చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాద్ :- అధ్యక్షా, ఇందులో నాలుగు ఎకరాల చిల్లర ట్యాంకు బండ్ లాండ్‌గా ఉంది. అది వారి పట్టా భూమికి అనుకుని ఉంది. తన భూమితో పాటు కొంత ఎక్స్‌టెండ్ అయి చెట్లు నాటారు ? అది తెలిసి గ్రామస్థులు పీకేసారు.

## ALLOTMENT OF LAND AT KUKATPALLI IN RAJENDRANAGAR TALUK TO RAYALASEEMA EMPLOYEES

207—

*2853—Q—Sri Y. S. Rajashekar Reddy, (Pulivendla) Will the Minister for Revenue be pleased to state :

(a) whether there is vacant Government poramboke land

to an extent of 108 acres in S. No. 347 of Kukatpalli village in Rajendranagar Taluk ;

(b) if so, why the application of Rayalaseema Employees' Association for allotment of that vacant land was rejected and the reasons therefor ;

(c) whether it was already assigned to any other person or persons ; and if so, the details may be given ; and

(d) if it is not allotted to any others how the Government could say that there is no land in S No. 347 of Kukatpalli village for allotment to the Rayalaseema employees' Association ?

శ్రీ పి. మహేంద్రనాథ్ (రెవిన్యూ శాఖ మంత్రి) :-

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

సి) ఇంతవరకు కేటాయించిన భూమి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| 1 | హైదరాబాదు నగరంలోని రిక్షావాళ్లకు ఇండ్ల స్థలాలకు | 15.00 | ఎకరాలు |
| 2 | ఇండియన్ ఎయిర్ లైన్సు ఉద్యోగులకు ఇండ్ల స్థలాలకు | 2.00 | ఎకరాలు |
| 3 | ప్రధానపరిపాలనాశాఖలోని 4వ తరగతి ఉద్యోగులకు ఇండ్ల స్థలాలకు | 3.00 | ఎకరాలు |
| 4 | ఆరోగ్యకేంద్ర నిర్మాణానికై సెయింట్ థెరిస్సా కాన్వెంటుకు | 0.02½ | ఎకరాలు |
| | మొత్తం | 20.02½ | ఎకరాలు |

ఇప్పుడు 60 ఎకరాలు ఉద్యోగుల స్థలాలకు పరిశీలనలో ఉంది. మరొక 37 ఎకరాలు నివాసయోగ్య కాదు కనుక ఇవ్వడానికి వీలులేదు.

డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ) :- అధ్యక్షా, రాయలసీమ ఉద్యోగులకు ఎంత లాండ్ ఇస్తారు? రాజేంద్రనగర్ బ్లాకులో గచ్చిబౌల్, హయత్‌నగర్, సోచారం బ్లాకులలో తెలుగుదేశం ఆఫీసు నుంచి నాలుగువేల మంది పేర్లు వచ్చాయి. సోషియో ఎకనామిక్ సర్వే చేయకుండా విచ్చలవిడిగా పట్టాలు యిచ్చిన మాట వాస్తవమా? తెలుగుదేశం పార్టీ వారికి యివ్వకూడదని నా ఉద్దేశ్యం కాదు. కానీ యిచ్చిన మరుక్షణమే వారు అమ్ముకుంటున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- సెపరేట్ క్వశ్చన్ సర్.

( ఇంటర్రప్షన్ )

మిస్టర్ స్పీకర్ :- నో ఫర్దర్ సప్లిమెంటరీస్. రూల్ వయొలేట్ చేయ రాదు. మీరు చేస్తే అందరూ చేస్తారు.

## AFFECT OF DISEASE LIKE CANCER TO THE CHILDREN FROM ASBESTOS SHEETS

208—

*3962—Q-Sarvasri M. Venkaiah Naidu, N. Indrasena Reddy (Malakapet) : Will the Minister for Education be pleased to state :

(a) whether the report submitted by the Education Department of America published in 'The Hindu' dated 18th October, 1983. the essence of which is that children are likely to be affected by diseases like Cancer from Asbestos sheets has been brought to the notice of the Government; and

(b) if so, whether any research has been conducted in this regard in our State ?

Minister for Education (Sri P. Anandagajapathi Raju)

(a) Yes, Sir.

(b) As per the report of the Director of Medical Education, Andhra Pradesh, Asbestos (Industrial Product) is a known agent which can give rise to malignancy of lungs. But, its relative importance in the known factors causing malignancy viz. Tobacco, Alcohol, diet etc., is only 1% and the range of acceptable estimate of cancer deaths is 1-2% which is very low.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- అధ్యక్షా, యీ విషయం పై పరిశోధన జరిపి ప్రభుత్వం నేరుగా యీ నిర్ణయానికి వచ్చిందా ? లేకపోతే కేవలం ఉత్పత్తిదారులు యిచ్చిన రిపోర్టు ప్రకారం యీ నిర్ణయానికి రావడం జరిగిందా ? పరిశీలనకు పంపి, పరిశోధన చేయించి ఒక శాతం మాత్రమే వీటిలో ఇన్‌గ్రిడియెంట్స్ లంగ్ క్యాన్సర్ రావడానికి కారణమయ్యేవి వున్నాయనే నిర్ణయానికి వచ్చారా ?

SRI P. ANANDAGAJAPATHI RAJU : This matter was referred to the Director of Medical Education, Commissioner of School Education and Secretary, Medical & Health for enquiry. This is the information supplied by them. The assumption that cancer death is only 1 to 2 %

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, రిపోర్టులో 1 నుండి 2 శాతం వరకే రావడానికి అవకాశం వుంది కనుక దానిమీద చర్య ఏమీ తీసుకోలేదని

[illegible] [illegible]. [illegible] శాతం [illegible] వెంగుళూరు పైర్స్
[illegible] ?

SRI P. ANANDAGAJAPATHI RAJU : It is a [illegible] list. 1 to 2 recurrence is very low percentage and that percentage is acceptable and definitely most of the irritants producing fumes or water borne diseases also have that type. At present moment no action is necessary.

శ్రీ ఎమ్. ఇంద్రసేనారెడ్డి : మంత్రిగారు రిపోర్టులో 2 శాతం మాత్రమే వుంది [illegible] వున్నందున ఏమీ చర్య తీసుకోలేము అన్నారు, 2 శాతం [illegible] పద్ధతిలో [illegible], వెంగుళూరు పైర్స్ లాంటివి వస్తాయి కనుక, [illegible] పాటించిన అవసరం ఏముంది ? వాటిని [illegible] వేరే [illegible] మంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకుంటారా ? [illegible] తీసుకున్న చర్యలు ఏమిటి ?

SRI P. ANANDAGAJAPATHI RAJU : There are a number of reasons and it is an exhaustive list. 1 to 2 % recurrence is very low percentage and that Percentage is acceptable percentage. Definitely most of the irritant producing fumes or water borne diseases also have that type. That is why it is 1 to 2 %. At the present moment no action is necessary.

## MISAPPROPRIATION OF U. G. C FUNDS BY THE MANAGEMENT OF SRI RAMACHANDRA SCIENCE AND ARTS COLLEGE, KOTHAGUDEM.

209—

*4314—Q.— Sarvasri M. Narayana Rao (Sompeta), K. Venkateswara Rao, P. Rajam (Narella), D. Sripada Rao (Manthani), G. Mukunda Reddy (Peddapalli), Smt. M. Swarajyam (Thungathurthy), Sarvasri M. Ramakrishna Rao (Khammam), M. Yerraiah Reddy (Bhadrachalam), N. Raghava Reddy—Will the Minister for Education be pleased to state ;

(a) Whether it is a fact that the Management of Sri Ramachandra Science & Arts College of Kothagudem misappropriated the U. G. C,, funds to a tune of Rs. 10 lakhs;

(b) whether it is a fact that the students are facing dificulties due to lack of facilities; and

(c) if so, the reasons for ?

Sri P. Anandagajapathi Raju

(a) Yes Sir. It is a fact that the management of Sri Ramachandra Arts & Science College, Kothagudem have misappropriated the grants received from the University Grants Commission. The amount involved is Rs. 5,47,600/-

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- కాలేజీ స్వాధీనం చేసుకునే దానికి నోటీసు ఇచ్చారా ? మిస్ అప్రాప్రియేషను చేసిన దానికి. ధనం రాబట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి అనే దానికి సమాధానం రాలేదు.

SRI P. ANANDAGAJAPATHI RAJU : We have given notices.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఏమని నోటీసులు ఇచ్చారు సర్ ? కాలేజీ ఎందుకు స్వాధీనం చేసుకోకూడదు అని నోటీసు ఇచ్చారా ? దుర్వినియోగం చేసిన దానికి ఏమి చేసారంటే సమాధానం రాలేదు.

శ్రీ మహ్మద్ రజాబ్ అలి :- కాలేజీ టేక్ ఓవర్ చేసుకోవడానికి, గవర్నమెంటు ఏవో నోటీసు ఇచ్చామంటున్నారు. ఇప్పుడు నిర్వాహకుల మీద మిస్ అప్రాప్రియేషను గురించి తేల్చవలసిన అవసరం ఉంది.

SRI P. ANANDAGAJAPATHI RAJU: Regarding misappropriation, take over of the college and such allied issues, a notice was issued on 24-2-84. They have got one month's time to give reply as per the statutes. When it comes, we will take up the matter.

శ్రీ బి. హెచ్. భూపతిరావు (పాలేరు) :- అది కాదు సర్; మరి .... ....

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నలు వేయని వారికి సప్లమెంటరీలు ఇవ్వమని చెప్పాము. మళ్లీ మీకు ఒక రూలు పెట్టాలా ? క్వశ్చన్ అవర్ అయిపోతోంది. కూర్చోండి.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :- ఇది మిస్ అప్రాప్రియేషనుకు సంబంధించినది. మమ్మలను ప్రశ్నలు అడగడానికి ఎలా చేయాలి.

మిస్టర్ స్పీకర్ :- నోటీసులు ఇచ్చారు. వారు యాక్షన్ తీసుకుంటామన్నారు. 4 రోజులు టైము ఇచ్చారు. ఇంకా ఏం కావాలి ?

శ్రీ ఏ. నరేంద్ర :- ఒక చిన్న పాయింట్ ఆఫ్ క్లారిఫికేషను సర్, ఆ ప్రశ్నకు సంబంధించినది కాదు. వేరే. మేము ఏదో కొత్త వాళ్లం. మాకు ఈ పద్ధతులు ఏమీ తెలియవు. అలవాటు లేదు.

మిస్టర్ స్పీకర్ :- మీరు కొత్తా ?

శ్రీ ఏ. నరేంద్ర :- మొదటిలోనే కొంచం సమయాన్ని పెంచి అందరికీ అవకాశం యిస్తే బాగుండేది. ఎందుకంటే రు. 10 లక్షలు సొమ్ము ప్రజలది మిస్ అప్రాప్రియేషను జరిగినది. మరి దీని గురించి ప్రజలకు తెలియాలి కదా ? దాటవేస్తే ఎలా ?

మిస్టర్ స్పీకర్ :- రావాలి ఎవరు కాదన్నారు ? దాటవేయలేదు. మీరు అడిగారు, వారు చెప్పారు.

శ్రీ బగ్గిడి గోపాల్ (పుంగనూరు) :- మిస్ అప్రొప్రియేషను సంగతి బయటకు రాకుండా వ్రాయాలనా ?

మిస్టర్ స్పీకర్ :- మీ ఇష్టం వచ్చినట్లు, నోటీసు ఇవ్వకుండా మాట్లాడ కూడదు. నేను ఇక ఎవరినీ ఎలౌ చేయను.

## NON-FILLING UP OF THE POSTS OF URDU PANDITS IN VARIOUS SCHOOLS.

210—

*664—Q—Sarvasri Sultan Salahuddin Owaisi (Charminar), Baqar Agha (Karwan), Amanullah Khan (Chandrayangutta), Khaja Abu Sayeed (Yakutpura) :- Will the Minister for Education be plea- to state :

(a) the no., of posts of Urdu Pandits vacant in the various Schools of the State;

(b) when the Government will fill up these vacant posts of Urdu Pandits; and

(c) the reasons for not filling up the Urdu Pandit posts for a long time ?

SRI P. ANANDAGAJAPATHI RAJU :-

(a) 19 posts of Urdu Pandits are vacant in the State.

(b & c) Non availability of qualified candidates is the reason for not filling up of the posts. The existing vacancies will again be notified to the District Selection Committee for recruitment.

شری سلطان صلاح الدین اویسی - آخر نظامیہ آرتھوپیڈک میں جب رکھ رہے ہیں تو کیوں عثمانیہ ہاسپٹل میں نہیں رکھتے۔ چاہتے اس کا مقصد یہ ہوا کہ اولڈ سٹی نے لوگوں کیلئے کسی قسم کی سہولت دینا نہیں چاہتے -

Shri P. Anandagajapathi Raju : Yes.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :- 19 స్థానాలు ఖాళీగా వున్నాయని వారు చెప్పారు. 16 వృద్ధా పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు 16 వేల పోస్టులు వుపాధ్యాయులకు యిచ్చినప్పుడు ఏ జిల్లాలో అయినా 19 స్థానాలను, ఫిల్ అప్ చేయడానికి అవకాశం వుందా?

మిస్టర్ స్పీకర్ :- మీరు ప్రశ్నవేయకూడదని చెప్పుతున్నాను. మీరు మెయిన్ ప్రశ్న వేయలేదు కాబట్టి సప్లమెంటరీస్‌కు అవకాశం ఇవ్వను. 9-30 తరువాత మెయిన్ క్వశ్చన్ వేయని వారెవ్వరికి సప్లమెంటరీలు ఎలౌవ్ చేయను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- మీరు రూలింగ్ యిచ్చారు. కాబట్టి నేను కూర్చుంటాను.

Sri S. Jaipal Reddy :- Sir, I have a submission, not in regard to this question, since you have not permitted. As Mr. A. Narendra has rightly pointed out, when we are following the procedure of allowing the concerned member alone to put one or two supplementary questions during Question Hour–and having regard to this procedure, it is all the more incumbent upon the Chair to see that the first questions are properly dispensed with. Sir, you take to-day's example.

మిస్టర్ స్పీకర్ :- అందరూ లేచి మాకు కావాలీ, మాకు కావాలి, అంటే ఎట్లా, If you co-operate I will definitely do it within the stipulated time.

Sri S. Jaipal Reddy :- Sir, I am sure the Chair is competent to secure co-operation from all the Members, and the Chair should be able to do that. Now what is happening is - some unimportant questions are getting exhaustive discussion than the important questions. I do not know what is important andwhat is unimportant.

MR. SPEAKER :- Unless it is important why do you put supplementaries ?

SRI S. JAIPAL REDDY :- Sir, since each Member cannot decide, it is for the Hon'ble Speaker to decide as to which is important and which is unimportant. Can the Hon'ble Minister say that the question on sheep was so important as to allow half an hour for discussion ?

MR. SPEAKER :- Because all,the members were asking and demanding. As many as possible, I have to finish within that one hour.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఒక విషయం వినండి. మీరు 9-30 తరువాత గట్టిగా రూల్స్‌ను అమలు పరుస్తారా?

మిస్టర్ స్పీకర్ :- 9-30 వరకు క్వశ్చన్ అవర్ అండీ. 9-30 తరువాత క్లోజ్ చేస్తాము,

If you all co-operate with me and agree I will dispose all the questions within one hour.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- కాబట్టి ప్రశ్నలు మేము అడగడంలేదు. మీరు పాయింట్ అర్థం చేసుకోండి. ఇప్పుడు లాస్ట్ క్వశ్చన్ వాళ్లకు ఏమి ఇబ్బంది? లాస్ట్ క్వశ్చన్ వాళ్లకు మీరు రూల్స్ పెడుతున్నారా? ముందు క్వశ్చన్ వాళ్లకు రూల్స్ అప్లయి చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- 10 క్వశ్చన్‌లు వున్నాయి, అవి జరగాలి. వపోజ్ అవి జరగలేదనుకోండి 9-30కి క్లోజ్ చేస్తాను.

SRI M. VENKAIAH NAIDU :- Sir, that is what I am saying, as many questions as possible we have to deal with within one hour's time and this one hour has to be regulated by the Hon'ble Speaker and by the Members.

MR. SPEAKER :- Then, let us come to an agreement and let us take six minutes for every question. Beyond that six minutes, we cannot allow any extra time to any question ...

SRI M. VENKAIAH NAIDU : Sir, it is agreed, depending upon the importance of the questions.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఒక క్వశ్చన్ కేమో ఒకటే నిమిషంలో అయిపోతుంది. ఒక క్వశ్చన్ ........

మిష్టర్ స్పీకర్ :- అందుకని డిస్క్రిప్షన్ నాకు యివ్వండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- డిస్క్రిప్షన్ ఎట్లాగూ మీకు వుందండీ.

మిష్టర్ స్పీకర్ :- ఆ డిస్క్రిప్షన్ యిచ్చినపుడు 9-30కు క్లోజ్ చేయాలి గదా? అందరు సప్లిమెంటరీస్ అడిగితే అది ఎలా సాధ్యమండీ.

( ఇంటరప్షన్ )

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి :- కౌన్సిల్‌లో ఒక్కొక్క క్వశ్చన్ ఒక్కొక్క గంట పడుతుంది.

మిష్టర్ స్పీకర్ :- ఐయామ్ సారీ, వున్నది ఒక గంట.

శ్రీ ఎ. నరేంద్ర :- మీకు మొదటి నుంచీ అధికారం వున్నది. కంట్రోలు చేయండి. సమాధానం సరిగ్గారావడం లేదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :- ఇచ్చే వాళ్లకు మూడు, మూడు సార్లు సప్లిమెంటరీస్ ఒకే వ్యక్తికి యిస్తున్నారు. సప్లిమెంటరీస్ కూడా........

( ఇంటరప్షన్ )

మీతో మనవి చేసేది ఒక సభ్యునికి రొటీన్‌గా ప్రతి క్వశ్చన్‌కు అవకాశం యిస్తున్నారు. మేము రిక్వస్ట్ చేసినా యివ్వలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, విషయం ఎట్లా వుందంటే........

మిష్టర్ స్పీకర్ :- ఆరు నిమిషాలు పెట్టుకుందాము. అవసరం అయితే ఒకటి రెండు నిమిషాలు ఇస్తాను,

శ్రీ ఏ. నరేంద్ర :- ఎవరయితే ఎక్కువ జోరుగా మాట్లాడుతారో వారికి అవకాశం ఇస్తూంటే, మాకేమి అనిపిస్తూవుందంటే, మేము కూడా ఆ విధంగా మాట్లాడితే కానీ మీరు అవకాశం యివ్వరని........

మిస్టర్ స్పీకర్ :- జోరుగా మాట్లాడితే ఇవ్వదంకాదు. జోరుగా మాట్లాడితే అక్కడ పెద్ద మోటరు వుంది. ఎంతో ఆతురుతతో వున్నారనుకుంటాము.

( ఇంటరప్షన్ )

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- మీరు స్ట్రిక్ట్‌గా అబ్జర్వ్ చేస్తే మాకు ఏమీ అభ్యంతరం వుండదు.

మిస్టర్ స్పీకర్ :- మంత్రులు కో ఆపరేట్ చేస్తారు.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :- మాకు అర్థం కావలసిందేమిటంటే ప్రశ్నలో సప్లమెంటరీ అడిగిన దానిలో సమాచారం రాలేదు. మంత్రిగారు చెప్పినది సత్యానికి దూరంగా వుంది. వాస్తవాన్ని తెలుగుదేశం ప్రభుత్వానికి చెప్పాలనే వుద్దేశ్యం తప్ప మరేమి కాదు. లోగడ మొట్ట మొదట అసెంబ్లీలో ఈ కాలేజీ మీద ప్రశ్న వచ్చింది. రామ్‌నివాస్ అగర్‌వాల్ 10 లక్షల రూపాయలు తినేసాడు. 10 లక్షలు దుర్వినియోగం అయింది. సమాచారం చెప్పాలి. మీరు అడగవద్దు అంటే ఎలాగండీ.

శ్రీ బి. గోపాల్ :- మీరు కోపబడితే ప్రయోజనం లేదు. మీరు ఎంతో ప్రశాంతంగా వుండాలి. మీరు అన్యాయం........

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి.

10-00 a.m.

## EXEMPTION OF SOME LAND IN SHAIKPET FROM URBAN LAND CEILING ACT

210-A

S. N. Q. No. 4332-D : Sarvasri Vasanta Nageswara Rao, P. Appala Narasimham, P. Chandrasekhar : Will the Minister for Law & Municipalities be pleased to state :

(a) whether it is a fact that the land S. Nos. 354/2 ; 353/2 and 359/2 measuring acres 5-33 gts. situated at Shaikpet village, Hyderabad were exempted from the Urban Land Ceiling Act ; and

(b) if so, when the above said land was exempted from the Urban Land Ceiling and reasons therefor ?

శ్రీ పి. మహేంద్రనాథ్ (రెవిన్యూ శాఖ మంత్రి)

(ఎ) అవునండీ.

(బి) 3-3-1981 తేదీ నెం. 297/ప. భూస 1/81-1 ప్రభుత్వ మెమోలో ఉత్తరువులు జారీచేయడం జరిగింది. చట్టపరంగాను వ్యక్తిగతంగాను ఎదురయ్యే ఇబ్బందులను, నివారించే ఉద్దేశంతో ఈ మినహాయింపు ఇవ్వడం జరిగింది.

శ్రీ వి. నాగేశ్వరరావు :- 3-3-1981 నాడు ఎగ్జమ్షన్ యివ్వడం జరిగింది. అర్బన్ సీలింగ్ ఆక్ట పెట్టింది ఎందుకు ? 5 ఎకరాల 30 సెంట్లకు ఎగ్జమ్షన్ ఒకే రోజున యిచ్చారు. ఫైల్ ఎప్పుడు మూవ్ అయింది ? 1976 నుంచి ఎగ్జమ్షన్ అడుగుతున్నారు. ఒకే రోజున అర్బన్ లాండ్ సీలింగ్ ఆఫీసు, లాండ్ కమీషనర్ ఆఫీసు, రెవెన్యూ సెక్రటేరియట్, ముఖ్యమంత్రిగారు ఇన్ని ఆఫీసులు తిరిగి ఎగ్జమ్షన్ యివ్వడానికి 5 నిమిషాలు కూడా పట్టలేదు. ఈవిధంగా అర్బన్ సీలింగ్ ఆక్టును నీరుగార్చడానికి గల కారణాలేమిటి ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- రహస్యమేదీ లేదు. డిఫెన్స్ ఆఫ్ ఇండియావారు తమ అవసరాలకొరకు ఆ భూమిని తమ వశం చేసుకొని రాష్ట్రప్రభుత్వం లాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆదేశించారు. దాని ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 1976లో ఈ అర్బన్ లాండ్ సీలింగ్ ఆక్టు రావడంవల్ల కొంత యిబ్బంది ఏర్పడింది. కనుక ఎగ్జమ్షన్ యివ్వవలసిన అవసరం ఏర్పడింది. ఎగ్జమ్షన్ యివ్వడం జరిగింది.

శ్రీ వి. నాగేశ్వరరావు :- ఎకరం 10 లక్షలు విలువ చేసే ఈ భూమికి ఒకే రోజులో ఎగ్జమ్షన్ యివ్వడమంటే ఏదో అదృశ్య హస్తము దీని వెనుక వుండివుండాలి. ఎగ్జమ్షన్ యివ్వడమంటే సీలింగ్ ఆక్టును నీరుకార్చడమేకదా. డిఫెన్స్ వారు 27-2-81న వ్రాశారు. ఢిల్లీనుంచి ఎప్పుడు ఉత్తరం వచ్చింది ? 3 వ తేదీన అర్బన్ లాండ్ సీలింగ్ ఆఫీసులో సంతకం పడిన మాట నిజమా ? లాండ్ రెవెన్యూ కమీషనర్ సంతకం పెట్టినమాట నిజమా ? రెవెన్యూ మినిష్టరుగారి సంతకం, చీఫ్ సెక్రటరీ సంతకం అదే రోజున పెట్టిన మాట వాస్తవమా ? అప్పుడున్న రెవెన్యూ మినిష్టరు ఎవరు ? ఎగ్జమ్షన్ యిచ్చి ఆక్టును తూట్లు పొడవడానికి ప్రయత్నించిన మాట వాస్తవం కాదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- 15-9-73 నాడు సెక్షన్ 4/1/ క్రింద నోటిఫికేషన్ యిచ్చారు. 30-9-75 నాడు లాండ్ అక్విజిషన్ ఆక్టు క్రింద డిక్లరేషన్ అంగీకరించారు. 3-3-81 నాడు ఎగ్జమ్షన్ యిచ్చారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ముందు 1973 లో నోటీసు యిచ్చారు. 1975 లో తీసుకొన్నారు. 1981 లో ఎగ్జమ్షన్ యిచ్చారని మంత్రిగారు చెప్పారు. 3వ తేదీనాడు మాత్రం ఢిల్లీలోని ప్రధానమంత్రి సెక్రటేరియట్ నుంచి ఇక్కడకు ఫోన్ చేసి ఈ రోజుననే పూర్తి చేయాలని చెప్పడంద్వారా ఆరోజున ఫైల్ అన్ని ఆఫీసులు తిరిగినమాట నిజమా అక్కడనుంచి ఫోన్ వచ్చినట్లు రికార్డ్ చేసిన మాట నిజమా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఆ ఇన్ఫర్మేషన్ నా దగ్గర లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చినట్లు చెప్పారు. ఎప్పుడు వచ్చాయి ?

SRI P. MAHENDRANATH :- Sir, the Defence Secretary, Government of India has addressed our Chief Secretary in the matter relating to the acquisition of land for a building for the Defence use. 1981 ఫిబ్రివరిలో వచ్చాయి.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- ఈ ఎగ్జమ్షన్ పొందిన లాండ్ ఓనర్ ఎవరు ? వారి పేరేమి ? 5 ఎకరాల పైవిలుకు భూమికి ఎగ్జమ్షన్ యిచ్చారు కదా. డిఫెన్స్ డిపార్టుమెంటుకు అవసరమైనపుడు అక్వైర్ చేసుకొనచ్చు కాని 5 ఎకరాలైనా, 50 ఎకరాలైనా అక్వైర్ చేసినపుడు 1000 మీటర్ల పైన వున్న భూమికి కాంపెన్సేషన్ ఎవరికి యిచ్చారు ? లాండ్ ఓనర్‌కి యిచ్చారా ? ఎక్సెస్ లాండ్ క్రింద గవర్నమెంటుకు వచ్చినదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఈ భూమి టోలిచౌక్, హైదరాబాద్ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కోడలు శ్రీమతి రోషన్ గనీఖాన్, ఆమె చెల్లెలు ఫెరోజాన్ గారి యల్‌వాలాకు చెందినది. ఇంటి నెంబరు 9-43. ఇంటితో సహా సేకరణ కార్యక్రమం జరిగింది. ఎగ్జమ్షన్ యిచ్చిన తరువాత కాంపెన్సేషన్ డిఫెన్స్ డిపార్టుమెంటు యిచ్చింది.

SRI S. JAIPAL REDDY :- Sir, I did not ask the question as to who paid the compensation. My question was as to who was paid the compensation - it is the owner of the land or the Government. The compensation must be paid to the Government. Was the compensation in the present case paid to the owner of the land or the Government ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- లీగల్ డిఫికల్టీని తొలగించడానికి ఎగ్టమ్షన్ ఇచ్చారు. ఎగ్జమ్షన్ యిచ్చిన తరువాత వారికి యిబ్బంది ఏమి వుంది ? లాండ్ అక్విజిషన్ ఆక్టు ప్రకారం కంపెన్సేషన్ యిచ్చారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- కాంపెన్సేషన్ లాండ్ ఓనర్‌కి యిప్పించే విధంగా ఎగ్జమ్షన్ యివ్వవలసివచ్చింది అని. The land owner should have been eligible for exemption independent of the acquisition proceedings initiated by the Defence Department. What exactly were the qualifications which rendered this particular land owner, eligible for exemption ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఆనాటి గవర్నమెంటు సమాధానం చెప్పుకోవాలి, కాంపెన్సేషన్ ఓనర్‌కు యిచ్చారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఆనాటి గవర్నమెంటు సమాధానం చెప్పుకోవాలనేది మంత్రిగారు యివ్వవలసిన సమాధానమా అనేది నా పాయింటు. Either the present Minister must take the responsibility for what the then Government did - or if he does not

want to take that responsibility, he must be able to give his own opinion and order an enquiry into that.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- కాంపెన్సేషన్ ఓనర్‌కు చెల్లించారని చెప్పాను. డిఫెన్స్ ఆఫ్ ఇండియా వారు ఆ యజమానికి చెల్లించారు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :- ఈ భూమి పబ్లిక్ పర్పస్ కోసం, డిఫెన్స్ డిపార్టుమెంటు కోసం కావలసివచ్చినప్పుడు వారు ఆ భూమి మాకు యిప్పించండి అని అడగడంలో తప్పులేదు. సర్‌ప్లస్ ల్యాండు అయినప్పుడు ఎక్వైర్ చేయవచ్చు. ఒక ఇండివిడ్యువల్‌కి ఎక్స్‌ట్రార్డినరి బెనిఫిట్ రావడం కోసం ల్యాండ్ సీలింగ్ యాక్టు క్రింద ఎక్జెంప్టు కాబట్టి దానికి ఎగ్జెంప్షన్ యిచ్చి నష్టపరిహారం చెల్లించి తరువాత ప్రభుత్వ పర్పస్ కోసం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది పొరపాటు.

This was done with an intention to help certain individuals. Will the Government order for an enquiry to go into the entire affair and take steps to see that the land is taken back and orders are revised ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ భూమి 1953 నుండి ఆర్మీ పొజిషన్‌లో వుంది. ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ తరువాత పూర్తి చేయబడ్డాయి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- 1953 నుండి ఆర్మీ స్వాధీనంలో వున్నప్పుడు డబ్బు చెల్లించవలసిన అవసరం ఏమి వున్నది ? ఇది సర్‌ప్లస్ ల్యాండ్.

The right vested with the Government.

ప్రభుత్వ చేతుల్లో వున్న భూమికి నష్టపరిహారం ప్రైవేటు ఇండివిడ్యువల్‌కి డబ్బు చెల్లించడం తప్పుకదా. కేంద్రంతో మాట్లాడి పే చేసిన డబ్బును తిరిగి తీసుకోటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఖాన్ గఫర్‌ఖాన్ కోడలుకుచెందిన ఇల్లు, భూమి వారి యాజమాన్యంలో వున్నది. ఇది ఆర్మీ పొజిషన్‌లో 1953 నుండి వుంది. ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ చాలా కాలం నుండి పెండింగ్‌లో వున్నాయి. అవి పూర్తి అయ్యే సమయంలో అర్బన్ సీలింగ్ యాక్టు వచ్చి కొంత లీగల్ డిఫికల్టి ఎరైజ్ కావడంవల్ల దానిని నివారించటానికి ఎగ్జెంప్షన్ యిచ్చారు.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :- కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న ఇస్యూకు ఒకరోజు ప్రధానమంత్రి సెక్రటేరియట్‌నుండి ఫోను రాగానే లక్షల విలువ చేసే భూమికి ఎగ్జెమ్షన్ యిచ్చారు. అప్పటి రెవిన్యూ మంత్రిగారు దగ్గర వుండి చేయించారని మా ఆరోపణ. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయిస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, విచారించవలసిన అవసరం వుందని తమరు నిర్ణయించి ఆదేశిస్తే మాకు అభ్యంతరం లేదు.

కుమారి టి. వెంకటరత్నం :- 3-3-1981 నాడు ఒక్క రోజులో అన్ని ఆఫీసులూ ఫయిల్ త్రిప్పి సంతకాలు పెట్టించిన మాట వాస్తవమా? దానిపై విచారణ జరిపిస్తారా అని అడుగుతుంటే మిమ్మల్ని ఆదేశించమని మంత్రిగారు సమాధానం చెబుతారేమిటి? వారు దర్యాప్తు జరిపిస్తారా?

శ్రీ ఎన్. రాజిరెడ్డి (చెన్నూరు) :- మంత్రిగారు సమాధానం చెబుతూ పాత నాయకుల పేర్లు చెప్పారు. ఒక్క రోజులో ఇంత వ్యవహారం స్వార్థంతో జరిగింది కనుక దీనిపై జ్యుడిషియరి ఎంక్వయిరి జరిపిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఇది డిఫెన్స్ ఆఫ్ ఇండియా అంటే మన దేశానికి సంబంధించింది కనుక సభ్యులు దీనిపై వత్తిడి చేయకుండా వుంటే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ వసంత వాగేశ్వరరావు :- ఒక్క రోజులో అర్బన్ సీలింగ్ ఆఫీసర్‌కు, ల్యాండ్ రెవెన్యూ ఆఫీసర్‌కు, సెక్రెటేరియట్‌కు ఫయిల్ వెళ్లి సంతకాలు అయినమాట వాస్తవమా? ఒక్క రోజులో యిన్ని ఆఫీసుల చుట్టూ ఫయిల్ తిరిగి సంతకాలు అయిన ఫయిల్ ఏదైనా వున్నదా? దానికి అంత అవసరం ఏమి వచ్చింది? దీని వెనుక వున్న అదృశ్య హస్తం ఏమిటి?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- రేపు నావారం ఫయిల్ వస్తుంది, అప్పుడు చూద్దాము. (ఇంటరప్షన్)

శ్రీ టి. శీతారాం :- వుయ్ వెల్కమ్ ఇట్. (ఇంటరప్షన్)

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఇదంతా ఒక్క రోజులో జరిగిందనటానికి సందేహం లేదు. ఆనాటి ముఖ్యమంత్రి దానిని ఆమోదించారు. ఇది మొత్తం దేశానికి, డిఫెన్స్‌కు సంబంధించిన విషయం కనుక వత్తిడి చేయకుండా వుంటే మంచిది.

## NON-FILLING UP OF THE POST OF P. R. O. IN HOUSING BOARD

210—B

S. N Q. No, 4332-K: Sarvasri A. Madan Mohan, K, Venkateswara Rao, (Kollapur), D. K. Samarasimha Reddy, A. Narendra, A. G. Krishna, (Ibrahimpatnam), K. Mrurthyumjayam. (Karimnagar), Baqer Agha, P. Ramaswamy, (Maharajganj), : Will the Minister for Law & Municipalities be pleased to state;

(a) whether it is a fact that Government in Housing Municipal Administration and Urban Development Department has created the post of Public Relations Officer in Housing Board in G. O. Ms. No. 21 HG, dated 20th April, 1982;

(b) if so, whether the said post was filled up and

(c) if not, the reasons therefor?

న్యాయ, మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు)

(ఎ) అవునండీ.

(బి, సి) లేదండీ. ఆ పదవిని భర్తీ చేయలేదు.

గృహ నిర్మాణ, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి చేంబరులో 27-2-1983 తేదీన ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఉద్యోగుల పదవీ విరమణ మూలంగా 28-2-1983 సాయంత్రం నుండి గృహ నిర్మాణ మండలిలో ఏర్పడిన ఖాళీలలో ఒక డిస్ట్రిక్టు హౌసింగు ఇంజనీరు పదవిని, ఒక అటెండరు పదవిని, రెండు మెకానిక్కు పదవులను భర్తీ చేయరాదని అంగీకరించడం జరిగింది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా, వరంగల్లు డివిజను అందులో వున్న సిబ్బంది పదవులను రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలిలో పౌర సంబంధాల అధికారి పదవిని ఒకదాన్ని ఖాళీగా వుంచి రద్దుచేయాలనికూడా అంగీకరించడం జరిగింది. పౌర సంబంధాల అధికారి పదవిని రద్దు చేయడమా లేక భర్తీచేయడమా అన్న విషయం పరిశీలనలో వుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఈ హౌసింగు బోర్డులో పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు పదవిని క్రియేట్ చేస్తూ 1982 లో జి. ఓ. ఇస్యూ చేసిన మాట వాస్తవం, దానికి సంబంధించిన రూల్సు. గైడులైన్సు డిపార్టుమెంటువారు తయారుచేసిన మాట వాస్తవం. ఏ టైము లిమిట్ పెట్టి పూర్తి చేస్తారో చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు : 1982 లో యీ పోస్టు గురించి జి. ఓ. యిస్యూ చేయడం అయింది. దానికి క్వాలిఫికేషన్సు ఫిక్స్ చేయడం జరిగింది. ఒక సంవత్సరం కొరకు యీ పోస్టును క్రియేట్ చేయడం జరిగింది. ఎకానమీ దృష్ట్యా తిరిగి వేయలేదు. ఇప్పుడు జి. ఎ. డి. లో దానిగురించి ఎగ్జామిన్ చేస్తున్నారు. అది వచ్చిన తరువాత దానిని పరిశీలించి ఫిలప్ చేయడమా లేదా అనేది చూస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఎకానమీ అంటున్నారు, కూకట్‌పల్లిలో నాలుగు డివిజన్లు పెట్టారు, మొత్తం 15 లక్షలదాకా ఖర్చుపెట్టారు. ఈ పోస్టుకు ఎకానమీ అంటున్నారు. పబ్లిక్‌కు యిన్ఫర్మేషన్ అవసరం, హౌసింగు బోర్డులో ఏమి జరుగుతున్నదో ప్రజలకు తెలియని పరిస్థితి వున్నప్పుడు క్రియేట్ చేసిన దానిని ఫిలప్ చేయకుండా డివిజన్సు పేరట అనవసరంగా డబ్బు వృధా చేయడం ఎకానమీ అవుతుందా ? 40 రూపాయల డిఫరెన్సు, మొత్తం డిపార్టుమెంటు డెవలప్‌మెంటును హ్యాంపర్ చేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఒక సంవత్సరం కొరకు క్రియేట్ చేశారు. ఇప్పుడు ఎగ్జామినేషన్‌లో వుంది. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూరు) :- హౌసింగు బోర్డు పెద్ద యినిస్టిట్యూషను. పి. ఆర్. ఓ. అనివార్యం అనే దృష్టిలోనే ఆనాడు జి. ఓ. యిష్యూ చేశారు. కొన్నాళ్లు ఖాళీ పెట్టారు, యిప్పుడు బ్యాన్ తీసివేయడం జరిగింది. ఈ పోస్టు యివ్వడం వల్ల అదనంగా ఖర్చులు లేవు. ఎబాలిష్ చేయడమూ వుంచడమూ అనేది ఆలోచిస్తున్నామని చెప్పడం సమాధానం కాదు. దాదాపు పది ఇంజనీరింగు డివిజన్సు పర్కు లేకుండా వున్నవి. వాటిని మెర్జ్ చేసి ఎకానమి కొరకు పని చేయండి. కాని పి.ఆర్.ఓ. ను ఎబాలిష్ చేయడానికి ఆలోచన చేయవద్దు. దానిగురించి హామీయిస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు : పరిశీలనలో వుంది, తప్పకుండా అవసరమైతే ఆ పోస్టును ఫిలప్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర : హౌసింగు బోర్డులో పి. ఆర్. ఓ. ను నియామకంచేయాలనే జి. ఓ. లో ఒక సంవత్సరం కొరకు అని మెన్షన్ చేశారా ? హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో పి ఆర్ ఓ వున్నప్పుడు వైడ్‌గా వున్నటువంటి హౌసింగు బోర్డులో పి ఆర్ ఓ వుండకపోవడానికి కారణం ఏమిటి ? ఇప్పుడు పరిశీలనలో వుందంటే అర్థం ఏమిటీ ? అవసరమైతే వేస్తామంటే, అవసరం వుందనే అడుగుతున్నాము. అవసరమైతే అనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు : ఆ జి. ఓ. లో ఒక సంవత్సరం కొరకు అని వుంది. ఎంతవరకు అవసరం అనేది ఎగ్జామిన్ చేస్తున్నారు. అది వచ్చిన తరువాత తప్పకుండా తగిన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనరెడ్డి : ఈ పి ఆర్ ఓ, పోస్టు అనే దానిని అప్పుడున్నటువంటి పవిత్రన్‌గారి దగ్గరవారికి అనుకూలంగా వుండేటట్లు రూల్సు ఫ్రేం చేసి ఎనౌన్సు చేసిన విషయము వాస్తవమా ? అది వాస్తవం అయితే ఆ రూల్సును ఛేంజ్ చేసి వేరే ఫ్రేం చేసి పి ఆర్ ఓ ను ఫిలప్ చేస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు : రూల్సు ఫ్రేం చేయడమనేది ఒక వ్యక్తినిబట్టి ఆధారపడి వుండదు. ప్రభుత్వం రూల్సును ఫ్రేం చేస్తుంది. వాటికి అనుకూలంగా ఏ వ్యక్తి వుంటే ఆ వ్యక్తిని పోస్టు చేస్తారు. నలుగురు వస్తే ఎలిజిబుల్ వున్న ఒకరిని వేసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : పి ఆర్ ఓ పోస్టును ఫిలప్ చేయండి అభ్యంతరం లేదు. కాని స్పీకరుగారి దృష్టికి తెచ్చేది ఏమంటే, మీరు దానిని అడ్మిట్ చేశారు గాబట్టి యీ క్వశ్చన్ గురించి నేను క్వశ్చన్ చేయడం లేదు. కాని ఒక పోస్టుకు సంబంధించిన క్వశ్చన్‌ను షార్ట్ నోటీస్ క్వశ్చన్ క్రింద అడ్మిట్ చేయడములో వున్న సమంజసాన్ని ఔచిత్యాన్ని గురించి చెప్పండి.

మిస్టరు స్పీకరు :- లీడరు అఫ్ ది అపోజిషనుతో సహా యిచ్చినప్పుడు అడ్మిటు చేయకుంటే ఎట్లా ?

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :- నిజమే, కాని పబ్లిక్ యింపార్టెన్స్ ప్రశ్న క్వశ్చన్స్ అడ్మిట్ కాక డిస్‌పలా అవుతున్నాయి. That is were the office of the Speaker stands.

మిస్టరు స్పీకరు :- మీరు కూడ ఆలోచన చేయాలి: ఏవి యివ్వాలి ఏవి యివ్వ కూడదని.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇది ఒక వ్యక్తి యిస్యూ కాదు, లక్షలాది మందికి సంబంధించి ఒక పి ఆర్ ఓ వుండాలనే సమస్య, కాని వారు ఏదో మూస చుట్టం కాదనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గమనించాలి.

శ్రీ పి. చంద్రశేఖర్ :- పరిశీలనలో వుందంటున్నారు మంత్రిగారు. త్వరలో డిసిషను తీసుకొని చేస్తే బాగుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- పరిశీలన అంటే సాధ్యమైనంత త్వరలో చేస్తాము.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్) :- పరిశీలన అంటే కాదని అనుకోవాలా, కొత్త విధంగా చెబుతారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇప్పటి వరకు అది పరిష్కరించబడలేదు గాబట్టి పరిశీలన చేస్తున్నాము.

## SHORT NOTICE QUESTIONS POSTPONED FROM 7—3—1984 TO 20—3—1984

160—A

## CHEATING OF AGRICULTURISTS BY A BUSINESSMAN

S. N. Q. No. 4325-V : Sarvasri M. J. Thomas Chowdary, D. Satyanarayana, (Nizamabad) D. Sambasivarao Chowdary, (Bodhan) G. Madhusudhan Reddy, (Balkonda) T. Krishan Singh, (Banswada) : Will the Minister for Agriculture and Cooperation be pleased to state :

(a) whether it is a fact that one business man in Jagdish Industries in the Gandhi Gunj duped rupees. 40 lakhs from the Agriculturists of Nizamabad 3 days back ;

(b) extent of amount cheated by him ; and

(c) the action taken by the Government in this regard ?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

ఎ) జగదీష్ ఇండస్ట్రీస్, నిజామాబాదులోని మార్కెటు కమిటీ లైసెన్సుదారుగా ఉన్నది. 1983-84 సంవత్సరంలో ఆయన ఏ విధమైన వ్యాపార లావాదేవీలు నిర్వహించలేదు. అందుచేత అతను మోసం చేశాడన్న ప్రశ్నకు తావులేదు.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఎం. జె. థామస్‌చౌదరి :- ఈ మోసం చేసిన విషయం నిజామాబాదు జిల్లాలో పెద్ద టాపిక్‌గా వుంది. ముఖ్యంగా రైతులను మోసం చేయడం జరిగింది. మంత్రిగారు ఆ విషయం డినై చేస్తున్నారు. నేను ప్రూవ్ చేస్తాను, వారు ఒప్పుకుంటారా ?

శ్రీ కె. జానారెడ్డి :- వారు ప్రూవ్ చేస్తే తగినటువంటి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఎం. జె. థామస్ చౌదరి :- ఏమి చర్య తీసుకుంటారు ?

SRI S. JAIPAL REDDY : Sir, he is a local M. L. A. with intimate knowledge of the things there. If the Minister does not have proper information, it is but proper on his part to take the information and act on it.

శ్రీ కె. జానారెడ్డి :- పూర్తి వివరాల్లోకి పోతే ఆలస్యం అవుతుందనే వుద్దేశముతో వారు అడిగినంతవరకు సమాధానం చెప్పాను. జనం అనుకుంటున్నారనే మాట. ఏ రైతులకు డబ్బు యివ్వలేదని కంప్లేంటు వచ్చింది వారికి. రైతులకు డబ్బు ముట్టలేదని ప్రభుత్వం వద్దకు కంప్లేంటు వచ్చి వుండలేదు. చాలా యిన్ఫర్మేషను తీసుకున్నాను. రెండుసార్లు యిక్కడి నుండి జాయింటు డైరెక్టరును పంపించడం జరిగింది.

కాని ఫలానా రైతులకు డబ్బు ముట్టలేదని మీ దగ్గర యేమైనా సమాచారం ఉంటే వెంటనే వారి డబ్బును యిప్పించే చర్యకు పూనుకొని అందుకు వారి మీద తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది: కాని....

10-30 a.m. శ్రీ ఎం. జె. థామస్ చౌదరి :- ఈ మోసం చేసినట్లు కొంతమంది రైతులు కోర్టులకు వెళ్లి, ఎటాచ్‌మెంట్ దాకా పోయి పెద్ద గందరగోళం జరిగితే, అక్కడేమీ జరగలేదని అంటారేమిటి ? దీనిని గురించి యేమి చెప్పరేమిటి ? అక్కడ పెద్ద మార్కెటింగు ఉంది.

It is one of the biggest markets. When the concerned M. L. A. makes an allegation, let him promise to enquire into it.

ఇది మొదటిసారి కాదు. 3,4 సార్లు లక్షల రూపాయలు యీ విధంగా మోసాలు చేసి ఐ. పి. లు కూడా ఫైల్ చేసినారు. అవి కూడా మంత్రిగారి దృష్టికి రాలేదా ?

శ్రీ కె. జానారెడ్డి :- నేను డినై చేయడం కాదు. మీ ప్రశ్న వచ్చినప్పుడే దీనిని చాలా ఎంక్వయిరీ చేసి యీ సమాధానం యివ్వడం జరిగింది. ఇంకా యేమైనా ఉందని చెబితే యింకా చాలా లోతుగా ఎంక్వయిరీ చేయించి వెంటనే చర్య తీసుకుంటాను. కాని మీకు తెలిసిన సమాచారం, కాని మీ దగ్గర ఉండే ఫిర్యాదులు కాని నాకు యిస్తే

మా ఎంక్వయిరీకి యింకా బాగా ఆధారంగా ఉంటుంది. కాని వారి అపోహను పూర్తిగా తీర్చివేయదలచుకున్నాను. ఈ జగదీస్ యిండస్ట్రీస్ వ్యాపారి గురించి అడిగినారు. కాని యీ జగదీస్ యిండస్ట్రీస్ వీరి ద్వారా యెటువంటి లావాదేవీలు యీ మార్కెట్లలో జరగడం కాని మార్కెటు ద్వారా మోస పోవడం కాని జరగడంలేదని చెబుతున్నాను. కాని అంతకు ముందు గత నెలలో మార్కెటు ఆగిపోవడం, అక్కడేదో కొంత జరిగినటువంటి దాని గురించి వచ్చిన సమాచారం యేమిటంటే అక్కడ గోపాల్ అండ్ కంపెనీ, అమృతలాల్ అండ్ కంపెనీ, యీ కంపెనీలు లక్షలు రూపాయలు విలువ చేసే సరుకు కమీషన్ ఏజంట్ల దగ్గర కొని ఆ సరుకుకు సకాలంలో డబ్బు చెల్లించని కారణాన అంటే యీకంపెనీలు బిగ్‌పర్చేజర్స్, మధ్యలో కమీషన్ ఏజంట్లుగా ఉన్నారు. ఈ కమీషను ఏజంట్లు మార్కెటు యార్డులో ఆ ధాన్యాన్ని కొనుగోలుచేసి వారికి అమ్మడం జరుగుతుంది. వీరి ద్వారా డబ్బు తెచ్చి రైతులకు యివ్వడం జరుగుతుంది. కమీషను ఏజంట్లకు, రైతులకు మాత్రమే సంబంధం ఉంది. కాని యీ కమీషను ఏజంట్లు రైతులను మోసపుచ్చలేదు. కమీషను ఏజంట్లకు రావలసిన డబ్బు చాలా హ్యూజ్ ఎమౌంటు అయి ఆ కంపెనీల ద్వారా యివ్వవలసిన డబ్బు రైతులకు సకాలంలో యివ్వలేక వీరు పెదుతున్న యీ బాధకు యీ కమీషను ఏజంట్లు మార్కెట్లో ఆ సరుకును కొనుగోలు చేయడం ఆపివేశారు. రెండు రోజులు ఆ సరుకు కొనము అని వారి దగ్గర నుంచి డబ్బులు రాకపోవడం వల్ల యిబ్బంది పడుతున్నామన్నప్పుడు, మార్కెట్లో రైతులు తెచ్చిన సరుకును కొనుగోలు చేసేవారు లేక, వెంటనే అఫీషియల్స్ పోయి యీ వాస్తవాన్ని కనిపెట్టి ఈ విధంగా చేసారు. అక్కడ కమీషను ఏజంట్లు రైతులను దోకా చేయలేదు, కాని ఆ రెండు రోజులు బిజినెస్ జరగకపోవడంవల్ల రైతులు యిబ్బంది పాలయినారు. వెంటనే యీ వాస్తవాలు కనుక్కొని ఆ గోపాల్ అండ్ కంపెనీ యీ ఏజంట్లకు ఉన్న విషయాన్ని పరిశీలించి వారి దగ్గర నుంచి వారికి డబ్బు యిప్పించే యేర్పాటు చేసి బిజినెస్ స్టార్ట్ చేసినారు. అదే విధంగా గోపాల్ అండ్ కంపెనీకి మార్కెటు కమిటీ లైసెన్స్ ఉంటే దానిని సస్పెండ్ చేయడం జరిగింది. మార్కెట్లో రైతులను మోసం చేయలేదని మాకు తెలిసిన సమాచారం. రైతులు మార్కెట్లో అమ్ముకోవడానికి నోటీసు లేని కారణంగా, రైతులు మార్కెటులోకి తెచ్చిన సరుకు 2,3 రోజులు కొనుగోలు గాక యిబ్బంది పడినారు. వారికి మార్కెటు కమిటీ యేమీ చేయలేకపోయింది. వారికి ఆ రోజులకు అయిన ఖర్చు యిప్పించడానికి కావలసిన యెర్పాట్లు చేయాలని నేను ఆదేశించడం జరిగింది.

ఆ రెండు మూడు రోజులు యెంతమంది రైతులు సరుకు తెచ్చినారు, వారికి యెంత ఖర్చు అయింది ? ఆ ఖర్చులు యిప్పించాలనే విధంగా ఆదేశం చేయడానికి పరిశీలన జరుగుతుంది.

శ్రీ డి. సత్యనారాయణ :- జగదీస్ ఇండస్ట్రీస్ అనే ధాన్యం వ్యాపారి యింతకు ముందు రూ. 90 లక్షలు నేషనల్ బ్యాంకుకు, రూ. 60 లక్షలు స్టేటు ఫైనాన్స్

కార్పోరేషన్‌కు బకాయిపడుతూ నిజామాబాద్‌లోపల 5 టైమ్స్ దివాళా తీయడం జరిగింది. ఆ వ్యక్తి తిరిగి గోపాల్ అండ్ కంపెనీ పేర సరుకును పర్చేజ్ చేస్తూ దానిని అమృతలాల్ అండ్ కంపెనీకి సప్లయి చేస్తూ వస్తున్నారు. రైతుల ధాన్యం మార్కెట్లో కమీషను ఏజంట్లు ద్వారా కొన్నారంటున్నారు. ఈ కమీషను ఏజంట్లు రైతులకు వెంటనే డబ్బు చెల్లించడం లేదు. ఈ అమ్మిన ధాన్యంకు 15 రోజులలో డబ్బు చెల్లించడం జరుగుతోంది. ఈనాడు సమస్య రైతులది కాదని అంటున్నారు. ఇది రేపు రైతుల సమస్య అయి కూర్చుంటుంది. రైతులకు సుమారు రూ. 40 లక్షలు చెల్లించవలసి ఉంటుంది. రైతులకు చాలా నష్టం జరిగింది. అయితే 1400 బియ్యం బస్తాలు అమృతలాల్ అండ్ కంపెనీ గోదాములను సివిల్ సప్లయిస్ శాఖ వారు కాని, విజిలెన్స్ వారు గాని సీజ్ చేసిన మాట వాస్తవమా ? ఇది అన్ రిజిష్టర్డ్ స్టాక్. అంటే గోపాల్ అండ్ కంపెనీ యజమాని సత్యనారాయణ యేమి చెప్పినాడంటే "నా ధాన్యం అంతా పూర్తిగా అమృతలాల్ అండ్ కంపెనీకి యిచ్చినాను" అని చెప్పినప్పుడు వీరు దీనిని సీజ్ చేసిన మాట వాస్తవమేనా ? మీరు గోపాల్ అండ్ కంపెనీకి పర్మిట్ యిచ్చినప్పుడు యీ గోపాల్ అండ్ కంపెనీ వ్యక్తి ఆ ధాన్యం అంతా అమృతలాల్ కంపెనీ వ్యాపారస్తునికి యిచ్చినారు. దీని లోపల వ్యాపారస్థులందరూ అప్పటి కలక్టరుకు అపీలు చేసుకుంటే ఆ కలక్టరు కూడా ఎంక్వయిరీ చేసినప్పుడు కొన్ని గోదాముల లోపల, కొన్ని రైస్ మిల్లుల లోపల యీ అన్ రిజిష్టర్డ్ స్టాక్ యెవరయితే కొన్నారో అవి అందులో ఉన్నాయి....

మిస్టర్ స్పీకర్ :- మీరు ప్రశ్న వేయండి.

శ్రీ డి. సత్యనారాయణ :- నేను ప్రశ్నే వేస్తున్నాను. ఇది రూ. 40 లక్షలతో కూడిన వ్యవహారం. కాబట్టి దీనిని క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిస్తే బాగుంటుంది. ఈవిధంగా ప్రతి సంవత్సరం వ్యాపారస్థులు మోసం చేస్తున్నారు. మా నిజామాబాద్ మార్కెటు భారతదేశం లోపల పెద్ద మార్కెటు. దీనికి సంవత్సరానికి సుమారు ఒక కోటి రూపాయలు ఆదాయం వస్తుంది. ఈ మంచి పేరు గల మార్కెటును కాపాడదానికి యీ విషయం దర్యాప్తు జరిపించి యెవరయితే దీనిలో యిన్‌వాల్వ్ అయి ఉన్నారో, యెవరయితే ధాన్యం కొని డబ్బు యివ్వకుండా ముంచివేసినారో వారి మీద తగిన చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. జానారెడ్డి : సీజ్ చేసినటువంటిది కాని, పట్టుకొన్నది కాని యీ శాఖకు సంబంధించింది కాదు. ఎట్లా సీజ్ చేసినారో, ఆ సమాచారం నా దగ్గర వుండడానికి వీలులేదు. సివిల్ సప్లయిస్ శాఖనుంచి అడిగి తెలుసుకోవలసిన అవసరం వుంది. కాని నా శాఖకు మార్కెటులోకి వచ్చి రైతు సరుకులను కొనుగోలుచేసిన దానికి డబ్బు సకాలంలో చెల్లించకుండా రైతులను డూప్ చేసిన పరిస్థితి యేదైనా వుంటే అది మార్కెటుకు సంబంధించినంతవరకు బాధ్యత నిర్వహించాలి. అందువల్ల ఆ మార్కెట్లో

రైతులను డూప్ చేయకుండా కాపాడడానికి తగు చర్య తీసుకుంటాము. ఇప్పటివరకు యే రైతుల దగ్గర నుంచి మార్కెట్లో కొనుగోలు చేసినదానికి డబ్బు చెల్లించనటువంటి పరిస్థితి వుంటే యింకా విచారణ జరిపిస్తాను. ఏ రైతులుకయినా డబ్బు చెల్లించలేదని వారి దగ్గర సమాచారం వుంటే దానిని సభ్యులు అందజేస్తే వెంటనే అధికారుల మీద, వ్యాపారస్థులమీద చర్య తీసుకొని వారికి రక్షణ కల్పిస్తాము. ఆ మార్కెటుకు వున్నటువంటి అధికారాలు రీత్యా, నిబంధనల దృష్ట్యా అది సక్రమంగా జరిగేటట్లు యేర్పాట్లు చేస్తాపవి మనవి చేస్తున్నాను.

శ్రీ బి. గోపాల్ : నేను రూలు 74 క్రింద నా తమ్ముని కిడ్ నేప్ చేసినారని దీనిని గురించి చర్చకు నోటీసు యిచ్చినాను. ఇది ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్ : అడ్మిట్ చేసినాము. 3, 4 రోజులలో వస్తుంది.

శ్రీ డి. సత్యనారాయణ : ఆ మార్కెటు లోపలనే ధాన్యాన్ని కొనుగోలుచేసే, దాని ఎంట్రీస్ లేకుండా ఇల్లీగల్‌గా స్టాక్ చేసినది మాకు సంబంధించింది కాదని, యిది సివిల్ సప్లయిస్‌కు సంబంధించింది అంటే, ఆ మార్కెటు వ్యవహారం అంతా సివిల్ సప్లయిస్‌కు సంబంధించింది అంటే అక్కడ జరుగుతున్న వ్యవహారం క్షుణ్ణంగా దర్యాప్తు జరిపించాలి. తెలియదంటే ఎట్లా? ఇక ముందయినా యీ విధంగా రైతులను ముంచకుండా దీనిమీద క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : అసలు వాస్తవాలు యేమిటో. వారి దగ్గర వున్న ఫిర్యాదులతో నాతో చర్చించి తగిన విధంగా సమాధానం తీసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాను. వారు సలహాలు యివ్వాలని కోరుతున్నాను.

## MATTERS UNDER RULE 329

re: Damage to crops by BPH, Chief by Ear-heads and other diseases in Nalgonda district.

శ్రీ ఎన్, రాఘవరెడ్డి : ఇది నెలరోజులు క్రితం యిచ్చినాము. పంటలు కోతలకు వచ్చినాయి. జరగవలసిన నష్టం అంతా జరిగిపోయింది. ఇది అసంబ్లీ మొదలయినప్పుడే చెప్పినాను. ఈ పంటలకు విపరీతమైన జబ్బులు వస్తున్నాయి, మందులు లేవు. ఆ మందులు రైతులు కొనే పరిస్థితి లేదు. ఆ రోగాలు ఏ కారణం వల్ల వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి వుంది. ఈ పంటలకు రకరకాల జబ్బులు వచ్చి నష్టం జరుగుతున్నది. ఈనాటికి మందులు లేవు.

వరి కోసిన తరువాత సబ్సిడీ వస్తుంది. నాటు పెట్టిన తరువాత విత్తనాలు వస్తాయి. అదే పద్ధతిలో యిపుడుకూడా వరిచేలు కోసిన తరువాత మందులు

యిస్తున్నారు. ఈ శాఖకు ఏది ఏమి జబ్బో, తెలుసుకొని సకాలంలో మందులు అందించే పరిస్థితి లేదు. పంట యింత పెద్దెత్తున ఎందుకు నాశనం అయింది ? దీనిమీద మంత్రి గారు తీసుకునే చర్యలు ఏమి ? తెగుళ్లలో స్ప్రైర్లు పోతున్న విషయం మీ దృష్టికి వచ్చి నపుడు, సబ్సిడీమీద మందులు సప్లయి చేయడానికి కేటాయించారా ? ఏ ఏ మందులు కేటాయించారు ? ఎంత కేటాయించారు ?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ సంవత్సరం వచ్చిన రకరకాలతెగుళ్లలో ఎక్కువగా ధాన్యము తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగు, పుల్లిపోదు, యింకనూ దోమకాటు తెగులు, అగ్గి తెగులు, కూడా వున్నట్లుగా అనేక వార్తలు వచ్చాయి. వీటికి అనేక కారణాలున్నాయి. వాతావరణంలో మార్పువస్తే యింకనూ అనేక కారణాల దృష్ట్యా, యీ తెగుళ్లు కలుగు తుంటాయి. వీటిని కంట్రోలు చేయటానికి ఎప్పటికప్పుడు అక్కడ వున్నటువంటి అధికా రులు కరపత్రములద్వారా, యితర ప్రచార సాధనాలద్వారా, కొట్టవలసిన మందులను, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలుపుతున్నారు. అయినప్పటికి కొంత కంట్రోలు కానివాటికి అగ్రికల్చర్ యూనివర్శిటీ నిపుణులను మొత్తము నల్గొండ జిల్లాలో పర్య వేక్షించుటకుగాను ఏర్పాట్లుచేసి, వారు రైతులకు సలహాలు యివ్వడం జరిగింది. నిరో ధించలేని వాటికి యిక్కడ రీసర్చ్ కూడా జరుగుచున్నది. సబ్సిడీకూడా లక్ష 44 వేల రూపాయలు పంపివున్నాము. తెగుళ్లు ఎక్కువగా వున్నందువల్ల నల్గొండ జిల్లాకు యింకో 42 లక్షలు అదనంగా సబ్సిడీ ఎమౌంట్ పంపడం జరిగింది. అక్కడున్న చీడలు నివారించడానికి కావలసిన మందులు, మోనోక్రోటోఫాస్, కెనాల్ఫాస్, కార్బరిన్ క్లోరాఫిన్ఫాస్, ఫాస్కామిడాన్ యిటువంటి సస్యరక్షణ మందులను క్రయివేటువాళ్లకు, ప్రభుత్వ గోడవున్స్‌కు సప్లయి చేయడం జరిగింది. సుమారు 3,500 హెక్టారులలో దోమకాటు సంభవించింది. దానిలో 3 వేల ఎకరాలలో దోమకాటు కంట్రోలు చేయ డం సాధ్యమైంది. మిగతాది కంట్రోలు చేయని పరిస్థితి వచ్చింది. అదేవిధంగా 21 వేల ఎకరాల హెక్టార్లలో చీడలు సంభవించాయి. 15 వేల హెక్టార్లలో కొంత కంట్రోల్ చేయడం జరిగింది. మిగతా వాటి విషయంలో యూనివర్శిటి నిపుణులు రీసర్చ్ చేయడం జరుతున్నది. ముమ్ముందు వ్యాధులు రాకుండా, కాపాడడం కోసం యింకా రైతులకు బాగా తెలియజేయడం కోసం కూడా రీసర్చ్ జరుగుచున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- 2½ లక్షల రూపాయలు ఎపుడు యిచ్చారు ? సబ్సిడీ ఎంత ఎలాట్ చేశారు ? మందులుకూడా యిచ్చారని అంటున్నారు. మందులు దొరకక పోతే, ప్రయివేటు డీలర్సు దగ్గరకుపోయి వారు చెప్పిన ధరలకు కొని, మందు కొట్టితే, ప్రయోజనం లేకుండా వుంది. అసలు రైతు అన్నివిధాల సతమతమై పోతూంటే, మీరు తాపిగా 15 వేల ఎకరాలలో పంటలను రక్షించామని అంటున్నారు. వారు ఎపుడు

కరపత్రాలు యిచ్చారు ? ఇపుడు మీ గోడౌన్సులో మందులున్నాయా ? కనీసము, వారి జిల్లాకు సంభవించినపుడయినా యిలా జరిగితే, వారి దృష్టికి రాకపోతే యిది అపహాస్యంగా వుంది. మేము ఎంత మొత్తుకున్నా, ఏదో సామెత ప్రకారం ఫిడేలు వాయించినట్లుగా వుంది. వారికి 4-5 శాఖలు యిచ్చారు. ఎవరు ఎట్లా పోతేనేం అనేదాని క్రిందకు వచ్చింది పరిస్థితి. ఈ పద్ధతి కొనసాగితే పైరులకు రక్షణ వుండదు. ధరల పరిస్థితి ఎట్లా వుందో పంటల పరిస్థితి అట్లాగే వుంది.

శ్రీ కె. జానారెడ్డి :- ఎగ్జాక్టుగా మందులు లేవనే సమస్య కాదు. అక్కడ మందులు లేవని తెలియగానే ....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఎపుడు 2½ లక్షల రూపాయలు యిస్యూ చేశారు ?

శ్రీ కె. జానారెడ్డి :- సుమారు 20 రోజుల క్రితమే ఒక లక్ష 44 వేల రూపాయలు యిస్యూ చేశాము. కానీ యింకా ఎక్కువ పీడలున్నాయనే దృష్టితో అదనంగా 15-20 రోజులముందు యింకో లక్ష రూపాయలు విడుదల చేశాము.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :- డబ్బు ఎపుడు యిచ్చారని అంటే డేట్ కూడా తెలియకుండా, వూరికే వాళ్ల వ్రాసింది చదివేస్తున్నారు. పంటలకు రోగాలు వచ్చినపుడు మందులను అందించే స్థితిలో వ్యవసాయ శాఖ లేదు. నిద్రపోతున్నది. ఇటువంటివి అనేకము జరిగిపోయాయి. ఇపుడయినా సరే రాఘవరెడ్డిగారు చెప్పినట్లు, రోగము యిపుడు వస్తే, పంట కోసిన తరువాత మందులు వస్తాయి. నాట్లు వేసిన తరువాత విత్తనాలు సప్లయి అవుతాయి. ఇపుడుకూడా మందులు అందలేదు. మీరు ఎపుడు మందులు విడుదల చేశారు ? ఏ ఏ రైతుకు మందు ఎపుడు అందించారు ? ఏ మేరకు సప్లయి అయింది ? క్రింది స్థాయికి ఎట్లా ఎవరి ద్వారా మందులు సప్లయి చేయడం జరిగింది ? స్పష్టంగా ప్రకటించాలని కోరుతున్నాను. వ్రాతమూలకంగానైనా మాకు సమాచారమును అందజేయండి.

మిస్టర్ స్పీకర్ :- వారికి ఆ సమాచారమును పంపించండి.

(Sri E. Vasudeva Rao in the Chair)

శ్రీ కె. జానారెడ్డి :- ఈ సబ్సిడీ ఏదయితే వుందో యిది అందరి రైతులకు ముట్టే పరిస్థితి కాదు. ఏ మందు ఎక్కడ కొట్టాలనేది తెలియడానికి గాను కొద్దిమంది స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు కొంత సహాయపడటానికిగాను, లక్ష 44 వేల రూపాయలు ఒక జిల్లాకు యిస్యూ చేశాము. అంటే, అది మన దగ్గరున్న సమితికి 10 వేలు వస్తుంది. 10 వేలు ఎన్ని ఎకరాలకు సరిపోతుంది ? దీనికంటే ముఖ్యమైంది కరపత్రాల ద్వారా వెంటనే స్పాట్‌లో ఇన్స్పెక్షన్‌ద్వారా తెలిసిన ఒక రోగమును

నివారించడం కోసము రైతులకు తెలియపరచడము, దానికి తగిన మందులను ప్రయివేటు డీలర్సు దగ్గర, ప్రభుత్వ గోడవున్స్‌లో వుండే ఏర్పాట్లు మాత్రమే ప్రభుత్వము ఎక్కువగా తీసుకొంటున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ ప్రయివేటు డీలర్సు దగ్గర గవర్నమెంటు పుంచిన పెస్టిసైడ్స్ అన్నీ వారు దాచేశారు,

శ్రీ కె. జానారెడ్డి : పెస్టిసైడ్స్ కంట్రోలు యాక్టు సెంట్రలు గవర్నమెంటు ద్వారా అమలు జరుగుతున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అది అసలు జరగడం లేదు. అయినా కొన్ని కేసులు పట్టుకొని డీలర్సును డిపార్టుమెంటువారు శిక్షిస్తున్నారు. పెస్టిసైడ్స్ సరిగా లేవని కంప్లయింట్స్ వచ్చినపుడు వాటిని పట్టుకొని లేబరేటరీస్‌కు వాటిని పంపి తనిఖీ చేయించి కల్తీ వుంటే అందులకు బాధ్యులైన వారిని శిక్షించడం జరుగుతోంది. తరువాత యీ మందులు సప్లయి కొరకు డబ్బు ఎంత రిలీజ్ అయినది, ఏ ఏ సమితులకు ఎంత డబ్బు యిచ్చారు అనేది సభ్యులకు ఇన్‌ఫర్మేషన్ అందచేస్తాను. రైతులకు ఎంత అందింది అనేది సెపరేట్‌గా అందిస్తాను.

శ్రీ ఎన్, రాఘవరెడ్డి : 10,000 రూపాయలు యీ పెస్టిసైడ్స్ సప్లయి కోసము ఒక జిల్లాకు యిస్తే ఏ మూలకు సరిపోతుందని మంత్రిగారే నేను అడిగేదానికి సమాధానంగా చెబుతున్నారు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం : 500 ఎకరాలు వరకూ యీ వ్యాధివల్ల మొత్తం పంట నష్టపోయినట్లు మంత్రిగారు చెబుతున్నారు. కనీసం ఆ 500 ఎకరాలకైనా రైతులకు నీటి తీరువ పన్నులు, యితర సెస్సులు లేకుండా మాఫీ చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి : ప్రభుత్వం చేస్తున్నది రైతులకు సబ్సిడీ ద్వారా పెస్టిసైడ్స్ అందివ్వడం జరుగుతోంది కాని శిస్తు మాఫీ అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. రైతులను ఆదుకోవడం కోసమే రు. 1,50,000 సహాయం కాకుండా అదనంగా ఒక లక్ష రూపాయలు యీ మందులు కొనుగోలుకు అందించడం జరిగింది. ఎప్పటికపుడు డిపార్టుమెంటు ద్వారా పరిస్థితిని పరిశీలించడం జరుగుతోంది. ఇక్కడనుంచి నిపుణులను పంపి జూలై నెలలో పంటల నష్టమును పరిశీలింపజేయడం జరిగింది. శిస్తుల మాఫీ విషయం ఆలోచన చేయాలి.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజురాబాద్) :- మంత్రిగారు యీ మందులు రైతులకు యివ్వడానికి జిల్లాలలో పంచిన డబ్బు సరిపోవడం లేదంటున్నారు. కాని జిల్లాలలో డిపార్టుమెంటువారు ఎంతవరకూ యీ క్రిమి సంహారక మందులు కొని రైతులకు అందిస్తున్నారు అనేది ఆలోచనచేస్తే రైతులకు ఏమీ అందడంలేదని చెప్పాలి. అట్లాగే విత్తనాల

పరిస్థితి కూడా వున్నది. పంటలు ఏవిధంగా పాడయినది, ఏ మందులు ఉపయోగించా లని చెప్పడానికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు గ్రామాలలో తిరిగి పరిశీలన చేయడంలేదు. ఈ విషయం నేను మా కరీంనగర్ జిల్లాపరిషత్తు మీటింగులో కూడా చెప్పడం జరిగింది. రైతులు పంటలు నష్టపోయి అనేకవిధాల బాధపడుతూ వుంటే డిపార్టుమెంటు ఆఫీసర్లు ఏమీ చేయడంలేదు. అసలు జిల్లాలలో సన్నకారు రైతులకు ఏమైనా చేస్తున్నారా ? రైతులకు యీ క్రిమి సంహారక మందులు, ఎరువులు సబ్సిడీ మీద అందిస్తున్నారా ? ఇవన్నీ మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని రైతులకు తగు సహాయం చేయాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- పాయింటు ఆఫ్ ఆర్డర్. నాకు చిన్న డౌట్ వచ్చింది. ఈ మధ్యన ఏమైనా బిజినెస్ రూల్సు ఎమెండు చేసారా ? 329 మీద కాని, క్వశ్చన్స్ మీద కాని ఎవరు ప్రశ్న వేస్తే వారికే అవకాశం యివ్వాలి కాని అంద రికీ అవకాశం యివ్వడం వల్ల మనకు టైము సరిపోదు.

చైర్మెన్ :- వారి పేరు ఇంక్లూడ్ అయి ఉంది.

శ్రీ కె. జానారెడ్డి :- ఇపుడు జిల్లాలలో యీ క్రిమిసంహారక మందులు పంపిణీలో ఏమైనా అక్రమాలు జరుగుతూ ఉంటే విచారణ జరిపించి సక్రమమైన పరిస్థితిలో ఉండడానికి ఏర్పాటు చేస్తాను.

## RE : DISOLUTION OF GUDIVADA MUNICIPALITY.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఈనాడు యీ రద్దుల ప్రహసనంలో ఒక బాధాకరమైన పద్దుగా యీ గుడివాడ మునిసిపాలిటీ రద్దు విషయం చెప్పకతప్పదు. గుడివాడ మునిసిపాలిటీ ప్రజలు ఏ పాపం చేసుకున్నారో, పుణ్యం చేసుకున్నారో తెలియదు కాని యీ ప్రజాస్వామ్య హక్కు ఉపయోగించుకొని చట్టబద్ధంగా వారు పాల్గొనే విధంగా తమ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకుంటే ఆ కౌన్సిల్‌ను యీ ప్రభుత్వం రద్దు చేసింది. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని కాలరాచిన ఘనత యీ ప్రభుత్వానికి దక్కింది. ఎక్కడైనా, ఎపుడైనా ఎవరు తప్పు చేస్తే వారిని శిక్షించాలి కాని ఆ తప్పులో పాలుపంచుకోని వారికి శిక్ష ఎందుకు వేస్తారు ? ఈరోజు గుడివాడ మునిసి పల్ కౌన్సిల్ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో ఉండడంవల్ల అక్కడ ఆఫీసర్లు ఎంతో కన్‌స్ట్రైంట్‌తో- రిస్ట్రిక్షన్స్‌తో అధికారులు, అనధికారులు కూడా మెలగవలసి వస్తున్నది. ఈ రద్దు అనేది ఆశ్రిత పక్షపాతులకు, బంధు వర్గానికి ఉపకారం చేయ డానికి చేసినది తప్ప అంతకుమించి ఆలోచన చేసుకుంటే వేరే విషయం కనిపించదు. ఈ ప్రజాస్వామ్యంలో మునిసిపల్ కౌన్సిల్‌కున్న పరిధి ఏమిటి ?, ఏమి డిసిషన్స్

తీసుకుంటుంది, అమలు పరిచేవారు ఎవరు అనేది ఆలోచన చేయాలి. గుడివాడ మునిసిపల్ కౌన్సిల్‌వారు కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాలు తర్జన భర్జనల తర్వాత పాస్ చేయడం జరిగింది. ఆ తీర్మానాలను అమలు పరచడంలేదని. చెప్పి, ప్రభుత్వంలో ఉన్నవారి ఆశ్రిత పక్షపాతులను బంధువర్గాలవారికి వ్యతిరేకంగా ఆ తీర్మానాలు వచ్చినంతమాత్రాన, అక్కడ తీర్మానములు అమలు జరగనంతమాత్రాన దానికి బాధ్యులైన అధికారులమీద చర్యలు తీసుకోవాలా ? లేకపోతే ప్రజలచేత ఎన్నుకోబడిన మొత్తం మునిసిపాలిటీ వ్యవస్థనే రద్దు చేయాలా ? అనేది ఆలోచించాలి.

11-00 a m. కానీ న్యాయసమ్మతంగా ఉత్తర్వులు చేసినా వాటిని అమలు చేయడంలో అన్యాయాలు జరుగుతున్నాయి; అనే నెపంతో అమలు చేయవలసిన అధికారులపై చర్య తీసుకోకుండా, తమకు సంబంధించిన వ్యక్తులు, తమ పార్టీ వారి ప్రయోజనం కోసం, వత్తిడులు తీసుకురావడం వల్ల యిట్లా జరుగుతోంది. పి. జగన్మోహనరావు, రావి శోభనాద్రి గారి పేర్లు ఎక్కువగా అక్కడ వినిపిస్తున్నాయి. వీరి వత్తిడి వల్లనే అంతకు ముందు ప్రజలు ఎన్నిక చేసుకున్న కౌన్సిల్‌ను రద్దు చేయవలసి వచ్చింది ఈ రకంగా ఎందుకు జరుగుతోంది ? అధికారులు అలసత్వం చూపితే వారిపైన చర్య తీసుకోవాలి. కానీ ఈ రకంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటి చర్య తీసుకోవడం ఎందుకు ? ఈ రకంగా ఎవరైతే ప్రజల హక్కును కాదంటున్నారో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారో, తప్పకుండా ప్రజలు వారికి గుణపాఠం చెబుతారు. కనుక ప్రభుత్వం ఇప్పటికైనా చేసిన తప్పును సరిదిద్దుకొని, మునిసిపల్ కౌన్సిల్‌ను పునరుద్ధరించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

SRI Y. RAMAKRISHNUDU : Sir, During October, 1982, Sri K. Panduranganayakulu and Sri B. Bapineedu Prasad, Councillors of Gudivada Municipal Council made a representation to the Government which was forwarded by the then M.L.A. making certain allegations against Sri C. Venkata Satyanarayana Rao, Chairman, Gudivada Municipal Council of violation of the rules and abuse of powers vested in him under the Andhra Pradesh Municipalities Act, 1965. They also quoted certain instances of splitting up of works to facilitate giving the works on nomination even though there was no emergency, showing favouritism in entrusting the works to his men etc., and giving number of house service connections (tap connections) out of turn and without observing seniorty of registration.

2. The matter was enquired into by the Joint Director of Municipal Administration and the Superintending Engineer

(Public Health), East Circle, Guntur. On examination of the case with refence to the reports of the Jt. Director of Municipal administration and the superintending Engineer (Public Health), a show cause notice was issued to the Chairman, Municipal Council, Gudivada as to why action should not be taken for his removal from his office for the irregularities committed by him in abuse of his official position and power.

3 On receipt of the Chairman's reply and on its further examination, it was considered that there was a strong case for dissolution of the Municipal Conncil, Gudivada in as much as the Council acted in excess of its powers and abused its position detrimental to the financial interest of the Municipality. Accordingly, in Government Memorandum No. 1077/Elecs. (2)/83-3 M.A. Dated 29-12-1983, a show cause notice was issued to the Municipal Council under sub-section (4) of section 62 of the Andhra Pradesh Municipalities Act, 1965 to show cause as to why it should not be dissolved under sub-section (1) of Section 62 of the said Act. The following in brief were the grounds on which the show cause notice was issued :-

(1) that the Municipal Council, Gudivada usurped the functions of the Chairman contrary to the Provisions contained in Section 30 of the Andhra Pradesh Municipalities Act, 1965 by nominating contractors for the works whose estimated cost did not exceed Rs. 5,000/- while the Chairman himself was competent to nominate contractors in such cases ;

(2) that the Municipal Council usurped the functions of the Committee constituted, contrary to Section 43 of the Andhra Pradesh Municipalities Act, 1665, and nominated contractors for execution of works of the value ranging between Rs. 5,000/- and Rs. 10,000/- while the Committee itself was competent to nominate contractors in these cases ;

(3) the Municipal Council abused its powers in nominating contractors of its choice for execution of works the estimates of which exceeded Rs. 10,000/- without assigning any reasons for nominating the contractors for these works ;

(4) the Municipal Council accepted the tender of a local contractor for purchase of Pyrosine Oil and Baytex Oil at

exhorbitant rates instead of purchasing them from the sole distributors and manufacturers respectively ;

(5) the Municipal Council ratified the works executed without proper estimates, sanction by the competent authorities and calling and accepting the tenders.

From the above grounds, it is clear that they are not flimsy and hence deserved severe action in the interest of administration.

The Government, after carefully considering the explanations given by the Municipal Council, Gudivada in its letter dated 24-1-1984 to the show cause notice were of the opinion that the Municipal Council, Gudivada persistently made default in performing the duties imposed on it by and under the Act and exceeded and abused its power and position and acted detrimental to the financial interest of the Municipality. Accordingly, orders were issued in G. O. Ms. No. 119, M: A. dated 24—2—1984 dissolving the Municipal Council, Gudivada under the powers vested in it under sub-section (1) of Section 62 of the Andhra Pradesh Municipalities Act, 1965, with effect on and from 25—2—1984. The notification has been published in the Andhra Pradesh Gazette Part I Extraordinary dated 25-2-1984. Action has been taken separately to place copies of the Notification dissolving the Municipal Council, Gudivada on the Table of the House as required under sub-section (1) of Section 62 of the Andhra Pradesh Municipalities Act, 1965.

The now defunct Municipal Council, Gudivada has filed a writ petition in the High Court of Andhra Pradesh and the writ petition is still pending in the High Court, However, no stay has been granted by the High Court.

అధ్యక్షా, 1982వ సంవత్సరంలోనే అప్పుడు కొంత మంది, నేను చదివిన పత్రికారంగా, కౌన్సిలర్స్ అప్పుడున్న ఎం.ఎల్.ఎ.కి చైర్మన్ మీద ఆరోపణలు చేస్తూ, రిప్రిజంటేషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వానికి ఆ ఎం.ఎల్.ఎ వ్రాయడం జరిగింది. అప్పుడే ఎంక్వయిరీకి ఆర్డర్ వేసారు. అప్పటి నుంచి ప్రాసెస్‌లో ఉంది. సబ్సిక్వెంట్‌గా కూడా కొంత మంది లోకల్ పీపుల్ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. రెండిటి మీదా ఎంక్వయిరీ పెట్టాము. ఛైర్మన్ చేసినా కూడా, మొత్తం కౌన్సిల్ అంతా కూడా రెస్పాన్సిబుల్ అని లీగల్ ఒపినియన్ వచ్చింది. దాని మీదనే చర్య

తీసుకోవడం జరిగింది. అంతే కానీ బంధుప్రీతి కాదు, ప్రజాస్వామ్యాన్ని కాలరాయడం కాదు. అక్కడి మునిసిపాలిటీలోని అధికార్లను కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం, వారి మీద ఎంక్వయిరీ చేయించడం జరుగుతోంది. రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- మంత్రిగారు ఇంగ్లీషులో చదివిన నోట్‌నే ట్రాన్స్‌లేట్ చేసి తెలుగులో చెప్పారు. మునిసిపల్ ఛైర్మన్‌గారే అంతా చేసినట్లు చెప్పారు. 1982 లో అప్లికేషన్ వచ్చిందనీ, విచారణకు ఆదేశించడం జరిగిందనీ అన్నారు. సరే. కానీ మొత్తం కౌన్సిల్‌ను ఎందుకు రద్దు చేయాల్సి వచ్చింది ? ఛైర్మన్‌ను మాత్రమే తీసేయవచ్చును కదా ?

If the Chairman has abused his powers you can remove the Chairman for flouting the orders. Why should you dissolve the entire Council. That is my point.

కొంత మంది హరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాల వారు రిజర్వేషన్స్ వల్ల కౌన్సిల్‌కు ఎన్నికయినారు. వారు చేసిన పాపమేమిటి ?

Nothing has been done.

అది చేయకుండా ఇంప్లిమెంటేషన్‌లో అవకతవకలు జరగడమనేది.

That is the job of the officials. It is not the job of the Council. Council is not going to take up the work. You could have taken action against the Chairman alone. If you have found him guilty for any mischief you could have taken action.

కానీ కౌన్సిల్‌ను ఎందుకు రద్దు చేశారు ?

మునిసిపల్ కౌన్సిల్ విషయంలో ఇప్పటికైనా పునరాలోచించండి.

Even if it is pending in the High Court, does not matter. We are not going into the points that have been raised in the High Court. I am going into the general aspects.

ప్రజలచేత ఎన్నుకోబడిన కౌన్సిలర్సును రద్దు చేయడానికి తగు కారణాలు లేవు. కాబట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను అక్కడ పునరుద్ధరించడానికి ఒక ఛైర్మన్‌మీద యాక్షన్ తీసుకుంటే ఛైర్మను కోర్టుకి పోతాడు. వైస్ ఛైర్మన్ ఇన్‌చార్జ్‌గా వుంటాడు. లేకపోతే కౌన్సిలర్స్ అంతా ఎలక్ట్ చేసుకుంటారు. జరిగేది జరగనివ్వండి. దానిగురించి ఆలోచిస్తారా ?

CHAIRMAN :- The election has already taken place:

SRI D. K. SAMARA SIMHA REDDY :- No Sir.

శ్రీ వై. రామకృష్ణుడు : ఇది కౌన్సిల్ చేసినప్పటికీ, చైర్మన్ చేసినప్పటికీ, అందరిమీద ఎలిగేషన్సు రావడం జరిగింది. కౌన్సిలర్, చైర్మను అనేది కాకుండా కలక్టివ్ రెస్పాన్సిబిలిటీగా వుంటుంది. కౌన్సిల్ కాని రాటిపై చేసినట్లయితే, కౌన్సిల్ కూడా అందుకు బాధ్యత వహించవలసి వుంటుంది. లీగల్ ఒపీనియన్ తీసుకుని చేయడం జరిగింది. నిజానికి ఆ చైరమెన్ తెలుగుదేశ పార్టీవారి పేపర్‌గా చేయడం జరిగింది. అయినాకూడా, ఎవరు తప్పుచేసినా లీగల్‌గా యాక్షన్ తీసుకోవడం జరిగింది. హైకోర్టులో పెండింగు వుంది కాబట్టి, యీ విషయం గురించి ఎక్కువ డిస్కస్ చేయడం మంచిది కాదు.

SRI S. JAIPAL REDDY :- Sir, I am not a signatory to the notice. Therefore I am not raising any substantive issue. What the Hon'ble Minister said was–since the matter was pending in the Court, there should not be much discussion. This is not a very correct decison for any Minister to take because, what is pending in the High Court is the legality of the Order while the House is discussing about the propriety of the order.

CHAIRMAN :– Vis-a-vis they may discuss the facts also.

SRI S. JAIPAL REDDY :- Sir, the facts can always be discussed. The High Court will only study the issue from the angle of the powers of the Government. This House is discussing as to whether the Government has rightly exercised the powers. The High Court cannot say if the Government has wrongly exercised so long as the Government is in Power. This House is competent to discuss as to whether the Government in the present case had exercised the powers in an appropriate fashion or not while the High Court will sit in judgement only in legal merits. This House is discussing the propriety of the entire decision. Therefore these two things cannot be equated.

శ్రీ వై. రామకృష్ణుడు : ఏ విధంగా ఎగ్జామిన్ చేసినప్పటికీ కూడా హైకోర్టు వారు లీగల్ పాయింట్సు ఎగ్జామిన్ చేసినా, దేనిని ఎట్లా ఎగ్జామిన్ చేసినా యిచ్చిన ఎలిగేషన్సుమీద ఎలా ఎంక్వయిరీ చేశారు? కరెక్టు అవునా కాదా? అనే బేసిస్ మీద దానికి లీగల్ ఒపీనియన్ జతపరచి హైకోర్టువాళ్లు చూడడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగా, యిక్కడ నేను కొంత డిటెయిల్స్ యివ్వడం జరిగింది.

హైకోర్టువాళ్ల కేసు ఎలాగూ తేలుస్తారు కనుక ఆర్డర్ గివెన్ బై ది గవర్నమెంటు ఈజ్ వాలిడ్ ఆర్ నాట్ అనేది ఎలాగూ తేలుతుంది, అప్పుడు విషయం అందరికీ అర్థమవుతుంది.

CHAIRMAN - They are inter-linked

SRI K P REDDAIAH - Sir, since this is the matter which has come from my own district, I request you to permit me, as a special case There is a point of order.

మంత్రిగారు చైర్మన్ మీదగానీ, కౌన్సిలర్ల మీదగానీ ఏవో ఎలిగేషన్స్ వచ్చాయి విచారించారు.

They are not the Executive Body Whatever they have passed or the Resolutions have been passed, the implementation part of the thing has to be done by the Executive.

తప్పులు చేశారు. చైర్మన్‌గారిమీద యాక్షన్ తీసుకున్నారు. కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ కనుక యాక్షన్ తీసుకున్నాము అన్నారు. మరి ప్రజాస్వామ్య బద్ధంగా నడువదలచుకుంటే ముఖ్యమంత్రిగారు మన మంత్రిగారిమీద ట్రాప్ చేసిన, యీ విషయం మీద కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఏమైంది?

శ్రీ వై. రామకృష్ణుడు: దానికీ దీనికీ సంబంధం లేదు. లింక్ పెట్టవద్దు.

శ్రీ కె. పి. రెడ్డయ్య: మీరు చెప్పేది ఒకటి, చేసేది యింకొకటి. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ యిష్టం వచ్చినట్లు అన్వయం చేసుకోవడానికి అని నేను చెబుతున్నాను. కనుక దీనిని గురించి 'మీరు కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ అన్నారు, దానికి నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

తాలూకాకు ఒక అగ్నిమాపక దళాన్ని ఏర్పాటుచేయుటలో విఫలమైనందుకు.

To reduce the allotment of Rs. 5,65,24,000/-
for Fire Services by Rs. 100/-

For not establishing Fire Stations in all the taluk Head-quarters in Prakasam District.

To reduce the allotment of Rs. 5,65,24,000/-
for Fire Services by Rs. 100/-

For not establishing Fire Stations at Cumbam Prakasam District even though required land and money is deposited with the Government.

Sri Indra Sena Reddy: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,65,24,000/-
for Fire Services by Rs. 100/-

ప్రతి తాలూకాల కనీసము ఒక ఫైర్ స్టేషను నెలకొల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,65,24,000/-
for Fire Services by . Rs. 100/-

హైదరాబాద్‌లో చాదర్‌ఘాట్ నుండి దిల్‌షుక్‌నగర్, హయత్‌నగర్ వరకు ఒక్క-ఫయర్ స్టేషన్ లేనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy: Sir, I beg to move.

To reduce the allotment of Rs 10,47,70,500/-
for Treasury and Accounts Administration by Rs. 100/-

అన్ని తాలూకా కేంద్రాలలో సబ్ ట్రెజరీలు ఏర్పాటుచేయుటకు పూనుకోనందుకు.

To reduce the allotment of Rs. 10,47,7o,500/-
for Treasury and Accounts Administration by Rs. 100/-

డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫీసెస్ నుండి ప్రతి నెల రెగ్యులర్‌గా ఓల్డేజ్ పెన్షన్స్ పంపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 122,58,95,000/-
for Pensions by Rs. 100/-

వేలకొలది పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయబడక పోగా వృద్ధాప్య పెన్షన్లనుండి వితంతువులకు కేటాయించినందుకు.

Sri K. Nagarjuna Reddy: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 122,58,95000/-
for Pensions by Rs. 100/-

ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం 55 సం. వయస్సు పూర్తి అయి ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్, గ్రాట్యూటీ వగైరా యివ్వటంలో విఫలమైనందుకు.

Sri Indra Sena Reddy: Sir, I beg to move.

To reduce the allotment of Rs,122,58,95,000/-
for Pensions by Rs, 100/-

రిటైరు అయిన ఉద్యోగస్థుల పెన్షన్ కేసెస్ త్వరగా డిస్‌పోజ్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 32,58,00,000/-
for Loans to Government Servants and other
Miscellaneous Loans by Rs. 100/-

ప్రభుత్వ అధికారులకు అప్పుల క్రింద రూ. 32,58,00,000/- మాత్రమే కేటాయించినందుకు నిరసనగా.

Mr. Speaker: The out motions moved

## ANNUAL FINANCIAL STATEMENT
## (BUDGET) FOR 1984-85
## DEMANDS FOR GRANTS
## EDUCATION (Discussion contd.)

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : అధ్యక్షా, నేను మొదట యీ విద్యాశాఖ పద్దుల పైన జరిగేటటువంటి చర్చలలో పాల్గొనాలని అనుకోలేదు. కాని యీ సంవత్సరం మన రాష్ట్రంలో విద్యాశాఖ యొక్క వివిధ విషయాలు చూసిన తరువాత మధ్యలో జోక్యం చేసుకొని ప్రభుత్వ దృష్టికి, సభ దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో చెప్పదలచుకున్నాను. మంత్రిగారు వారి మేనిఫెస్టోలో 15వ పేజీలో చెప్పిందేమిటంటే "బ్రతుకుతెరవును చూపే విధానం యొక్క ఆవశ్యకతను మేము గుర్తించినాము. కళాశాలలు పెట్టేప్పుడు కేవలం చదువుకొనే విద్యార్థులంతా జుట్టు పెంచుకొని రోడ్డు మీద తిరిగే విద్యా విధానం కాకుండా, మెకాలే విద్యా విధానం కాకుండా, స్వరాజ్యం వచ్చి మూడున్నర దశాబ్దాలయినా మారకుండా విద్యా విధానం యింకా యేదైతే అమలులో వుందో యీ విద్యా విధానాన్ని మార్చి బ్రతుకుతెరవు తెచ్చే విద్యా విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పినారు" అట్లాగే 16వ పేజీలో ఒక మాట చెప్పినారు. మంత్రిగారికి అర్థం కావడానికి ఇంగ్లీషులో చెబుతున్నాను.

"Immediately after coming to power, the Telugu Desam Party will take steps to constitute a high level committee with eminent educationalists to reform and reorganise the entire educational system in Andhra Pradesh upto University level."

తెలుగుదేశం పార్టీ తన యెన్నికల వాగ్దానంలో పేర్కొన్నట్లు ఆ కమిటీని యేర్పాటు చేసినారా? దానిని గురించి ఆలోచించినారా? ఎలక్షన్ మేనిఫెస్టో ప్రకారం దీనిని యిప్పుడయినా మంత్రిగారు యేర్పాటు చేసినారా? ఇది ఒక ముఖ్యమైన విషయం, దీనిలో యింకొక మాట కూడా చెప్పినారు. ఈనాడు స్త్రీలలో అక్షరాస్యత 20 పర్సెంటు అయినా లేదు. ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యుల సంఖ్య కనీసం 30 పర్సెంటుకూడా లేదు. ఇది చాలా సిగ్గుచేటని, మీ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఇది వాస్తవం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యీ విద్యా వ్యాప్తిని పెంచడానికి ప్రాథమిక విద్యను ప్రాధాన్యత యివ్వడానికి నిరక్షరాస్యతను తొలగించడానికి గ్రామీణ ప్రాంతంలో, పేద ప్రజానీకంలో యీ అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య యేమిటి?

ఆల్ఫాబెటికల్ ఆర్డరులో మనము ముందున్నాము. జనాభాలోకూడా మనము మంచి స్థానములోనే వున్నాము. అయితే విద్యా స్థానములో మనము వెనుకబడి వున్నాము. పాపులేషన్‌వైజ్‌గా

Our place in India is fifth place.

విద్యా దృష్టితో చూస్తే

Our place in India is in the 11th place.

జనాభాలో 5 వ స్థానములో వున్నాము. విద్యా స్థానములో 11 వ స్థానములో వున్నాము. పర్‌కాపిటా ఎక్స్‌పెండిచరు 1981-82 ది చూస్తే బేస్ ఇయర్‌గా తీసుకొని, ప్రభుత్వము ఎలాట్ చేస్తున్న విషయాలు

We are in the 9th place in the allotment of education.

మనయొక్క ఆంధ్రప్రదేశ్ It is in 8th place in population. అప్పర్ ప్రయిమరీ ఎడ్యుకేషన్ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచుకుంటే మనము చాలా వెనకబడి వున్నాము.

Our place is no where nearer the first five or to the first eight also.

ఎంతమంది చెప్పినా, ఈ దేశములో సామాన్య ప్రజానీకం యీ విధంగా అన్యాయాలకు, అక్రమాలకు వాళ్లనందరిని దోచుకోడానికి, ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురికావడానికి ప్రధానమైన కారణం, కొన్ని జాతులను సమాజంలో అణగద్రొక్కబడి వుండడానికి కారణం, వాళ్లను ఆ విధంగా సప్రెస్‌చేసి, డిప్రెస్‌చేసి, యింతకాలంగా వాళ్లపై పెత్తనం చేయడంకోసము మిగతా వర్గాలు ప్రయత్నము చేయటానికి కారణం ఏమిటంటే సమాజంలో అక్షర జ్ఞానము ఎక్కువగా లేకపోవడం, కొన్ని వర్గాలకు చదువుకునే అవకాశము కల్పించక పోవడం. అందువల్ల ఆ వర్గాలు చదువులో ముందుకు రాకపోవడంవల్ల, యీవాళ యీ పరిస్థితి ఏర్పడింది. రాజకీయంగా వాళ్లలో మార్పులు రాకపోవడానికి, రాజకీయంగా ప్రజలను అమాయకులనుచేసి, దేశములో జరుగుచున్న పరిస్థితులను వాళ్లు తెలుసుకోక పోవడంవల్ల, ప్రతి రాజకీయ నాయకుడు, వారు యిష్టము వచ్చినట్లు అమాయక ప్రజలను వాడుకొన్నారు. అమెరికాలో యీవాళ ప్రెశిడెంటు ఒక పర్టిక్యులర్ ఇష్యూమీద ఒక డిసిషన్ తీసుకొంటే, వెస్ట్ ఏసియా మీద ఒక మెజారిటీ డిసిషన్ ప్రెశిడెంటు అనౌన్స్ చేస్తే, సెక్స్ట్ డే ప్రెశిడెంటు యొక్క అనౌన్స్‌మెంట్ మీద, పొలిటికల్ ఒపీనియన్ పోల్‌గా తీసుకొంటే, ప్రెశిడెంటు యొక్క ఇమేజి 5 పర్సెంటునో, 10 పర్సెంటునో పెరగడమో, లేదా తగ్గడమో జరుగుతుంది. ఎందుకు ? ఈ దేశములో ఏ తీర్మానం తెచ్చినా Depending on the issue of its repurcussions ... ఈ దేశములో ఏ చర్య అయినా తీసుకోండి, హెవీ టాక్సేస్

వేయండి, ఇమ్మోరల్ ఆక్ట్స్ చేయండి, అన్యాయం చేయండి, అక్రమాలు చేయండి, చట్టాలను సవరించుకోండి. సామాన్య ప్రజానీకానికి అది తెలుసుకోడానికి చాలా కాలము పడుతుంది. కారణం ఏమిటంటే What is the communication? అనేది వారికి తెలియదు. కమ్యునికేషన్ అంటే కనీసము పేపరు చదివే వారి సంఖ్య చాలా తక్కువ. అందువల్ల ప్రాథమికంగా క్రింది స్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన పెద్దలు యీ ప్రయోజన విద్యను కంపల్సరిగా చేయవలసిన అవసరముం దని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో దీన్ని పెట్టడం జరిగింది. కాని వరుసగా వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వము గాని, తరువాత వచ్చిన ప్రభుత్వాలుగాని, దానియొక్క ప్రాధా న్యతను గుర్తించకపోవడం విచారకరమైన విషయం. ఈ దేశం యీ రాష్ట్రము ఎంత అధోగతి పాలయిందో కనబడుతున్నది. అక్షరాస్యత సంఖ్య 30 పర్సెంటు కూడా లేదు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత విద్యా విధానాన్ని మార్చటానికి ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేస్తామని అన్నారు. ఆ కమిటీ నాకైతే మాత్రం ఎక్కడ వుందో తెలియదు. బేసిక్ ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతను తగ్గించారు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, వేద విశ్వవిద్యాలయం గురించి గిరిజన విశ్వవిద్యాలయం గురించి, మహిళా విశ్వవిద్యాలయం గురించి, సంస్కృత విశ్వవిద్యాలయం గురించి, ఆ తరువాత యూని వర్శిటీ ఎడ్యుకేషన్ మీద ప్రభుత్వము చూపిస్తున్న శ్రద్ధ, ప్రాథమిక విద్య మీద చూపలేదు. ఇది మంత్రిగారి ప్రకటనలవల్ల గాని, ముఖ్యమంత్రిగారి ప్రకటనలవల్ల గాని స్పష్టంగా కనబడుతున్నది. 48 డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు ఆంధ్ర రాష్ట్రానికిచ్చారు. దానికి ఎంత ఖర్చు అవుతుందో బహుశా తెలిసియే వుం టుంది. ప్రాథమిక స్థాయిలో వున్న ఎలిమెంటరీ స్కూళ్లకు ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వము వచ్చిన తరువాత, గమనించదగ్గ విషయం ఏమిటంటే గత సంవత్సరములో మీరు ఆంధ్రప్రదేశ్‌లో ఒక సింగిల్ ఎలిమెంటరీ స్కూలు కూడా ఓపెన్ చేయలేదు. హరిజన, పేద ప్రజలు నివసించేచోట ఎలిమెంటరీ స్కూళ్లు లేవు. బస్తీలలో ఐడెంటి ఫయి చేయటానికి ప్రయత్నము చేయలేదు. లెజిస్లేటర్సు ఐడెంటిఫయిచేసి, రెప్రి జెంటేషన్ యిస్తే, దానికి వచ్చిన సమాధానము ఏమిటంటే, మా దగ్గర ఫండ్సు లేవు, ఈ సంవత్సరము ఎలిమెంటరీ స్కూళ్లు లేవు, డిగ్రీ కాలేజీలకు మాత్రం ఇస్తున్నాము: అని అన్నారు. నేనొక వ్యక్తిగతమైన ఉదాహరణ యిస్తున్నాను.

I have given a representation to the Minister for Education, to the Chief Minister, to the Commissioner, to the D. E. O Nellore about if elementary Schools in my constituency, including a firka head quarters.

నెల్లూరులో 11 ఎలిమెంటరీ స్కూళ్లు ఇంక్లూడింగ్ ఫిర్కా హెడ్‌క్వార్టర్స్‌లో కలిపి వున్నాయి. ఒక ఎలిమెంటరీ స్కూలు మంజూరు చేయమంటే 14 నెలల నుండి కూడా

సమాధానము రాలేదు. ఈ సంవత్సరమైనా మంజూరు అయ్యే అవకాశముందా అంటే ఈ బడ్జెటు చూస్తే ఈ సంవత్సరము కూడా ఎలిమెంటరీ స్కూల్స్ కొత్తగా ఓపెన్ చేయటానికి ఎటువంటి చర్యలు తీసుకొన్నట్లుగా కనిపించడం లేదు.

There is no corresponding increase for primary education even in the budget also.

గ్రామీణ స్థాయిలో చిన్న బిడ్డలలో నిరక్షరాస్యత తొలగించకపోతే ఏ విధంగా మీరు నిరక్షరాస్యతను తొలగించడానికి ప్రయత్నము చేస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడున్న ఎలిమెంటరీ స్కూళ్లకు గాని, హైస్కూళ్లకు గాని అప్పర్ ప్రయిమరీ స్కూళ్లకు గాని భవనాలు లేవు. ఈవాళ ఎలిమెంటరీ స్కూళ్ల భవనాలకోసము బ్రిటీషు ఎయిడ్ తీసుకొని పెద్దెత్తున అదేవిధంగా ఎస్ ఆర్ ఇ పి ఫండ్సు తీసుకొని ప్రయత్నము చేస్తున్నది. ఇది సంతోషించదగ్గ విషయం. హర్షించదగ్గ విషయం. అనేక హైస్కూళ్లకు బిల్డింగులు లేవు. మా నెల్లూరు జిల్లాలో జిల్లా పరిషత్తు హై స్కూళ్లకు 70 పర్సెంటు స్వంత భవనాలు లేవు. స్టాఫు లేదు. నా నియోజకవర్గములో పదవ తరగతి పరీక్షలు జరుగుచున్నాయి. వారికి టీచింగ్ చేయటానికి మ్యాథ్స్ టీచరు, సోసియల్ టీచర్సు లేరు. అయినా పరీక్షలు జరిగిపోతున్నాయి. విద్యార్థులు పాసయి పోతున్నారు, ఈ విధంగా ఎందుకు ఆత్మవంచన చేసుకోవాలి? క్రింది లెవెల్లో స్కూళ్లు పెంచక, యూనివర్శిటీ స్థాయిలో పెంచడం అవసరమొచ్చిందా? ఎవరికది అవసరము? మనకు తినడానికి మామూలు తిండి వుంటె, ఆ తరువాత దానిపైన స్వీట్ నో లేక హాట్ నో లేక ఎక్స్‌ట్రా సాఫ్ట్ డ్రింక్ నో ఏది అలవాటుంటే అది తీసుకొంటారు అనుకోండి. కాని జనానికి త్రాగటానికి మంచినీరు లేకపోతే మీకు మొత్తము భోజనము పెడతాము, ఇది పెడతాము, అది పెడతాము అని అన్నట్టుగా వుంది ప్రభుత్వము యొక్క విధానము.

There is no further necessity for any university education in this country.

అసలు అవసరమైతే కొన్ని రోజులలో ఈ యూనివర్శిటీలను మూసి వేయవలసిన అవసరము కూడా వుంది. ఇంత డబ్బు వృధా చేయడం కంటే, యూనివర్శిటీస్‌లో వున్న స్టాఫును, టీచింగ్ కమ్యూనిటీని, గ్రామ ప్రాంతాలకు పంపి, గ్రామ ప్రజలను యుద్ధ ప్రాతిపదిక మీద అక్షరాస్యులను చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. లిటరసీ రేటును పెంచాలి. ప్రభుత్వము ఆ దిశలో పయనించడం లేదు, ప్రభుత్వానికి ప్రయారిటీస్ తెలియడం లేదు. కాలేజీలను యిచ్చి, సింగిల్ ఎలిమెంటరీ స్కూళ్లను మంజూరు చేయలేదంటే

How can you justify your action for the primary education? How you are going to bring about literacy rate?

అని అడుగుతున్నాను. ఒక అధికారి నాకిచ్చిన సమాచారం ప్రకారం: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామోదయ స్కీము క్రింద మినిమం 10 వ తరగతి విద్యార్హత వుండాలి. అప్లికేషన్ పెట్టుకోవాలంటే. ఈ విద్యార్హతగల అభ్యర్థులు ప్రధాన మంత్రి నియోజక వర్గమైన మెదక్ జిల్లాలో లేనందువల్ల 200 గ్రామోదయ పోస్టులు ఖాళీ అయ్యాయి. రాయలసీమలో, కడపలో, వెనుకబడిన ప్రాంతాలలో కూడా దొరకలేదు. ఇది సంతోషించవలసిన విషయమేనా? ప్రభుత్వము దీనిపట్ల తీవ్రమైన శ్రద్ధ చూపవలసిన అవసరముందా లేదా అని అడుగుతున్నాను: మీకు ఆర్గనైజుడు సెక్టార్సులో లెక్చరర్స్, టీచర్స్, అదేవిధంగా స్టూడెంట్స్ కమ్యూనిటీ పైకి వెళ్లినటువంటి వాళ్లు They want more new courses, more universities and we are able to put pressure. At the same time the Government which has promised to give revolutionary thought to the entire idea and which has promised to change the entire system....

మీరు చేసిన పని ఏమి? వచ్చిన మార్పేమిటి? ఇప్పటికైనా సరే పునరాలోచనచేసి, సెకండరీ విద్యకు అత్యంత ప్రాధాన్యత యివ్వవలసిన అవసరముంది. ఈ పేపరు తమరి ద్వారా విద్యాశాఖమాత్యులకు వారియొక్క సౌకర్యార్థం పంపిస్తున్నాను. ఎక్కడో గ్రామీణ ప్రాంతాలలో కాదు. హైదరాబాద్ నగరములో ఒక ప్రభుత్వ హైస్కూలు ఎక్కడ నడుస్తున్నదో చూడండి — పంజగుట్టకాలనీలో, ప్రభుత్వ భవనాల క్రింద, చెట్టు క్రింద స్కూలును నడుపుతున్నారు. (పేపరు స్పీకరు గారికి అందజేసిరి)

కాలేజీలలో ఎకామిడేషన్ లేక, లెక్చరర్స్ లేక విద్యార్థులు రోడ్డుమీద పడి తిరుగుతున్నపుడు వారు చదువుకొని పాఠాలు అర్థం చేసుకునేదెపుడు? ఈ రోజు మన ఇంటర్‌మీడియట్ బోర్డు యిచ్చిన సర్టిఫికేటును రూర్కెలా, పంజాబ్ యూనివర్సిటీలు రికగ్నైజ్ చేయడంలేదు. ఆ యూనివర్శిటీ వారు మన విద్యార్థులను చేర్చుకోవడంలేదు. నాకు రూర్కెలా విద్యార్థి ఒక లెటరు వ్రాశాడు. రూర్కెలా యూనివర్సిటీలో ఎడ్మిషను కొరకు అప్లికేషన్ పెట్టుకుంటే ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ బోర్డు యిచ్చిన సర్టిఫికేటు ఎలిజిబుల్‌గా గుర్తించడంలేదు. కాబట్టి ఎడ్మిషన్ యివ్వలేదనీ వ్రాసారు. అంతకుముందు పంజాబ్ యూనివర్శిటీలో 5 మంది విద్యార్థులను వారు మన వారిని సెలక్టు చేసి తరువాత రిజెక్టు చేయడం జరిగింది. దీనిమీద మన శాసనసభలో కూడా చర్చకు వచ్చింది. పంజాబ్ యూనివర్శిటీవారు ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ సర్టిఫికేటు రిజెక్టు చేసారు. దీనికి కారణం ఏమిటంటే మన ఆంధ్రప్రదేశ్‌లో స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లేదంటున్నారు. దీనిని నిర్మూలన చేయడానికి యీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ఈ ప్రభుత్వం

టెక్స్ట్ బుక్స్ పాఠశాలలకు సరైన టైమ్‌లో సప్లయి చేయడం విషయంలోనూ పరీక్షలను నిర్వహించేటపుడు కఠినంగా వ్యవహరించడం లోనూ కొన్ని మార్పులు తీసుకు వచ్చారు. అందుకు మేము హర్షిస్తున్నాము. స్వాగతం చెబుతున్నాము. కాని యింకా నియమబద్ధంగా పరీక్షలు జరగాలి.దానికోసము కఠిన ప్రయత్నం చేయాలి. దొనేషన్స్ రద్దుచేసారు. ట్యూషన్స్ రద్దు చేసారు. స్వాగతము చెప్పాము. హర్షించాము. కానీ మీరు చేసిన యీ రద్దులను సక్రమంగా అమలుపరచడానికి ఒక చట్టబద్ధమైన విధానం రూపొందించి ఒక శాఖను ఏర్పాటు చేసుకున్నారా? ఈ పుట్టగొడుగుల్లా ఉన్నటువంటి విద్యా సంస్థలు విపరీతమైన డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ గవర్నమెంటు స్కూల్స్‌లో ఎడ్మిషన్ దొరకదు. ఎగ్జామినేషన్ లేదు, టీచర్సు లేరు అందుకోసం ప్రతి ఒకరు బయట స్కూల్సుకు పంపవలసిన అవస్థ వస్తున్నది. అటువంటపుడు బయట స్కూల్స్‌లో ఓపెన్‌గా పబ్లిక్‌గా భయంలేకుండా డొనేషన్స్ తీసుకుంటున్నారు. అది అందరికి తెలుసున్న నగ్న సత్యము. అది తెలియదని మన మొహం అద్దంలో చూసుకొని బాగలేక పోచే మొహం అద్దంలో కనబడలేదని చెప్పుకోవడం మూలంగా మనము చేయగలిగింది ఏమీ లేదు. ఈ విషయంలో మంత్రిగారు ఏమి అన్నారంటే ఏమైనా కంప్లయింట్సు ఉంటే నా దృష్టికి తెండి యాక్షన్ తీసుకుంటాము అన్నారు. మా దృష్టికి వచ్చినపుడు తప్పకుండా యీ గవర్నమెంటు దృష్టికి తెస్తాము. కానీ యీ విషయంలో మీ డిపార్టుమెంటు చేసే పని ఏమిటి. గవర్నమెంటు మెషనరీ ఏమి చేస్తున్నది. ఒక చట్టాన్ని తీసుకొని వచ్చినపుడు మర్డర్ చేయడం తప్పు అన్నపుడు మర్డర్ చేసినవాడిని పట్టుకోవడానికి యిమీడియట్‌గా మనము ఒక ఏజన్సీ ఏర్పాటు చేసుకుంటాము. అదే విధంగా యీ రోజు యీ డొనేషన్స్ ఆపుచేయడానికి గవర్నమెంటు దగ్గర మెషనరీ ఏమైనా ఉందా? ప్రభుత్వం తరఫు నుండి వారి పార్టీ సభ్యులే ఆ కాలేజీవారు వసూలు చేశారు, యీ కాలేజీవారు డొనేషన్స్ వసూలు చేశారని ఆరోపణలు చేశారు. దానిపైన యిప్పటివరకూ తీసుకున్న చర్య ఏమిటో అర్థం కావడం లేదు. నేను యీ విషయంలో డి. ఓ. లెటర్సు వ్రాయడం జరిగింది. నేను యీరోజు మంత్రిగారికి సవాలు చేస్తున్నది ఏమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో వున్న 22 జిల్లాలలో కూడా ప్రతీ జిల్లాలో ప్రతీ గవర్నమెంటు డిగ్రీ కాలేజీలో, ప్రయివేటు కాలేజీలో ట్యూషన్స్ ఓపెన్‌గా జరుగుతున్నాయి. కావాలంటే మంత్రిగారిని మామూలుగా పైజామా, లాల్చీ తీసివేసి పాంటు షర్టు వేసుకొని రమ్మనండి ఆయనకు యీ ట్యూషన్స్ వ్యవహారం చూపిస్తాను.

Every where including his own home constituency of Vizianagaram there are complaints. I have forwarded some of the complaints from Vizianagaram to the Government.

SRI P. ANANDA GAJAPATHI RAJU : I have no objection in going with Mr. Venkaiah Naidu, and visit all the colleges. I don't have shirt and pant. Let him stitch it for me, I will follow.

శ్రీ కె. వాపిరాజు : మంత్రిగారు కొత్త బట్టలు కుట్టించుకునే కంటే వెంకయ్య నాయుడుగారి పాంటు, షర్టు మంత్రి గారికి యిచ్చి, మంత్రిగారి లాల్చి పైజామా వెంకయ్యనాయుడు గారికి యిస్తే వీరికి కుట్టుకూలి లేకుండా పోతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మంత్రి గారికి బట్టలు యిచ్చే కెపాసిటీ నాకు లేదు. కాని డ్రెస్‌లు ఎక్స్‌చేంజి చేసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. అందువల్ల విజయనగరంలో కూడా యీ ట్యూషన్స్ ఆపడం జరగడం లేదని అక్కడ ఉపాధ్యాయులు చెప్పారు. అదేమంటే ప్రభుత్వం బాన్ చేసినదని మేము ట్యూషన్స్ చెప్పడం మానుకున్నాము. కాని కొంత మంది ట్యూషన్ చెబుతున్నారు. వారిని ప్రభుత్వం పట్టించు కోవడంలేదు. అటువంటపుడు మేము ఎందుకు ట్యూషన్స్ మానుకోవాలి అంటున్నారు. ఈ రోజు యీ విధంగా ట్యూషన్స్ ఓపెన్‌గా చెప్పడం జరుగుతూ ఉంటే మేము కూడా చెప్పుకుంటున్నామని ఉపాధ్యాయులు "మీరు ఏమి చేయగలరన్నట్లు" ఛాలెంజి చేస్తున్నారు. ఈ విషయంలో మీ డి. ఇ. ఓ లు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు ఏమి చేస్తున్నారు? అందువల్ల యీ ప్రభుత్వం యీ డొనేషన్స్ రద్దు విషయంలోనూ, ట్యూషన్స్ మానిపించడంలోనూ వైఫల్యం పొందిందని తెలుపుతున్నాను. ఈ విషయంలో మీ ఆశయం మంచిది. అందువల్లనే మేము సపోర్టు చేసాము. కాని తప్పు చేసిన వారి మీద చర్య తీసుకుంటున్నారా? ఈ రోజు సభ్యులు రామభూపాలరెడ్డి గారు డి. ఇ. ఓ రిపోర్టు మీద ఒక విషయం లేవనెత్తారు. కర్నూలులో ఒకాయన రసీదు యిచ్చి డబ్బులు వసూలు చేసారన్నారు. అసలు హవుస్ ముందుకు వచ్చే ముందే యిమీడియట్‌గా ఆ స్కూల్సు కరస్పాండెంటును నాసా క్రింద బుక్‌చేసి ఆ స్కూలు, లేక కాలేజీ రికగ్నిషన్ కాన్సిలు చేసి ఉంటే నేను మంత్రిగారికి కంగ్రాట్యులేషన్స్ చెప్పి ఉండేవాడిని. అంత వరకూ మంత్రి గారు రాష్‌గా వెడితే తప్ప యీ డొనేషన్స్ కలక్షన్స్ ఆగవు. మంత్రి గారు ఏదో చిరునవ్వులు నవ్వుతూ విచారణ జరుపుతామంటే యీ డొనేషన్స్ కలక్షన్స్ ఆగవు. అదే విధంగా లెక్చరర్స్, స్టూడెంట్సు హైదరాబాదు చుట్టూ డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆఫీసుల చుట్టూ తిరగవలసిన అవసరం ఏమిటి? ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో వారు తిరిగారు. ఈ ప్రభుత్వం హయాములో కూడా తిరిగాలా? ఒకసారి మంత్రిగారు డైరెక్టర్ ఆఫ్ హయ్యరు ఎడ్యుకేషన్ ఆఫీసుకు అన్‌అయిడెంటిఫైడ్‌గా వెళ్లి చూడమని చెప్పండి.

How many lecturers are standing there?
How many students are coming and standing there?

Is it the way of taking administration to the public?

Is it the way you solve the problems of the people?

ఈరోజు స్కాలర్‌షిప్ ఏమౌంటు స్కూల్సుకు విడుదల చేయరు. నెల్లూరు జిల్లాలో 1981-82లో డ్రౌట్ క్రింద ఆ జిల్లాను డిక్లేర్ చేసారు. పోయిన ప్రభుత్వం స్పష్టమైన హామీలు యిచ్చారు. జిల్లా కలెక్టరు గారు జిల్లా పరిషత్తు సమావేశములో చెప్పారు. అయినా యీరోజు వరకూ ఫీజులు కట్టిన వారికి రీఎంబర్స్‌మెంటు జరగడంలేదు. వారు అందరూ కూడా యీ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. నేను నిన్ననే చూసాను. ఆ స్టూడెంట్సు డి. హెచ్. ఇ. ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కడ స్టూడెంట్సుకు ఎగ్జమ్షన్ ఆఫ్ ఫీజు యిచ్చామన్నారు. వారికి అయినా ఆర్డర్సు రాలేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించే కాకుండా ప్రకాశం జిల్లా బాపట్ల విషయంలో కూడా అట్లాగే జరిగింది. బాపట్ల ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ నాకు ఒక లెటరు వ్రాసారు. అయ్యా, యీ ఎగ్జమ్షన్ ఎనౌన్స్ చేశారు, కాని ఆర్డర్సు రాలేదు. ఆ కాలేజీలో విద్యార్థులు ప్రిన్సిపాల్ ప్రాణాలు తీస్తున్నారని లెటరు వ్రాసారు. అందువల్ల యీ ఎగ్జమ్షన్ ఆర్డర్సు ఎప్పటిలోగా అమలు పరుస్తారు? దీనివల్ల రెడ్‌టేపిజమ్ యీ డి. హెచ్.ఇ, డి.ఎస్.ఇ ఆఫీసులలో, సెక్రటేరియట్‌లో ప్రివైల్ అయి ఉందని చెబుతున్నాను. ఇపుడు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మందకొడిగా పని చేస్తున్నదంటే యిమీడియట్‌గా మంత్రిగారు కోపంతో నా స్టేటుమెంటుకు కౌంటర్ స్టేటుమెంటు యిచ్చారు. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే నేను చెప్పిన విషయాలన్నీ మంత్రిగారు ఒప్పుకుంటూ వాటిని తొందరగా చేస్తామన్నారు. నేను చెప్పిన విషయాలు ఏమిటంటే యీ డి.హెచ్.ఇ పోస్టు చాలాకాలం నుంచి వేకెంటుగా ఉందని చెప్పాను.

Why this abnormal delay why this unnecessary tention,

తొందరగా వీరిని సెలెక్టు చేసుకుంటామని అన్నారు. కాని యీ విధంగా జాన్యువరి వరకు లెక్చరర్స్ లేకుండా పాఠాలు ఏ విధంగా జరుగుతాయి? ఇదేనా ప్రభుత్వం తలపెట్టిన నూతనమైన, విప్లవాత్మకమైన విద్యావిధానం అని అడుగుతున్నాను. 46 జూనియర్ కాలేజీలు శాంక్షను అయి కొత్త పోస్టులు క్రియేట్ అయినా లెక్చరర్స్‌ను ఎందుకు అపాయింటు చేయలేదు అంటే మంత్రిగారి సమాధానం సర్వీసు కమీషను వారికి వ్రాసామన్నారు. అంతేకాకుండా యిపుడు వెంకటేశ్వరా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆంధ్ర యూనివర్శిటీ వైస్ చాన్సలర్ పోస్టు ఖాళీగా వుంది. దానికి మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే ఖాళీగా ఉన్నా ఆల్‌టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్సు చేసామకదా అన్నారు. మరి దానితోనే సంతృప్తి పడుతున్నారా? ఈ వైస్ చాన్సలర్ లేకుండా ఎట్లాగు యూనివర్శిటీలను నడపగలుగుతారు?

యూనివర్సిటీలు ఇంపార్టెంటు ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌గా, అటోనమస్ బాడీలుగా, ఎకడమిక్ సెంటర్సుగా ఉండి ఫుల్ టైము వైస్ చాన్సలర్స్‌ను ఎందుకు అక్కడ పెడుతున్నామంటే వారికి చాలా పని వుంది. వారు ఏమి ఏ విషయంలోను డెసిషన్స్ తీసుకోలేకుండా ఉన్నారు. సిండికేట్స్ యీరోజో రేపో పోతామని వారిని కేర్ చేయకుండా ఉన్నాయి. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్స్‌ను అప్పాయింటు చేయడానికి సూట్‌బుల్ కాండిడేట్ యీ దేశంలో గాని, విదేశాలలో గాని ఎవరూ దొరకడంలేదా? వీరిగురించి ప్రభుత్వం సెర్చి చేస్తున్నారా? ఎందుకు అబ్‌నార్మల్ డిలే జరుగుతున్నది? వైస్ చాన్సలర్స్‌ను సకాలంలో వేయకుండా ఉన్నప్పుడు అనవసరమైన పైరవీలు, యీ కులంవారు, ఆ కులం వారు, యీ ప్రాంతం ఆ ప్రాంతంవారు ఉండాలని పైరవీల కొరకు హైదరాబాదు చుట్టూ శాసన సభ్యుల చుట్టూ, ఎం.ఎల్.ఏ క్వార్టర్స్ చుట్టూ తిరగాలి. ఇటువంటి దౌర్భాగ్యపరిస్థితులు కలిపించకుండా ఏ పోస్టు ఎప్పుడు ఖాళీ వస్తుందో ఆ సమయానికి ఒక వైస్ చాన్సలర్‌ను వేయరేరా అని అడుగుతున్నాను. అదే విధంగా ప్రయివేటు ఐ. టి. ఐ లు కూడా పుట్టగొడుగుల్లా అవతరిస్తున్నాయి. ఐ. టి. ఐ ల విషయంలో సుప్రీం కోర్టు పరిశీలన చేస్తామని అన్నా దానిని ఆధారంగా తీసుకొని ప్రజలను మోసము చేసి కోర్టులను అడ్డుపెట్టుకొని ప్రయివేటు ఐ. టి. ఐ లను నడుపుతున్నారు. ఇవి తప్పని, యీ ఐ. టి. ఐ లను ప్రభుత్వం రికగ్నైజ్ చేయలేదని ప్రభుత్వం ప్రచారం చేసి విద్యార్థులయొక్క డబ్బు పోకుండా చూడకుండా ఏమి చేస్తున్నారంటే మంత్రిగారు మాట్లాడరు. ఇది ఒక బిజినెస్‌గా తయారు అయింది

We don't tolerate such type of business. By this time already the money from the pockets of the students has gone to the pockets of the management.

ఇపుడు మేనేజిమెంటువారు హాపీగా ఉన్నారు. మేనేజిమెంటు వారి డబ్బు ఐ.టి.ఐలు పెట్టినది వచ్చింది. ఐ.టి.ఐ విద్యార్థులు వీధుల మీద తిరుగుతున్నారు కావలి, నెల్లూరు, ఒంగోలు, పట్టణాలలో హైకోర్టు తీర్పు పేరు పెట్టి ప్రయివేటు ఐ.టి.ఐలు నడుపుతున్నారు. అవి తీవ్రంగా పెరిగాయి, వారు డబ్బు వసూలు చేసుకుంటున్నారు. నేను గుంటమడకల ఉదంతాన్ని మంత్రిగారికి వ్రాసి పంపించాను. దానిమీద మంత్రిగారు విచారణ కండక్టు చేస్తారని అనుకుంటాము. ఇక మిడ్ డే మీల్స్ విషయం తీసుకుంటే ఈ మధ్యాహ్న భోజనం మిధ్యాహ్న భోజనంగా తయారయింది. ఈ పథకము వేస్టుగా తయారు అవుతున్నది. ఈ మధ్యాహ్న పథకంవల్ల అనుకున్న పర్‌పస్ సర్వ్ కావడం లేదు. విద్యావ్యాప్తి చేయడం కోసము యీ బీద ప్రజలు కోసము యింటిలో తిండి పెట్టలేక పనికోసము బయటికి పంపే వారి పిల్లల చదువుల కొరకు యీ మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేయబడింది. కాని ఆ పర్‌పస్ సర్వుకావడంలేదు. ఈ డబ్బు

అంతా మిడిల్‌మెన్ చేతిలోకిపోతున్నది. నా నియోజకవర్గంలో నేను స్పష్టంగా జిల్లా కలక్టరుకు. డి.ఇ.ఓకు కొన్ని విషయాలు తీసుకువెళ్లాను. Unfortunately till today no action has been taken inspite of my personally writing the letter to D. E. O.

ఈ గుండెమడకల అనే గ్రామంలో 5 నెలలు నుంచి సర్పంచ్‌గారు డబ్బులు, బియ్యం, అన్నీ కూడా డ్రా చేసి ఒక స్కూలు కూడా ఓపెన్ చేసి మిడ్ డే మీల్సు పెట్టలేదు. దీనిమీద అక్కడ ప్రజలు ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణలు లేవంటున్నారు. నేను డి. ఇ. ఓ కు యీ విషయంలో లెటరు వ్రాశాను. జిల్లాపరిషత్తు మీటింగులో చెప్పాను. ఈ రోజువరకూ నేను వ్రాసిన దానికి గతి లేకపోతే ఎం. ఎల్. ఏ. మామూలువారు వ్రాస్తే ఏమి అవుతుంది? మిడ్ డే మీల్సు విషయంలో మీరు చేసిన దానికి మేము సపోర్టు చేయడానికి వెనుకాడము. కాని ఆచరణలో అది ఇంప్లిమెంటు కానప్పుడు ఆ డబ్బు ఎందుకు వేస్టు చేస్తారు? 30 కోట్లు, 40 కోట్లు రూపాయలు యీ మిడ్ డే మీల్సుకు ఖర్చు అవుతోంది కాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్‌రోల్‌మెంటు ఏమీ జరగడంలేదు.

కాశ్మీరు లేకుండా ఇండియా మ్యాప్స్ తయారుచేస్తున్నారు. ఇది ఏమిటి? ఈ దేశములో ప్రభుత్వం నడుస్తున్నపుడు, మన రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ముద్రణాలయములో తయారయ్యే పుస్తకాలలో ఇండియా మ్యాప్‌లో కాశ్మీరు లేకుండా చేశారు. ఒక సెంటిమెంట్ ప్రజలు దీనిపైన ఎంత కోపపడతారనేది అధికారులు గుర్తించకపోవడం దురదృష్టకరము. మంత్రిగారు విచారణ జరుపుతామన్నారు. కాని యింతవరకు ఏమి చేశారో తెలియదు. కళాశాలలకు బిల్డింగ్స్ లేవు. జూనియర్ కాలేజీలకు బిల్డింగ్స్ లేవు. హైస్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు. ఎలిమెంటరీ స్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు. రెసిడెన్షియల్ స్కూల్స్ పెడుతున్నారు. వాటికి బిల్డింగ్స్ లేవు, ఈ పరిస్థితిని సరిదిద్దడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? 2600 తెలుగు పండిట్స్ పోస్ట్సు ఖాళీగా వున్నాయి. If not more than that number, the posts of Telugu Pandits are vacant. They are loitering on the roads. తెలుగుభాషను అభివృద్ధి చేస్తామని చెబుతున్నాము. వారంతా రోడ్‌మీద ఉద్యోగాలు లేక తిరుగుతున్నారు. వీరు పోస్టులు ఫిల్ అప్ చేయరు. జిల్లా పరిషత్తులు సొంతముగా చేసుకొనేదానికి అవకాశం లేదు. డైరెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఉద్యోగాలివ్వాలంటున్నారు. దానికేమీ మోక్షము కన్పించడం లేదు. గ్రాంటు ఇన్ ఎయిడ్‌తో నడిచే దాని విషయంలో ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం వుందా? ఆలోచించాలి. గ్రాంటు ప్రైవేటువారికి ఎందుకు యివ్వాలనుకొంటే ప్రభుత్వమే ఆ విద్యాసంస్థలను తీసుకొని నడపండి.

You take over the entire private colleges provided you can maintain them and provided you have separate machinery.

ఆ ఆలోచన చేయరు. లెక్చరర్స్ పరీక్షలపుంపు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం యిచ్చిన హామీలను ఎందుకు అమలుచేయరు ? ఇ.బి.సి. స్కాలర్‌షిప్స్ విషయం. దానికి అతీగతీ లేదు. అడుక్కొనేవారికి భిక్షము వేసినట్లుగా వుంది. అనేకమంది పేద విద్యార్థులు చదువుకోవాలనే కోరిక వున్నప్పటికి స్కాలర్‌పిప్స్ లేక మధ్యలో చదువుమానివేస్తున్నారు.

About E. B. C. scholarships, you have not taken care to provide enough scholarships for E. B. C., in even last year's budget or in this year's budget. This has not been taken care of.

డి. ఇ. ఒ. లు చేసే పని ఏమిటి ? మీటింగ్‌లు అటెండ్ అవడం, వి. ఐ. పి. లను రిసీవ్ చేసుకొనడం. డి. ఎస్. ఇ. నుంచి వచ్చేవాటికి సమాధానాలు యివ్వడం. స్కూల్ ఇనస్పెక్షన్స్ చేస్తున్నారా ? డి. ఇ. ఒ లు ఎకడమిక్ ఇనస్పెక్షన్స్ జరపరు. మాష్టర్లే లేరు. డి. ఇ. ఓ లు ఇనస్పెక్షన్స్ ఎక్కడ అవుతాయి ? ఈ పరిస్థితి ఎందుకు వస్తోంది ? డి. ఇ. ఒ ల సెట్ అప్‌ని రీ ఆర్గనైజ్ చేయవలసిన అవసరం వుంది. అడ్మినిస్ట్రేషన్ చూడడానికి ఒక డి. ఇ. ఒ; అకడెమిక్ పర్పస్‌కోసం ఇనస్పెక్షన్స్ చేయడానికి ఒక డి ఇ. ఒ. వుండేవిధంగా మార్పు తీసుకురావలసిన అవసరం వుంది. మిడ్ డే మీల్స్‌కి యిచ్చే 10 పెర్సంటు మొత్తము యివ్వరు. డబ్బు యివ్వటానికి ఆలస్యము చేస్తే పెడదామనుకొనేచోట్ల కూడ అమలుజరగదు. కుక్స్‌కి జీతాలు లేవు. నెల్లూరు జిల్లాలో ఆగస్టు వరకు మాత్రమే డబ్బు రిలీజ్ అయింది. ఆర్థికమంత్రిగారు ఆ ప్రాంత పర్యటనకు వచ్చినపుడు 3 నెలలనుంచి జీతాలు లేవని వారికి చెప్పడం జరిగింది. కారణం గ్రాంట్సు రాలేదని అంటున్నారు. ప్రొవిజన్ వున్నపుడు డబ్బు ప్రభుత్వం దగ్గర పెట్టుకొని క్రింది స్థాయిలో వారిని ఎందుకు ఏడిపిస్తారు ? రెడ్ టేపిజమ్. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు అన్నింటికన్న ప్రధానమైన శత్రువు. ఈ డిపార్టుమెంటుది టైమ్ బౌండ్ ప్రోగ్రామ్. జులైలో కాలేజీ శాంక్షన్ అయితే సెప్టెంబరులో ఆర్డర్స్ వస్తే జనవరి నాటికి లెక్చరర్స్‌ని వేస్తారు ఏమిటి యీ విచిత్రమైన పరిస్థితి. ఏమైనా పాలసీ మేటర్స్ వుంటే అర్థము చేసుకొనగలము.

I can understand if you have an idea as to how many colleges you have to permit. You permit them in the beginning and allow the boys to have education but at the same time you should see that it is maintained.

ఆ ప్రయత్నం ఎందుకు చేయరు ? ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఎట్లా పని చేస్తున్నదో అర్థమవుతుంది. కాంగ్రెస్ హయాములో గాని, తెలుగుదేశం హయాములోగాని యీ రెడ్‌టేపిజమ్ ప్రివలెంట్ అయివుండనేదానికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఎస్. పి. ఆర్. మూర్తి అనే అబ్బాయి 1971-72లో కోరుకొండ సైనిక స్కూలులో

చదివాడు. ఆ పిల్లవానికి ఎ గ్రూప్పులో స్కాలర్‌షిప్ రావలసివుంటే బి గ్రూప్పులో యిచ్చి అమౌంటు తగ్గించి యిచ్చారు. పొరపాటు జరిగినదని ప్రిన్సిపాల్‌గారి దృష్టికి తీసుకురాగా ఆ జరిగిన పొరపాటును - ప్రిన్సిపాల్ గుర్తించి డైరెక్టరుకు వ్రాశారు. ఇంత మొత్తము 2 వేల వరకు వస్తుందని వ్రాశారు. ఈ అబ్బాయి చదివింది 1971 లో. నేను 1978 నుంచి 1983 వరకు ఎం. ఎల్. ఏ. అయినతరువాత యీ విషయముమీద ఆనాటి ప్రభుత్వానికి 5 డి. ఒ. లు వ్రాశాను. డి. హెచ్. ఒ ను అడిగితే గవర్నమెంటుకు వెళ్లింది అంటారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటును అడిగితే ఫైనాన్స్‌కి వెళ్లింది అంటారు. అక్కడ అడిగితే ప్లానింగ్ డిపార్టుమెంటుకు పంపామంటారు. అక్కడ అడిగితే డైరెక్టరుకు పంపామంటారు. అక్కడ అడిగితే ప్రిన్సిపాల్ కామెంట్స్ అడిగామంటారు. అక్కడ అడిగితే డి. ఇ. ఒ. కు పంపామంటారు. డి. ఇ. ఒ ను అడిగితే గవర్నమెంటుకు రిపోర్టు పంపామంటారు. డైరెక్టరు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ని 78 సార్లయినా సొంతముగా కలిసివుంటాను. జాయింట్ డైరెక్టరును పదజను సార్లయినా కలుసుకొన్నాను. వెంకట్రామరెడ్డిగారు విద్యామంత్రిగా వుండగా, ముఖ్యమంత్రి అయిన తరువాత యీ విషయమై కలిసి చెప్పాను. ఆ అబ్బాయి తండ్రి సోమయాజులు గారు, సివిల్ ఇంజనీర్. ఆయన యీ విషయముపై ప్రభుత్వానికిగాని డైరెక్టరుకు గాని కళాశాల ప్రిన్సిపాల్‌కుగాని 200 ఉత్తరాలు వ్రాశారు. చిన్న విషయం, 2 వేలకు సంబంధించిన విషయం. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత డి. ఒ లు వ్రాశాను. డైరెక్టరును కలిశాను. జాయింట్ డైరెక్టరును కలిశాను. ఆఖరుకు లీగల్ నోటీసు యిప్పించాను. అమౌంట్ శాంక్షన్ అయింది, యిస్తున్నామని లెటర్ యిచ్చారు. ఆ ఉత్తర్వు ఎక్కడకు వెళ్లింది? ప్రిన్సిపాల్‌కు పంపించారు. ఆయన నా దగ్గర డబ్బు ఎక్కడ వుంది, డి. ఇ. ఒ ను అడగాలి అని అన్నారు. ఆర్డరు యిచ్చారు. నా దగ్గర డబ్బు ఎక్కడ వుంది, బడ్జెటు శాంక్షన్ లేదు, డైరెక్టరుకు పోవాలి అని డి. ఇ. ఓ అన్నారు. డైరెక్టరుకు వ్రాస్తే ప్రిన్సిపాల్ దగ్గరకు పోవాలి అన్నారు. ప్రిన్సిపాల్‌తో ఆ అబ్బాయి తండ్రి కరస్పాండెన్స్ జరుపుతున్నారు. ఆ అబ్బాయి సైన్యంలో చేరి ఫస్ట్ ర్యాంక్ నుంచి సెకండ్ ప్రొమోషన్ పొంది సైన్యములో ఆఫీసర్‌గా వున్నాడు.

He is awaiting for the third promotion. The amount involved is Rs. 2,000/-. Sir, this is the way our Education department is functioning. Can you say it is satisfactory? Can you say it is upto the mark?

శాసనసభ్యులు వ్రాసిన ఉత్తరాలకే యీ పరిస్థితి వుంటే సామాన్య ప్రజలు వీరి ఆఫీసుల చుట్టూ ఎలా తిరగగలుగుతారనేది ఆలోచించాలి. రెడ్‌టేపిజమ్ లేకుండా చర్య తీసుకోవాలి. ఎలిమెంటరీ, సెకండరీ ఎడ్యుకేషన్‌కు కొంత ప్రాధాన్యత యిచ్చి యూనివర్శిటీలకు కొంత కాలము హాలిడే యివ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రంగస్వామి నాయుడు (కుప్పం): అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన విద్యా డిమాండ్‌ను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. మన విద్యావిధానములో ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, కాలేజీ ఎడ్యుకేషన్ అని మూడువిధాలుగా పరిగణించి నపుడు ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుంది. 1983-84 కన్న 1984-85 లో కొంత మొత్తం పెంచినప్పటికి ఇప్పుడున్న పరిస్థితులదృష్ట్యా అది చాల తక్కువ అని మనవి చేస్తున్నాను. రమ్యమైన, అందమైన మన విద్యాదానికి పునాది ఎలాంటిదో భావిపౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం అంత అవసరం. కొన్ని కట్టుబాట్లు, క్రమశిక్షణను నేర్పవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువమందిని అక్షరాస్యులను చెయాలనే ముఖ్య ఉద్దేశ్యముతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుపరిచారు. ఈ పథకమువల్ల దాదాపు 40 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతున్నప్పటికి దానిలో వచ్చిన కొన్ని ప్రమాదాలవల్ల ఎక్కువ విమర్శలకు గురి అవుతున్నది.

ప్రాథమిక విద్యను ప్రోత్సహించి, ప్రజలను అక్షరాస్యులను చేసినప్పుడే మనం నవనూతనమైనటువంటి చట్ట నిర్మాణాలలో, ప్రజల యొక్క భాగస్వామ్యం గొప్పదని పరిగణించడానికి ఎక్కువగా వీలు అవుతుందని, నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రాథమిక విద్యనుంచి, అప్పర్ ప్రైమరీ చేసేటప్పుడు ప్రభుత్వం వారు కొన్ని నారమ్స్ ఇదివరకు తీసుకు వచ్చారు. ఉపాధ్యాయులు ఉండే ప్రైమరీ స్కూలుకు దానిని అప్పర్ ప్రైమరీ చేయాలనే ఉద్దేశంతో కొన్ని మారు మూల ప్రాంతాలలో ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అనానుకూలమైన ప్రదేశాలలో, అప్పర్‌ప్రైమరీ స్కూల్సు చేయడం జరిగింది. అయితే ప్రజా సౌకర్యం ఉన్నటువంటి, రవాణా సౌకర్యం ఉన్నటువంటి చోట్ల, ఒక సింగిల్ ఉపాధ్యాయుడు ఉన్నటువంటి స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ చేయడానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్సు కలుగ చేయడానికి, ప్రజలు ముందుకు వచ్చి సాహసించినపుడు, దానిని ప్రభుత్వం వారు రూల్స్ పర్మిట్ చేయవని రిజెక్టు చేశారు. మా ప్రాంతంలో కూడా ఇవి ఎక్కువగా జరిగాయి. టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్సు ఏమి ఇస్తారో ఏవిధంగా సమకూరుస్తారో అదే విధంగా ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్సు ఇచ్చి 10 మందికి సహాయంగా ఉండే ప్రాంతాలలో సింగిల్ టీచర్ ఉండే ప్రాంతాలలో అప్పర్ ప్రైమరీ చేయడానికి కావలసినటువంటి రూల్సు ప్రవేశ పెట్టాలని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నిన్న ఉపన్యాసంలో, ఈ ప్రైమరీ స్కూల్సు యొక్క ప్రాముఖ్యత గురించి చాలా మంది ఉపన్యసిస్తూ, ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం గురించి సదుద్దేశంతో ప్రవేశ పెట్టినప్పటికీ, కొంత దెబ్బతినడానికి కారణం కొంత సర్పంచులకు అప్పచెప్పడం అని నమ్మయ్యగారు మరి కొంతమంది చెప్పారు. దానికి నేను పూర్తిగా

ఏకీభవిస్తున్నాను. ఈ మధ్యాహ్న భోజన పథకం నిర్వర్తించే కార్యక్రమం కూడా ఉపాధ్యాయులకే అప్పగించినట్లయితే విద్యా విధానం ద్వారానే వాళ్లకనుక దీనిని అమలుపరచినట్లయితే ఈ పొరపాటు జరిగేది కాదేమో. సర్పంచులకు ఇచ్చినందువల్ల వాళ్లకు ఇచ్చే కంటింజెన్సీస్ పూర్తిగా వినియోగించకుండా కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. ఈ విషయం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ, సర్పంచుల పైన నిఘా లేకపోవడంతో ఈ విధంగా మధ్యాహ్న భోజన పథకం పూర్తిగా విఫలమయింది. దానిని ప్రవేశపెట్టడంలో ప్రయోజనం లేదని అపోహలు పడడంలో మంచిదికాదు. ఈ పథకాన్ని వేరు రూపంలో విద్యాసంస్థల ద్వారా దానిని అమలు పెట్టినట్లయితే కొంత వరకూ సక్సెస్ అయ్యేందుకు మార్గం వుంది. గ్రామీణ ప్రాంతాలలో బీద కుటుంబాల నుంచి వచ్చే పిల్లలకు అక్షరాస్యత నేర్పేదానికి అవకాశం వుంటుంది.

ముఖ్యంగా ఈ టెక్నికల్ ఎడ్యుకేషను డిపార్టుమెంటు విషయంలో ఇదివరకూ కొన్ని విషయాలు నేను చెప్పాను. మంత్రిగారు కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, ఇతర సౌకర్యాలను ఎంతవరకూ కల్పిస్తారు అనే విషయం పైన, హామీ ఇచ్చే పరిస్థితి పైన పరిశీలన చేస్తాము అన్నారు. నా కాన్స్టిట్యుయన్సీలో గోల్డుమైన్సు ఎంతో అభివృద్ధికి వస్తున్నాయి. ఇది చిత్తూరు జిల్లా, కుప్పం తాలూకాలో జరుగుతున్న విషయం. దాదాపు 6 వేల ఎకరాలు కేంద్రప్రభుత్వం సేకరించింది. 3 వేల కుటుంబాలు నివసించడానికి అక్కడ ఏర్పాట్లు జరుగుతున్నాయి. టెక్నికల్ ఎడ్యుకేషను లోపం వల్ల అక్కడ ఉండేటటువంటి వారికి సాంకేతిక ఉద్యోగాలు లభించే సూచనలు లేవు. కాబట్టి అక్కడ టెక్నికల్ ఎడ్యుకేషను స్థాపన చేయడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పి మంత్రిగారికి చెప్పాను. కానీ మీరు ఇచ్చేటటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏమిటి ? మీరు ఏ విధంగా తోడ్పడగలరు అన్నప్పుడు, ఏ ప్రదేశంలో బీద జనాభా ఉన్నరో వారిని ఆర్థికంగా పైకి తీసుకురావలసిన బాధ్యత ఉంటుంది. అటువంటి ప్రాంతాలలో ఆర్థిక విధాన పరిస్థితి కూడా తీసుకున్నప్పుడు, అటువంటి వెనుకబడిన ప్రాంతాలలో ఇటువంటిది డిమాండ్ చేయకుండా ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో ఈ టెక్నికల్ ఎడ్యుకేషను నెలకొల్పేదానికి ప్రభుత్వమే ఎక్కువ బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను.

ముఖ్యంగా, మనం ఈ ప్రాథమిక విద్య తీసుకున్నటువంటి ప్రదేశాలలో ఎక్కువగా కళాశాలలను ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించి, ప్రాథమిక విద్యను బలపరచినట్లయితే, రాబోయే ఈ హైస్కూలు స్టేజ్ నుంచి కూడా ఒక స్టాండర్డ్ తీసుకురావచ్చు అదే విధంగా హైస్కూలులో వృత్తి విద్యను నేర్పే విధానాన్ని మనం ఇంతవరకూ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నాము. దానిని త్వరగా ప్రవేశపెట్టి

వృత్తి విద్యను కనుక సక్రమమైన పద్ధతిలో తీసుకువస్తే, క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు వృత్తివిద్య వారికి ఏదయినా కానీ చదువుకున్న దానికి నిదర్శకంగా వాళ్ల కాళ్లపైన వాళ్లు నిలబడేదానికి అవకాశం ఉంటుంది. ప్రాథమిక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, వృత్తివిద్య ప్రవేశపెట్టే కోర్సులను హైస్కూలు స్టేజ్ నుంచే ప్రవేశ పెట్టాలని మనవి చేస్తున్నాను. సాంకేతిక విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలని, ఇకమీదటయినా కొన్ని శః కాలేజీలకు ఇచ్చే గ్రాంట్సు కొంత వరకు తగ్గించి, వృత్తి ప్రధానమైన వాటికి ప్రాముఖ్యత నివ్వాలని మనవి చేస్తున్నాను. మధ్యాహ్నభోజన పథకం విషయంలో కూడా మార్పులు తీసుకువచ్చి, ఏ విద్యా డైరెక్టర్సు అయితే విద్యావిధానానికి, ప్రాథమిక విద్యలకు బాధ్యత వహిస్తున్నారో వారి ద్వారానే ఇది అమలు పరిచినట్లయితే కొంతవరకు మెరుగుపడి, ఈ విధంగా బీద ప్రజలకు అక్షర జ్ఞానం కలిగించే దానికి ఎక్కువ తోడ్పడుతుందని మీ ద్వారా తెలియజేస్తూ, ఈ అవ కాశం యిచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. మృత్యుంజయం :- అధ్యక్షా, విద్యాశాఖ పద్దుల గురించి మాట్లాడే ముందు మధ్యాహ్న భోజన పథకం గురించి మాట్లాడ దలచుకున్నాను. ఈ పథకా నికి మొదట బడ్జెటులో 80 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. ఆ 80 కోట్లు తీసి 50 కోట్ల రూపాయలు అన్నారు. ఆ 50 నుంచి మళ్లీ 33 కోట్ల రూపాయలకు తగ్గించారు. రాఘవరెడ్డిగారు చెప్పారు యింతకు ముందు. ఒక్కొక్క పిల్లవానికి 25 పైసలు మాత్రమే వచ్చింది లెక్క చూస్తే. అందుకోసం ఈ 25 పైసలతో కాఫీ కూడా తాగించలేరని యిది అనవసరమైన కార్యక్రమమని ఆయన చెప్పారు. గత బడ్జెటులో చెప్పడం కూడా జరిగింది. 50 కోట్ల రూపాయలు యివ్వామని చెప్పినప్పుడు 40 పైసలు యిచ్చే అవకాశం ఒక్కొక్క విద్యార్థికి ఉంది. 33 కోట్ల రూపాయ లయితే, 25 పైసలో, 30 పైసలో అయితే ఎటువంటి పోషకాహారాన్ని అందచేయ కలుగుతారు ? చాలా తప్పుడు లెక్కలు, తప్పుడు వ్యవహారం జరుగుతోందని పదేపదే చెప్పడం జరుగుతున్నది. ఇంతకు ముందు కూడా చెప్పాము. 33 కోట్ల రూపా యలతో పెట్టే మధ్యాహ్న భోజనం అధ్వాన్న భోజనంగా తయారయ్యే పథకాన్ని ఎత్తివేసి, ఎలిమెంటరీ స్కూల్సు కానీ, పాఠశాలలు గానీ లేని యితర ప్రాంతాలలో ఈ డబ్బు ఖర్చు పెట్టినట్లయితే అది చాలా సౌలభ్యంగా ఉంటుంది. అందుకోసం దీనిని తొలగించాలి. మొహమాటానికో, లేక మా ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయిం చింది కాబట్టి ప్రజలకు వాగ్దానం యిచ్చాము కాబట్టి అని పంతాలకు పోకుండా, ఈ డబ్బును సద్వినియోగం చేయాలని, అటువంటి కార్యక్రమానికి పోకుండా ఉంచే మంచిదని మనవి చేస్తున్నాను.

మనకు ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు 11 ఉన్నాయి. ప్రతి ఒక్క జిల్లాలో దీనిని స్థాపించాలి అన్నారు. ఈ విషయం గత సంవత్సరం మా జిల్లాలో కూడా తెలియచేయడం జరిగింది. అదే విధంగా కరీంనగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ సమితికి బిల్డింగు చూడమని కలక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డి. ఇ. ఓ లు చూస్తామన్నారు. ఒక సంవత్సరం గడచినా మరి ఆ ఆదేశాలు, బిల్డింగు చూడమని చెప్పిన ఆలోచన ఏమయ్యింది? ఎక్కడ ప్రారంభించారు? ఏజిల్లాలో ప్రారంభించారు? కరీంనగర్‌లో ప్రారంభించక పోవడానికి కారణాలు ఏమిటి? ఈ 11 సంస్థలు కాక ఎక్కడెక్కడ ఎన్ని జిల్లాల్లో ప్రారంభం చేయడానికి చర్యలు తీసుకున్నారు? ఇది ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయాన్ని కూడా మంత్రిగారు సరిగా చెప్పడం లేదు.

రెసిడెన్షియల్ స్కూల్సు గురించి చాలా చక్కటి నిర్ణయం తీసుకుని విద్యార్థులకు సౌలభ్యం కలిగించే ఉద్దేశంతో చక్కని విద్యార్థులను తయారుచేసే ఉద్దేశంలో ఏర్పాటు చేసినవి, సత్‌ఫలితాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మా జిల్లాలో పెట్టిన రెసిడెన్షియల్ స్కూలులో స్టాఫ్ లేక 400 మంది స్టూడెంట్సుని పెట్టి వసతి సౌకర్యాలు లేక విద్య నేర్పే టీచర్సు లేక పేస్టు పోతోంది. కనుక దీని గురించి ఆలోచన చేయాలి. అక్కడి టీచర్లకు, 400 మంది పిల్లలకు వండిపెట్టే టుక్ కు వంట రానే రాదట. వంట రాకపోతే ఎందుకు వచ్చావయ్యా అంటే నన్ను ఎంప్లాయిమెంటు ఆఫీసు నుంచి పంపించారు నేను వచ్చాను అన్నాడు అక్కడికి వెళ్లి విద్య నేర్చుకునే పిల్లలు ఇతనిని చూసి పిల్లల్ని పంపకుండా ఉండేస్థితి రాబోతుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విధానం ప్రకారంగా ఇంప్లిమెంటేషన్ కావాలి. అన్నీ తొందరపడి పెట్టి మేము చేసేసాము అనుకోకుండా సక్రమంగా జరిగేలా చూస్తే పెట్టిన డబ్బు సద్‌వినియోగం అవుతుంది.నిజంగా చక్కని శిక్షణతో జరపబడుతుంది. ఆ ఆఫీసులను కూడా హైలెవెల్‌లో చూడడం జరగడంలేదు.

వయోజన విద్య గురించి ఇంతకు ముందు చెప్పినట్లు గ్రామాలలో వున్న వయోజనులకు విద్య నేర్పించడానికి ఏర్పాటు చేసిన పద్ధతి, ఏదో ఫార్మల్‌గా ఏర్పాటు చేసి ఇంటర్వ్యూ పెట్టించి ఏదో జరుపుతున్నారు. ఆ విధంగా కాకుండా స్వచ్ఛంద సంస్థలు, సాంఘిక పరిమైన సంస్థలు, యూత్ క్లబ్‌లలో ఈ కార్యక్రమాలు తీసుకుని వారిని ఎంకరేజ్ చేయాలి. వయోజన విద్య నేర్పడానికి పుస్తకాలు, పలకలు, బలపాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, వీటి అవసరం వున్నట్లయితే ఆర్థిక సహాయం చేయాలి. సాంఘిక సంస్థలకు మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. కరీంనగర్ పట్టణం లోపల ఏర్పాటు చేసిన ఒకటి, రెండు సంస్థలకు ప్రభుత్వం సహాయం చేసే పరిస్థితిలో లేదు. రూలు ప్రకారంగా ఈ వయోజన విద్యా సంస్థలకు ప్రభుత్వం సహాయం చేసే పరిస్థితిలో లేవు. మీరే చూసుకోవలసి

వుందని అన్నారు. పరిశీలనలో తేలినటువంటి సంస్థలు వున్నట్లయితే వాటిని ఎంకరేజ్ చేయడానికి వాటికి వస్తువులు, పలకలు, పుస్తకాలు, బలపాలు వాళ్లకు యిచ్చి వయోజన విద్యను ఎంకరేజ్ చేయాలని మనవి చేస్తున్నాను.

18 క్రొత్త డిగ్రీ కాలేజీలను తెరిపించడం జరిగింది. 18 డిగ్రీ కాలేజీలు తెరిస్తే మరి తెలంగాణాలో రెండు డిగ్రీ కాలేజీలను మాత్రమే తెరిచారు. 18 కాలేజీలు ప్రభుత్వం ప్రతిపాదనలో వున్నప్పుడు ఖమ్మంజిల్లాలోని మధిరలో ఒకటి, నిజాంబాద్ జిల్లాలోని బోధన్‌లో ఒకటి డిగ్రీ కాలేజీలు తెరవడం జరిగింది. అంటే యింకా కాలేజీలను తెరిచే ప్రతిపాదనలు రాలేదా ? మంత్రి గారికి తెలుసు. వేములవాడ సిరిసిల్లాలో కాలేజీ పెట్టాలని చెప్పి 10 లక్షల రూపాయలు ఎందుకు డిపాజిట్ చేసారు ? కానీ వేములవాడలో పెట్టాలని లేదా సిరిసిల్లాలో పెట్టాలని అనవసరమైన వివాదం సృష్టించి అక్కడ కాలేజీ ఓపెన్ చేయలేదు. చెన్నూరులో కళాశాల కొంత డబ్బు పే చేసిన తరువాత రూ. 4,75,000లు కట్టమన్నారు. కట్టిన తరువాత కూడా జి.ఓ. ఇష్యూ చేయడానికి ఆరు నెలలు పట్టింది. సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంట్ జి.ఓ. అన్నారు. జి.ఓ. తప్పుపడిందన్నారు. జి. ఓ.ను మార్చి, ఈ సంవత్సర కాలంలో పాఠశాలలు ప్రారంభించక పోవడానికి యింత అశ్రద్ధ, అలసత్వం ఎందుకు జరిగిందో నాకు అర్థం కావడం లేదు. దీనిని బట్టి చూస్తే ఏదో తప్పించుకోవడానికి చేస్తున్నట్లు కనిపించుతున్నది.

ఇక వృత్తి పరమైన కోర్సులకు, యితర వాటికి అన్నిటికి మా ప్రభుత్వం బాగా ఎంకరేజ్‌మెంట్ యిస్తుందని అన్నారు. ఈ ఎంకరేజ్‌మెంట్ పత్రికలలో, పుస్తకాలలో, బడ్జెట్‌లలో కనిపిస్తుంది తప్ప దురదృష్టవశాత్తు ఎటువంటి ఎంకరేజ్‌మెంటు యిచ్చినట్లు ఎక్కడా కనిపించడం లేదు. ఉదాహరణకు ఈ మధ్య బి. ఎస్. సి; డిగ్రీ స్టూడెంట్స్ 5, 6, రోజులు ఆమరణ నిరాహార దీక్ష జరిపిన తరువాత వాళ్ల ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు వాళ్ల పరిస్థితులను ప్రభుత్వం గమనించకపోవడం శోచనీయమైన విషయం. కామారెడ్డిలో యితర కాలేజీలలో ఈ వృత్తి విద్య 1979-80 నుంచి స్టార్ట్ చేయబడ్డాయి. ఫారెస్టు, డైరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్ మొదలైనవి ప్రారంభించబడినవి. దానికి తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేవు. చదువుకున్న వారికి రికగ్నైషన్ లేదు. కనీసం ఎ.పి.పి.ఎస్.సి. నుంచి కూడా వాళ్లకు రికగ్నైషన్ లేదు. 14 మాసాల కాలంలో ఎటువంటి వృత్తి విద్యలను ఈ ప్రభుత్వం ఎంకరేజ్ చేసింది ? ఎక్కడ ఎంకరేజ్ చేసింది. వృత్తి విద్యలను ఎంకరేజ్ చేస్తామనుకున్నప్పుడు ఎక్కడైతే వున్నాయో వాటిని సర్వే చేసి, వాటికి కావలసిన ఫెసిలిటీస్ కల్పించాలని చెప్పి కోరుతున్నాను.

జిల్లా గ్రంధాలయాలు, పౌర గ్రంథాలయాల గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఇంతకు ముందు జిల్లా గ్రంధాలయ సంస్థ గురించి మంత్రిగారికి తప్పుడు సమాచారం అందించడం వల్ల మాట్లాడుతున్నప్పుడు చెప్పడం జరిగింది. ఇది అంతా అధికారంలో జరుగుతున్న అలక్ష్యానికి, నిర్లక్ష్యానికి తప్పుడు విధానాలను అవలంభించడానికి అధికారులే బాధ్యులు. మంత్రిగారు దయచేసి యిటువంటి విషయాలలో నిజంగా ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నిలబెట్టుకొనే పరిస్థితిలో న్యాయంగా, నీతి వంతంగా ఈ డిపార్టుమెంటు పని చేస్తున్నదా, లేదా, చేసినట్లయితే చట్టాల్ని అతిక్రమించి చేసిన కార్యక్రమాలు ఎందుకు జరుగుతున్నాయనేది ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం వుంది.

ఇతర ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన ముఖ్యమైన విషయం వారం, పది దినాలుగా సభాదృష్టికి వస్తూ వున్నది. ఉదాహరణకు నిన్న జరిగిన పి. ఇ. టి ల ఆందోళన గురించి తెలుసు. దాదాపు రెండువేల మంది పి. ఇ. టి లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు రావలసిన పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఒక సంవత్సరం క్రితం కరీంనగర్‌కు వచ్చినప్పుడు పి. ఇ. టి. లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారు. ఈ విషయం పరిశీలించమని సెక్రటరీ, ఎడ్యుకేషన్‌ను అడిగామని గత సంవత్సరం జులైలో ముఖ్యమంత్రిగారు నాకు ఒక ఉత్తరం వ్రాయడం జరిగింది, వాళ్లు హంగర్ స్ట్రయిక్ చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రిగారు వారి దగ్గరకు వెళ్లి, తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ యిచ్చి వెళ్లినారు ఆ తరువాత నేను వారికి డి. ఓ. లెటర్ వ్రాస్తే వారు నాకు సమాధానం వ్రాసారు. దానిమీద వెంటనే చర్య తీసుకోమని సెక్రటరీని అడిగాము. గత సంవత్సరం జులైలో వ్రాసిన వుత్తరం మీద డిపార్టుమెంటు ఏమి చర్య తీసుకుంది? జి. ఓ. ప్రకారం వేకెన్సీలు సృష్టించవలసిన అవసరం ప్రభుత్వానికి వున్నదా? ఒకవేళ ఏదయినా జి. ఓ. వుంటే, ఎక్కడెక్కడ ఎన్ని పోస్టులు కావాలి, పి. ఇ. టి. ల పోస్టులు పెట్టడానికి ఎంత స్ట్రెంగ్త్ కావాలి వీటి గురించి ఒక నివేదికను సెక్రటరీ ప్రభుత్వానికి గానీ, ముఖ్యమంత్రి గారికి గానీ అందజేసారా? ఏదో ఉత్తరాలు వ్రాయడం, కార్యక్రమాలు జరగక పోవడం యిది అంతా హైలెవల్‌లో జరిగిన నిర్లక్ష్యకారణమే అని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో జరుగుతున్న ముఖ్యమైన విషయాలు ప్రైవేటు కాలేజీలను టేక్ ఓవర్ చేయడం అనేదానిని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం వుంది. పొలిటికల్ ప్రెజర్ బాగావున్న చోటనో, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్, ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినప్పటికి కూడా యీ కాలేజీలను టేకప్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు కామారెడ్డి పట్టణం కళాశాలకు నాలుగు కోట్ల విలువైన ప్రాపర్టీ వున్నది. ఈ కాలేజీని టేక్ ఓవర్ చేయాలని ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికికూడా

దీనిపట్ల శ్రద్ధ చూపడం కనిపించడం లేదు. రెండు సంవత్సరాల కాలంగా ఆందోళన జరుగుతున్నా ప్రభుత్వ దృష్టికి రాకపోవడం శోచనీయం. వెంటనే దీని విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

కుమారి టి. వెంకటరత్నం :- అధ్యక్షా, 1984-85 సంవత్సరానికి విద్యాశాఖ మంత్రిగారు ప్రతిపాదించిన విద్యాశాఖ పద్దులను మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా యీ ట్రైబల్ ఎడ్యుకేషన్, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు మాత్రమే యీ బడ్జెట్‌లో గత బడ్జెట్ కన్నా కొంత మొత్తాన్ని ఎక్కువ చేసినప్పటికీ వున్న స్థాయిని పెంచడానికి గానీ, ఇప్పుడు వున్న సౌకర్యాలను మెరుగు పరచడానికి గానీ యీ సంవత్సరం కేటాయించిన బడ్జెట్ చాలదని మనవి చేస్తున్నాను. వీలైతే యింకా కొంత మొత్తాన్ని కేటాయించేందుకు భవిష్యత్తులో అయినా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. ముఖ్యంగా క్రితం సారి యీ అసెంబ్లీ సెషన్‌లో యీ ప్రశ్న వచ్చింది. చాలా గ్రామాలలో ఎన్నో వందల స్కూళ్లు కనీసం ఒక అరుగు కూడా లేకుండా, ఏ రామ మందిరాలలోనో, గుడిగోపురాలలోనో నడుపుతున్నారు. కానీ కొన్ని గ్రామాలలో యివికూడా లేక ఏ చెట్టు క్రిందో స్కూళ్లు నడిపే పరిస్థితి వుంది. ఈ పరిస్థితి నివారించడానికి మంత్రిగారు ఒకసారి మొత్తాన్ని అపెన్ చేసి ఏదో ప్రశ్న వచ్చినప్పుడు యిన్ని వూర్లకు స్కూళ్లు లేవంటే కడతామని చెప్పడం కన్నా, కనీసం యీ సంవత్సరం 30 శాతం, 50 శాతం అయినా స్కూళ్లు కట్టించడానికి ప్రయత్నాలు చేపట్టాలని కోరుతున్నాను. మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. ఈ మహిళా విశ్వవిద్యాలయంలో ఏమి కోర్సులు యిప్పుడు జరుగుతున్నాయి అన్న దానికన్నా యింతకు ముందు ఒక విషయాన్ని సభలో మేము ప్రతిపాదించడం జరిగింది. రాష్ట్రంలో వున్న మొత్తం మహిళా కళాశాలలో అన్ని డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు అన్నిటినీ కూడా మహిళా విశ్వవిద్యాలయానికి అఫిలియేట్ చేయాలి. అంతేకాకుండా ప్రతి జిల్లాలో కూడా ఒక టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌ని కేవలం మహిళల కోసం వుద్దేశించి నెలకొల్పాలని కాలేజీలనన్నిటిని మహిళా విశ్వవిద్యాలయానికి ఎఫిలియేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

స్త్రీలు తమ కాళ్లమీద తాము నిలబడడానికి ఆర్థికముగా సదుపాయము కల్గడానికి యీ మహిళా విశ్వవిద్యాలయం తోడ్పడాలి కానీ అలంకారముగా రంగవల్లులు ఎట్లా వేయాలని చెప్పడానికి కాదు. స్త్రీలు ఒక డిప్లమా కోర్సు చదవనివ్వండి, వెంటనే వారికి ఉద్యోగ వసతి కల్పించడానికి యీ విశ్వవిద్యాలయం ఉపయోగ పడాలి. దానికను గుణంగా తిరుపతిలో విశ్వవిద్యాలయం వుంటే చాలదు. ప్రతి జిల్లా కేంద్రములోను తాలూకా కేంద్రములోను కాలేజీలను పెట్టి, వాటిని విశ్వవిద్యాలయానికి అఫిలియేట్ చేయాలని పెట్టారు. ఆ ఉద్దేశ్యము సఫలీకృతమయ్యే విధంగా కృషి చేయాలి.

అడల్ట్ ఎడ్యుకేషన్ కోసము కేంద్రం డబ్బు యిస్తున్నది. స్టేటు కొంత కేటాయిస్తుంది. ఈ రెంటిని కలిపి చాలా ప్రాజెక్టులు గతములో స్టార్ట్ చేశారు. ఇప్పుడు కొత్తగా తీసుకొంటున్నారు. విద్య లేనివారందరికి విద్య నేర్పురామంటున్నారు. లెక్కలుచూస్తే ప్రతి గ్రామములోని పేదవారైన మగవారికి మాత్రమే ఉపయోగపడుతున్నది. నిరక్షరాస్యులైన స్త్రీలకు ఉపయోగపడ్డం లేదు. తాలూకాలో 100 స్కూల్స్ వుంటే అందులో 20 అయినా స్త్రీలకు లేవు. ఆ గ్రామములో చెప్పేవారు లేకపోతే ప్రక్క గ్రామము నుంచి అయినా ఇన్‌స్ట్రక్టర్‌ని వేసి వయోజనులైన స్త్రీలకు విద్య చెప్పించే అవకాశం కల్పించాలి. కేంద్రం డబ్బు యిస్తుంది. స్టేటుమీద అదనముగా భారము పడుతుందా అనేది మంత్రిగారు డిపార్టుమెంటు అధికారులతో చర్చించి తెలుసుకొంటే బాగుంటుంది. కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెట్టారు. అవి ఎక్కడ శాంక్షన్ అవుతున్నాయి. జిల్లాకు ఎన్ని యిచ్చారు? అవి ప్రారంభించబడుతున్నాయా? సాంఘిక సంక్షేమ శాఖ క్రింద కాని, విద్యాశాఖ క్రింద కాని జిల్లా అంతకూ విస్తరించే ప్రాతిపదికమీద తీసుకొన్నారా ఎక్కడ స్టార్ట్ చేస్తున్నారు అని అడుగుతున్నాను. మార్చిలోపల స్టార్ట్ చేసి నడపాలని వాటిని తీసుకువచ్చి జిల్లా కేంద్రాలలో పెట్టినట్లు మా దృష్టికి వచ్చింది. తాలూకా కేంద్రములో స్టార్ట్ చేయవలసివుంటే అక్కడ భవన సముదాయము లేదని ఆ భవనాలు పూర్తి అయ్యేవరకు జిల్లా కేంద్రములో పెడతామనడం సముచితముగా లేదు. తాలూకా కేంద్రాలలో పెడితే వెంటనే స్టూడెంట్స్‌కి వసతి లేదు అని జిల్లా కలెక్టరు చెబుతున్నారు. ఈ గ్యాప్ ఎందుకు వచ్చింది? వీటిని ఎప్పుడు శాంక్షన్ చేశారు? కలెక్టర్లకు ఉత్తర్వులు వెళ్లిన తరువాత తాలూకా కేంద్రాలలో పెట్టడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు? సంవత్సరం అయిపోతోంది కాబట్టి జిల్లా కేంద్రాలలో పెట్టామని చెప్పడం సముచితం కాదు. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎక్కడ ఉద్దేశించబడినాయో అక్కడే పెట్టాలని మనవి చేస్తున్నాను. ట్యూషన్స్‌మీద ప్రభుత్వం బ్యాన్ పెట్టారు. వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు యిది పేపర్ బ్యాన్ మాత్రమే అయింది. అమలులో ఫెయిల్ అయింది. ఎక్కడ విజిలెన్స్ పెట్టారు? క్లాస్ టీచర్స్‌దగ్గర ట్యూషన్ తీసుకోకపోతే ఏమి చేస్తారో అనే భయం ఎక్కువ అయింది కాని తగ్గలేదు. దీనిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ప్రైవేటు ట్యూషన్స్ లేకుండా వుండేటట్లు తగినచర్యలు తీసుకోవాలి. చాలవరకు అకాడమీలను రద్దు చేశారు. ఎక్స్‌పర్ట్ కమిటీ యిచ్చిన రికమెండేషన్స్‌ని అనుసరించి యీ అకాడమీలను పునర్వ్యవస్థీకరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

మిడ్ డే మీల్స్ స్కీముగురించి చాలమంది చెప్పారు. కేటాయించిన డబ్బు దుర్వినియోగం అవుతున్నది. పిల్లలకు చేరడం లేదు. సక్రమముగా అమలు జరుస్తారా అని అడుగుతున్నారు. సర్పంచ్‌లు దుర్వినియోగం చేశారని చెప్పినపుడు వారిపైన చర్య తీసుకొనడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. వారినుంచి తీసివేసి మహిళా

పంచాయితీలకో, గ్రామ పెద్దలకో అప్పగించండి. లేకపోతే 2, 3 గ్రామాలకు ఒక అధికారిని నియమించి వారి ద్వారా నడిపిస్తారా అనేది ఆలోచించి చేస్తే తప్ప లేకపోతే బూడిదలో పోసిన పన్నీరు అయి పోతున్నది. దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఇక దీన్నిగురించి మంత్రిగారికి వ్రాత మూలంగా యిచ్చాం. ఇక్కడ చర్చించాము. శ్రీకాకుళం పి. జి సెంటరులో ఎం. ఎ రూరల్ డెవలప్‌మెంటు అనే సబ్జెక్టు పెట్టారు. ఇప్పటికి 3, 4 బ్యాచెస్ వచ్చాయి. 2 సంవత్సరాలు చదివి పట్టా పుచ్చుకొని బయటకువస్తే వారికి ఏవిధమైన ఉద్యోగావకాశాలు లేనపుడు ఈ ఎం. ఎ రూరల్ డెవలప్‌మెంటు సబ్జెక్ట్‌ని అక్కడ ఎందుకు పెట్టినట్లు? వీరు ఎకనామిక్ స్టూడెంట్స్‌కి టీచ్ చేయడానికి పనికిరారని జి. ఓ యిచ్చారు. అయితే వీరు ఏ సబ్జెక్టు టీచ్ చేయడానికి అర్హులు? ఈ విషయంపై స్టూడెంట్స్ మంత్రిగారిని కలిసారు. బర్నింగ్ యిష్యూ, ఆలోచిస్తామంటున్నారు. స్పష్టమైన సమాధానం రాలేదు వారు కూడా ఒక టెంట్ వేసుకొని నిరాహారదీక్ష పూనుకొంటే తప్ప ఏమీ చేయరు. ఈ డిగ్రీ ఎందుకూ పనికిరాకుండా పోవడం ఎంతో విచారించదగినది. మండల్స్ వచ్చిన తరువాత రూరల్ డెవలప్‌మెంటుకు చాలా ప్రాజెక్టులు తీసుకొనబోతున్నారు. కాబట్టి వారికి దానిలో అయినా ప్రిఫరెన్స్ యిస్తామనే విధానము తీసుకోవాలి తప్ప వారిని అలా రోడ్‌మీద వదిలివేయడం సముచితముగా లేదు. ఇంటర్‌మీడియట్ లెవల్‌లో ఫార్మసీని ప్రవేశపెట్టారు. డిగ్రీ లెవల్‌లో వుంది. ఏఉద్దేశ్యముతో ఈ కోర్సులను పెడతారో తెలియదు. దీనికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ లేదు. ఏదైనా చిన్న మందుల షాపు పెట్టుకొంటే పోలీసులు పట్టుకొంటారు. వారికి లైసెన్సు యివ్వడానికి లేదు. ఉద్యోగాలు కల్పించరు. దేనికోసము పెట్టినట్లు? 30 మైళ్ళ దూరములో ఈ ఫార్మసీ కోర్సు పెడితే జిల్లా కేంద్రం నుంచి లెక్చరర్ వారానికి రెండుసార్లు పోయి పాఠాలు చెబుతారు. ఇటువంటి అవకతవక విధానాన్ని సరిదిద్దాలి. లేకపోతే ఈ ఫార్మసీ కోర్సును ఎత్తివేయండి. ఇది చిన్న యిష్యూగా వుండవచ్చు. చదువుకొన్నవారికి ప్రాణాంతకముగా వుంటున్నది. విద్యా విధానము ఏవిధంగా వుండవలెనేది పరిశీలించి కొన్ని రికమెండేషన్స్ చేయడానికి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా శ్రామిక విద్యాపీఠం వుంది. అటువంటివి రాష్ట్రంలో రెండే వున్నాయి. విజయనగరం జిల్లాలో శ్రామికులకు ఎక్కువ సౌకర్యాలు లేవు. గరివిడి, నెల్లిమర్లలలో కార్మికులు ఎక్కువగా వున్నారు. ఆ ప్రాంతాలకు ఒక శ్రామిక విద్యా పీఠం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. రాజమండ్రిలో ఆర్.జె.డి. ఆఫీసు వుంది. విశాఖపట్టణం కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన వుంది కాని ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలకు అందుబాటులో వుండేటట్లు విజయనగరంలో ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (సత్తెనపల్లి) :- అధ్యక్షా, విద్యామంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నాకిచ్చిన కొద్ది సమయంలో ఒకటి రెండు ముఖ్య విషయాలను చెప్పదలచుకున్నాను. గ్రామీణ వాతావరణంలో ఎక్కువగా విద్యాసంస్థలు కల్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో కార్మికులు, కర్షకులు ఎక్కువగా వుంటారు. పేదవారు వుంటారు. వారు తమ పిల్లలను పట్టణాలకు పంపి చదివించుకోవాలంటే ఎక్కువ ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యంతో తమ పిల్లలను పట్టణాలకు పంపలేకుండా వున్నారు. అగ్రకులాల వారికి రిజర్వేషన్స్ లేకపోవడం వల్ల అటు పట్టణాలలో చదివించుకోలేక, యిటు గ్రామాలలో వుండి వ్యవసాయం చేసుకోలేక చాలా యిబ్బంది పడుతున్నారు. ప్రతి మనిషికి విద్య అవసరం. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో ముందడుగు వేయాలంటే, స్వేచ్ఛగా, స్వతంత్ర్యంగా జీవించాలంటే విద్య అవసరం. ప్రతి మనిషి విద్యను సముపార్జించుకోవాలంటే గ్రామీణ ప్రాంతాలలో విద్యావకాశాలు ఎక్కువగా వుండాలి. పట్టణాలలో చదువుకోవడంలో పిచ్చిపిచ్చి సినిమాలు చూడటం, బ్రాంది షాపులకు వెళ్లడం, క్లబ్బులకు వెళ్లటం వంటి ఆకర్షణలకు లోనై యువతరం చెడిపోయే ప్రమాదం వుంది. పచ్చని పొలాల మధ్య ఏమీ ఆకర్షణలు లేని పల్లె ప్రాంతాలలో కాలేజీలు పెడితే తల్లిదండ్రుల వద్ద వుండి శ్రద్ధగా చదువుకుంటారు. కనుక ప్రభుత్వం గ్రామీణ వాతావరణానికి ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక, మహిళా కళాశాలలలో మహిళలకే ప్రాధాన్యత యివ్వాలి. గుంటూరు మహిళా కళాశాలలో మగవారు వున్నారు. మొన్న అక్కడి మహిళలు నా ద్వారా ముఖ్యమంత్రిగారికి ఒక మెమొరాండం అందచేశారు. అక్కడ లోగడ ఆడవారిని తీసివేసి మగవారిని వేయడం జరిగింది. అటువంటిది యిక ముందు జరుగకుండా చూడాలని కోరారు. అక్కడ స్త్రీలకు ప్రాధాన్యత యివ్వాలనీ, మాటిమాటికి ట్రాన్స్‌ఫర్ చేయకూడదని, భార్యాభర్తలను ఒకచోటనే వుంచాలని కోరుతున్నాను. ఆడ పిల్లలకు ఇంటర్‌మీడియట్ వరకు ఫీజ్ రద్దు చేశారు. దానిని డిగ్రీ వరకూ చేస్తే బాగుంటుంది. చాలాచోట్ల స్కూలు భవనాలు లేవు. అటువంటి చోట్ల స్కూలు భవనాలు కట్టించాలి. మధ్యాహ్న భోజన పథకం విషయంలో అక్కడే క్లాసు రూము, అక్కడ వంట సామాగ్రి, అక్కడే వంటలు, అక్కడే మెతుకులు చూడటానికి చాలా అసహ్యంగా వుంటున్నది. ఎన్నికల సందర్భంలో నేను పెద్దపల్లి వెళ్లినప్పుడు అక్కడ చూశాను. చెట్ల క్రింద చదువుకుంటున్నారు. నా నియోజకవర్గం సత్తెనపల్లిలో 70 గ్రామాలు వుంటే కేవలం 40 గ్రామాలలో ఎలిమెంటరీ స్కూల్స్‌కు భవనాలు వున్నాయి. 30 గ్రామాలలో లేవు. పశువుల శాలల ప్రక్కన పిల్లలు చదువుకునే దుస్థితి అక్కడ వుంది. వీటినన్నింటిని దృష్టిలో పెట్టుకుని గొడ్ల సావిళ్లలో చదువుకునే దురదృష్ట

పరమైన పరిస్థితిని తొలగించి స్కూలు భవనాలు కట్టించి, పై క్లాసులకు హైస్కూల్స్‌కు వెళ్ళే పరిస్థితి లేకుండా దగ్గర దగ్గరగా హైస్కూళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :- అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండు సందర్భంలో నా ముందు మాట్లాడిన సభ్యుల సూచనలతో, సభ హాలులో నేను పూర్తిగా ఏకీభవిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం వంటి పట్టణాలలో విద్యాబోధన ఎలా వున్నదీ, గ్రామీణ ప్రాంతాలలో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఏవిధమైన విద్యాబోధన వున్నదీ మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. గిరిజన శాసన సభ్యుడిగా గిరిజన ప్రాంతాలకు సంబంధించి నేను విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావలచుకున్నాను. గిరిజన ప్రాంతాలలోని ఎలిమెంటరి పాఠశాలలు చాలా లోపభూయిష్టంగా వున్నాయి. టీచర్స్ వుండటానికి వసతి లేక ఎక్కడో దూరంగా వుంటూ పాఠశాలలకు సరిగా రాక పోవడం వల్ల విద్య కుంటుపడుతున్నది. ఎలిమెంటరీ పాఠశాలలకు సంబంధించి సింగిల్ టీచర్ స్కూల్స్ ఎక్కువగా వున్నందు వల్ల ఆటీచర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎంతమంది విద్యార్థులు వున్నా ఒకే టీచర్ అని కాకుండా విద్యార్థి, టీచర్ నిష్పత్తి ప్రకారం టీచర్స్‌ను వేయాలని కోరుతున్నాను. చాలామంది టీచర్స్ పది, 12 సంవత్సరాలుగా ఒకే స్కూలులో పని చేస్తూవుండటం వల్ల వారు అనవసర విషయాలలో జోక్యం చేసుకొని, రాజకీయాలలో పాల్గొనడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపలేకుండా వున్నారు. గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు కాని వాటికి తగినన్ని నిధులు ఇవ్వటంలేదు. 100 బోర్డర్స్‌కు అవకాశం వున్నా 60 మంది కూడా వుండటం లేదు. అక్కడ వున్న ఫండ్స్ కూడా దుర్వినియోగం అవుతున్నాయి. అక్కడ అవసరమైనంత స్టాఫ్ లేక కేవలం ఒకరిద్దరు టీచర్స్‌తో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యా విధానం కుంటుపడుతున్నది.

కాబట్టి ఆశ్రమ స్కూల్స్‌లో గాని అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో గాని స్ట్రెంథ్ నుబట్టి తగినంత స్టాఫ్‌ను వేసి సరైన క్రమశిక్షణతో విద్యా బోధన చేస్తే తప్ప యిబ్బందులు తొలగవు. ఒక విషయం చెప్పాలి. ప్లేన్ ఏరియాస్‌కు సంబంధించి నంతవరకు చాలా మంది చైతన్యవంతులు, చదువుకున్నవారు, తెలివితేటలు గలవారు వుంటారు. అక్కడ కొన్ని లోపాలు వున్నప్పటికీ వారు చైతన్యవంతులు తెలివితేటలు గలవారు గాబట్టి తమ పిల్లలకు ప్రైవేటు పెట్టించి సరైన విధంగా చదివించుకో డానికి అవకాశం వుంటుంది. పల్లె గ్రామాల్లో, మారుమూల గిరిజన ప్రాంతాలలో అటువంటి అవకాశాలు లేవని వేరే చెప్పవలసిన అవసరం లేదు. ముఖ్యంగా పల్లె

గ్రామాల్లో ఎలిమెంటరీ స్కూల్స్ గురించి క్రమశిక్షణలో లోపాలు లేకుండా సక్రమంగా నడపగలిగితేతప్ప విద్యకు సరైన అవకాశం వుండదు. గిరిజనుల విద్యాభ్యాసం కొరకు ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. కాని ఆ డబ్బు వల్ల ఎంత మంది గిరిజనులు, బేక్‌వర్డుక్లాసు విద్యార్థులు వున్నత విద్యకు పోతున్నారనేది క్యాలిక్యులేషను వేసుకుంటే తెలుస్తుంది. మధ్యాహ్న భోజనం లాంటి కొన్ని స్కీములు పెట్టారు. ఉద్దేశాలు బాగానే వున్నవి, కాని వాటి అమలులో లోపాలు వున్నవి చాలా మంది మిత్రులు ఆ విషయంలో చెప్పిన వాటిలో నేను ఏకీభవిస్తున్నాను. అటువంటి లోపాలు లేకుండా సరిదిద్దవలసిన అవసరం బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా ఒక మాట చెప్పవలసి వుంది. రాష్ట్రములో వున్నటువంటి ఏజన్సీ ఏరియాస్ కంటే మా విశాఖ జిల్లాలో వున్న ఏజన్సీ ప్రత్యేకత ఏమంటే మా జిల్లా హెడ్‌క్వార్టర్సు విశాఖపట్నం, ఎవువైపు నుంచి ఏ గిరిజన ప్రాంతానికి చూసుకున్నా 150 కిలో మీటర్ల దూరములో వుంటుంది, 3500 నుండి 4000 అడుగుల ఎత్తున వున్న హిల్స్ ఏరియాస్ మా గిరిజన ప్రాంతాలు. మా ప్రాంతాల స్థితిగతులు ఎడ్యుకేషను మినిష్టరు గారికి బాగా తెలుసు. వారి కుటుంబ పేరు ప్రఖ్యాతులు అక్కడి ప్రజలందరికీ తెలుసు. గిరిజన ప్రాంతానికి సంబంధించిన మూడు గిరిజన తాలూకాలు పాడేరు, అరుకు, చింతపల్లి అనేవి వున్నవి. చింతపల్లిలో ఒక జూనియర్ కాలేజీ పెట్టడం జరిగింది. అయితే డొనేషను అనాలో ఏమి అనాలో తెలియదు గాని లక్షన్నర రెండు లక్షలు కడితేనే గాని వీలు కాదని చెప్పడం జరిగింది. ఆ విషయం మంత్రి గారి దృష్టికి కూడ తీసుకురావడం జరిగింది. మాకు వున్నటువంటి స్థితిగతులనుబట్టి కాలేజీకి లక్షన్నర రెండు లక్షలు కట్టాలంటే చాలా కష్టము. అందుకని దానికి సంబంధించి సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటునుండి గాని ఐ టి డి ఎ నుంచి గాని - విధాన ప్రకారం డబ్బు కట్టాలంటే - కట్టించి ఆ కాలేజి ఫంక్షను అయ్యేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. ఇది విచారకరమైనటువంటి విషయం. విశాఖపట్నము జిల్లాకు సంబంధించినంతవరకు పాడేరుకు ప్రాధాన్యత వుంది. అటువంటప్పుడు పాడేరులో వున్నటువంటి జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజి చేయవలసిన అవసరం వుంది. మూడు తాలూకాలకు సంబంధించి మూడు జూనియర్ కాలేజీలు, 7, 8 హైస్కూల్స్ వున్నవి. అందుకని గిరిజన ప్రాంతములో డిగ్రీ కాలేజీ పెట్టాలి. అన్ని అవకాశాలు వున్న పాడేరులో డిగ్రీ కాలేజి పెట్టడానికి సంబంధించిన ప్రపోజల్సు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో తెలియడం లేదు, అందుకు విచారిస్తున్నాను. తెలుగు దేశము పార్టీ అనుకున్నట్లుగా వారి అభ్యర్థి గాకుండా పాడేరులో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం దురదృష్టకరమేమోననిపిస్తున్నది. అటువంటి ఫీలింగు రావడం వల్ల యిటువంటి యిబ్బంది వస్తున్నదనిపిస్తున్నది. రెండు మూడు మాసాల క్రితం మినిష్టరుగారి ప్రచారం, వారి

తీరుతెన్నులు ప్రవర్తన చూస్తే ఆ ఫీలింగు వస్తున్నది. పాడేరుకు సంబంధించిన విషయమే కాదు. విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు మొత్తం సంబంధించిన విషయం. సుమారు మూడు లక్షల జనాభా వుంది. మూడు తాలూకాలకు సంబంధించిన విషయము. 8 పంచాయతీ సమితులకు సంబంధించిన విషయం. అటువంటి చోట డిగ్రీ కాలేజీ వుండడం అవసరమని మనవి చేస్తున్నాను. దానికి సంబంధించి గౌరవ మంత్రిగారు తగిన రిప్లయి యివ్వవలసిందిగా కోరుతున్నాను. పేదవారు, చదువు సంధ్యలు లేని నిరక్షరాస్యులు వుంటున్న ప్రాంతము. ఈ పరిస్థితులలో డిగ్రీ కాలేజీ పెడితే ప్రజలు ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. మరో దురదృష్టకరమైనటువంటి విషయం ఏమంటే, రెండు మూడు మాసాల క్రితము పాడేరు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మారడం జరిగింది. అక్కడ వున్నతనిని పనిష్మెంటు మీద ట్రాన్స్‌ఫర్ చేశారా లేకపోతే రిక్వెస్ట్ మీద చేశారా తెలియదు. పరీక్షల ముందు ప్రిన్సిపాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం ఆందోళనకరమైనటువంటి ఆశ్చర్యకరమైనటువంటి విషయం. దానిని పరిశీలించి పరీక్షల సమయములో పూర్చినట్లయితే వుండే యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యా మంత్రిగారు విద్యార్థులను ప్రోత్సహించే విధంగా చేస్తే బాగుంటుంది. ఈ లోపాన్ని సరిదిద్దవలసిన అవసరం వుంది. స్కూల్ బిల్డింగ్సు విషయం చెప్పాలంటే, ఎక్స్‌పెండిచరు అయితే అయిపోతున్నది, కానీ స్కూల్ బిల్డింగ్సు రావడంలేదు. టీచర్సుకు క్వార్టర్సు లేవు. ఈ విషయములో ఎక్కువ శ్రద్ధ తీసుకొని గిరిజన ప్రాంతాలలో మారుమూల రూరల్ ఏరియాస్‌లో వున్నటువంటి వారి విషయము ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని గ్రాంట్సు క్రింద వచ్చే అన్ని రకాల డబ్బును సద్వినియోగం అయ్యేట్లు చూచి తద్వారా గిరిజన విద్యార్థులు బాగుపడడానికి అవకాశం కల్పించాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P. ANANDA GAJAPATHI RAJU : Mr. Speaker, Sir, The debate has come to a conclusion and many Members gave their valuable suggestion. Some of the Members said that they were not pleased with what was going on. If there are any problems, they can always bring them to our notice.

The main feature is that the Budget has gone up to nearly Rs. 450 crores whereas the Plan budget is Rs. 900 and odd crores. I bring to your kind notice and the notice of the Hon'ble Members that this year, substantial amount of money is being spent on Education to increase facilities in Education. It is a subject where so many things will remain unfulfilled. It is not possible to specify also. There is an ideal and we

want to reach that ideal. Let me cover some of the points which the Hon'ble Members have raised.

In regard to 14 years Compulsory Primary Education, this year, we want to do some thing in regard to Primary and Secondary Education under School Education, because under College Education, a lot has been done. Definitely, we will try to see that some thing is done to make education more amenable in rural areas to the boys and girls who are aged 14 years.

This year we have made single teacher schools in to plural teacher schools. To that extent we have appointed 16. 000 and odd tea chers. The scheme is consolidated. It costs the Government a consi derable amount. We may, if the financial position permits the scheme will be continued in 1984-85 also to relieve pressure in teaching. The demands of the P. T. T. teachers will be considerd. The Mid Day Meal programme, I want to refer to one point mentioned by the Members. There are lot of problems in the mid day meal programme and lot of things had to be rectified. The whole scheme has to be reviewed. In Andhra Pradesh the programme is included in the education deparment, but where as in Tamil Nadu they have included it in the Health Department. They call it nutritions meal programme and therefore the Health Department is asked to take up. Here we call it mid day meal scheme which is included in education department. Definitely at some point of time there is a chance or possibility of the Government of India taking up the mid-day meal scheme now in operation in Andhra Pradesh. If that was done, we would be able to utilise our resources for other purposes. We will review the position. Regarding vocationalisation of courses there is a programme this year. Moneys have been kept aside to vacationalise education. In this connection certain courses like B. Pharmacy, Fisheries, Rural Development etc. Have been started last year, before this Government came into existence. These course have not been thought of. They have been done on an adhoc basis without much planning and preparation. We want to bring vocationalisation in stages so that we will be able rectify the mistakes as and when they occur and see that the future of the students is safeguarded. Therefore, we want to do it in a systematic manner and that is why we are spending considerable amounts in this direction. This year for primery and secondary education relating to the provision of school buildings we are giving Rs. 7.18 crores for

the school buildings in the primary sector and Rs. 2 crores for school buildings in the secondary education. Mr. Venkaiah Naidu said that teaching is going on under the trees. Let him pass on the paper to me. We will set right the position. This position has been there for a number of years. We can make an attempt in that direction. Some Members mentioned when tutions were abolished why they are still going on. This some-things which we have to examine. We have to steps. We have no objection in institutionalising tutions so that it would be within the reach of all students.

SRI M. VENKAIAH NAIDU : That means, you have already decided to institutionalise the tutions.

SRI P, ANANDA GAJAPATHI RAJU : We are consider-ing institutionalise tutions with a view to bring it to the reach of the common man. It is an added advantage.

Regarding T. T. Is certain problems have arisen. I would like to mention that donations are being collected. It has been brought to our notice. The Private T.T.Is have gone to the High Court and brought stay order. Therefore the Government should not interfere. We are taking steps to see that stay is vacated and some kind of regulation is brought out in start-ing teacher training institutes.

Another important point is regarding proliferation of Universities. Some said that too many universities are started. I tend to disagree with this, because when the State Govern-ment started Women's University in Tirupathi, it was started with a very specific purpose. They cannot visualise an Uni-versity in the normal sence of the term or in the conventional sence of the term. There is nothing wrong in having more Universities for the development of education. Regarding mat-ching grants to Universities, we will see that these matching grants are released to the extent possible.

శ్రీ మహమ్మద్ కాజా అబూ సయ్యద్ :- మంత్రిగారు తిరుపతి మహిళా యూనివర్శిటీ గురించి చెప్పినారు. ఉరుదు యూనివర్శిటీ గురించి చెప్పలేదు.

SRI P. ANANDA GAJAPATHI RAJU : I was referring to the problem of universities in general. The Member was asking about Urdu University. We can consider that if he brings that proposal to the Government.

Regarding employment creation potential, I also agree to some extent that education must create employment potention ; but there is a classical education, there is other type of education and students who benefit from the system should also be in a position to start self-employment scheme, because, self-employment to a great extent will solve un employment problem.

Regarding text books, many Members said that they were supplied in time this year. We will see that the lacuna that was there las time will be set right. The whole thing is under review. We release grants towards various organisations.

There were certain complaints about collection of capitation fee and all that. Definitely we will try to find out a way to see such occurrences are not there in feature. This house has passed a legislation in the matter. Various invididual matters are raised. I know this house has been sitting from a long time. I don't like to go into each and every individual matter. Whatever has been raised, it will be taken note of. We are giving great importance to education. The very fact that the budget has been increased to Rs. 450 crores, which is a substantial amount, is an indication that the Government is serious about implementing various scheme and raise the standard of education. All the problems cannot be solved in one year. We have made a beginnig to see that something is done to set right education and see that the standards are maintained.

శ్రీ టి. చిట్టినాయుడు :- పాడేరులో కాలేజీ ఏర్పాటు చేయవలెనని నేను అడిగాను. దానికి సమాధానము రాలేదు.

SRI P. ANANDA GAJAPATHI RAJU : Regarding model residential polytechnic, it was proposed at Paderu ; but the Member said that he wants college to be established there. Definitely, we will also consider that if he brings details and hands it over to us.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- రాజమండ్రిలో పురాతన గ్రంథాలయాన్ని రీజినల్ లైబ్రరీగా మార్చడం జరిగింది. అక్కడ వెయ్యి వ్రాత ప్రతులు, తాల పత్రి గ్రంథాలు 200 సంవత్సరాలనాటివి వున్నాయి. ఆ భవనము కూలిపోయింది, అందువల్ల దాన్ని తాత్కాలికంగా యింకో భవనములోకి మార్చడం జరిగింది. తక్షణమే కొత్త భవనాన్ని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకొంటారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : I consider this.

శ్రీ ఎస్. ప్రకాష్ జైన్ :- అల్పసంఖ్యాక సేవ వారికి గత సంవత్సరము కన్నడము, మరాటి టెక్స్టు బుక్స్ రాలేదని ప్రశ్న వేస్తే, పోయిన సంవత్సరము రాలేదు. ఈ సంవత్సరము కూడా రాలేదు. చాలా మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా, ఆదోనిలో మేము వుమెన్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు గురించి అడిగాము. అది ఏ స్టేజిలో వుంది ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : We are seized of the matter, about text books, about college and we will definitely try to do.

శ్రీ టి. సీతారాం :- రూరల్ డెవలప్‌మెంట్ సబ్జెక్టును ఇంట్రడ్యూస్ చేశారు. అది కంప్లీటు చేసిన విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ దొరకడం లేదు. ప్రొవిజన్ లేదు. రూరల్ డెవలప్‌మెంట్ సబ్జెక్టు కోసము ఎందుకు లెక్చరర్లు వున్నారు ? ఎందుకు యింత ఎస్టాబ్లిష్‌మెంట్ వుంది ? వారి ఎంప్లాయిమెంట్ కోసము ప్రభుత్వము ఎందుకు ఆలోచన చేయడంలేదు ? దాన్ని రెక్టిఫయి చేయడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తుందా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : This Rural Development course from my understanding, was started before our Government came in. These vocational courses started earlier only on an adhoc basis. Therefore we do realise limitations and we will try to do our level best in the matter.

కుమారి టి. వెంకటరత్నం :- డైరెక్టరు, హైయ్యర్ ఎడ్యుకేషన్ నుండి వచ్చిన జి. ఒ. ను నేను చూచాను. ఎం. ఎ. లో రూరల్ డెవలప్‌మెంట్ చదివిన వారికి బి. ఎ. లో రూరల్ డెవలప్‌మెంట్ బోధ చేయటానికి అర్హులు గాని, ఎకనామిక్స్ బోధించేదానికి అర్హులు కారని అందులో క్లియర్‌గా మెన్షన్ చేశారు. ప్రభుత్వము వారు బి.ఎ. డిగ్రీ స్థాయిలో రూరల్ డెవలప్‌మెంట్ ప్రవేశపెడితేతప్ప, వారికి ఉద్యోగము దొరకదు. కనుక డిగ్రీ స్థాయిలో రూరల్ డెవలప్‌మెంట్ సబ్జెక్టు లేకుండా, వారు రూరల్ డెవలప్‌మెంట్ చెప్పడానికి ఏవిధంగా అర్హులని ప్రభుత్వము జి.ఒ. ఇచ్చిందో ఆలోచిస్తారా ? లేకపోతే డిగ్రీ స్థాయిలో ఎకనామిక్స్ బోధించడానికి, ఎం.ఎ. రూరల్ డెవలప్‌మెంట్ చదివిన వారిని అర్హులని మరల ఒక జి.ఒ. ఇష్యూ చేస్తారా ? ఇంకొక విషయం, ఫార్మసీ చదువుకొన్న విద్యార్థులకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ వుంటేతప్ప, మెడికల్ షాప్స్ పెట్టుకోదానికి వీలులేదన్నారు. వారికి మరొక ఉపాధి సౌకర్యము లేదు. మంత్రి గారిని కలిసినపుడు, దీనిని టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి గారు చూడాలి అని అన్నట్లుగా తెలిసింది. విద్యార్థులు యిటీవల ముఖ్యమంత్రిగారికి శ్రీకాకుళం జిల్లా వచ్చినపుడు మెమొరాండమును కూడా యిచ్చారు. మంత్రి గారిని

కూడా కలిగారు. కాబట్టి వారికి ఆ సౌకర్యము కల్గించే విధంగా తప్పనిసరిగా ప్రయత్నము చేస్తారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : We will consider

కుమారి టి. వెంకటరత్నం :- వూరికే కన్సిడర్ అంటే ఎట్లా, అధ్యక్షా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU · 'Consider' is a kind of assurance also. When I said 'consider', it becomes an assurance. I have to think about it and do something.

శ్రీ ఎం. కిషన్ రావు :- తెలంగాణాలో గత సంవత్సరములో డిగ్రీ కాలేజీలు జూనియర్ కాలేజీలు తక్కువగా మంజూరు చేయడం జరిగింది. అది వాస్తవమే. గౌరవ సభ్యులు సంజయ విచార్ మంచ్ సభ్యులు కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇది వెనకబడిన ప్రాంతము. తెలంగాణా ప్రాంతములో ఎక్కువగా డిగ్రీ, జూనియర్ కాలేజీలు మంజూరు చేసే ప్రపోజల్ వుందా ? లేకపోతే ప్రతిపాదిస్తారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : There is a proposal before us to consider some kind of equalisation, to see that there is no regional imbalance in the starting of colleges. We will definitely consider the allotments made to polytechnic

శ్రీ బి. గోపాల్ :- ఇటీవల స్పెషల్ టీచర్ పోస్టులు రు. 390 లు ఫిక్స్డ జీతం క్రింద ప్రొవైడ్ చేశారు. దానిలో ట్రెయినింగ్ అయిన వారికి టెస్ట్‌లో పాస్ కాలేదని డిస్ట్రిక్టు సెలెక్టు కమిటీలో రెజెక్టు చేశారు. వారు 1-2 సంవత్సరాలు ట్రెయినింగ్ అయినటువంటి వారు. అందువల్ల చిత్తూరు జిల్లాలో 90 మంది రెజెక్టు చేయబడ్డారు. దానిమీద డి.డి.ఒ. గారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు ఒక డి. ఓ. లెటరు వ్రాశారు. కడప జిల్లాలో మూకుమ్మడిగా ఇంటర్వ్యూ బహిష్కరిస్తే. వాళ్లను కన్సిడర్ చేశారని అన్నారు. రెండవది, సెలెక్టెడ్ టీచర్స్‌గా 3-4 నెలలు తాత్కాలికంగా ఇచ్చారు. చిత్తూరు జిల్లాకు 1600 వరకు కోటా వుంది. ఆ కోటా పూర్తి చేయనట్లు మీ దృష్టికి వచ్చిందా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU: At that time all people were called for examination. We could have said that only qualified people should be sent. Instead of that both qualified and unqualified people came for the examination. Once you sit for the examination then all the people are equal. You cannot discriminate on the ground that they have not passed the examination. All have been called for the examination. Those who have passed the examination are absorbed and those who did not pass were not absorbed. There was an anamoly but we could not set it right because of the problem.

శ్రీ బి. గోపాల్ :- సెలెక్టెడ్ కాండిడేట్స్‌ని లిస్ట్‌లో కూడా వేశారు. కాని వారిని ఉద్యోగాల్లోకి ఎందుకు తీసుకోలేదు ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : If he comes with details we will examine.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాదు) :- 1983వ సంవత్సరములో కరవు ప్రాంతాలుగా డిక్లేర్ అయినపోటి విద్యార్థులకు ఫీజు కన్సెషన్ యిస్తామని అన్నారు. అది అమలు జరగలేదు. దానిని గురించి తెలియజేయాలని కోరుతున్నాను. వెనకబడిన ప్రాంతాలలో పాఠశాల భవనాలకు శ్రమదానం చేయమని ప్రజలను అడగడం జరిగింది. కాని వాళ్లు గాని, పంచాయితీలు గాని కట్టే పరిస్థితిలో లేరు. అందువల్ల ప్రభుత్వము స్వయంగా భవనాలు నిర్మించే ఏర్పాట్లు చేస్తారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : We will examine.

శ్రీ డి. సత్యనారాయణ :- నిజామాబాదు జిల్లాలో పి. జి. సెంటర్ భవనము నిర్మాణానికి గాను రు. 32 లక్షలు ఎస్టిమేట్స్ వేశారు. దానిలో రు. 15 లక్షలు డిపాజిట్ చేశాము. నాలుగు సంవత్సరాలయింది. ఇంతవరకు భవన నిర్మాణం గురించి ఎటువంటి చర్య తీసుకొన్నట్లు లేదు. ఈ సంవత్సరమైనా ప్రభుత్వము చేపట్టుతుందా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : I will find out.

శ్రీ కె. వెంకటరత్నం (చింతలపల్లి) : నేను చింతలపల్లిలో జూనియర్ కాలేజీ గురించి విద్యా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని- అందరినీ కూడా అడిగాను. మాది ట్రైబల్ ఏరియా కాబట్టి మాకు డబ్బులేదు. కాని జూనియర్ కాలేజీ స్థాపనకు 2 లక్షల రూపాయలు డిపాజిటు కట్టమంటున్నారు. సోషల్ వెల్‌ఫేర్ ఫండ్సు నుంచైనా, ట్రైబల్ వెల్‌ఫేర్ ఫండ్సునుంచైనా యీ 2 లక్షల రూపాయలను డబ్బు డైవర్టు చేసి యీ జూనియర్ కాలేజీ చింతలపల్లిలో శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

SRI P. ANANDA GAJAPATHI RAJU:- Sir, we will definitely give consideration for the girijan areas.

శ్రీ బి. హెచ్. భూపతిరావు : గత సంవత్సరం 42 జూనియర్ కాలేజీలు ఎక్కడయితే యీ కాలేజీలు లేవో ఆ ప్రాంతాల ప్రతినిధులను టెలిగ్రాముల ద్వారా పిలిపించి ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు సమావేశము ఏర్పాటు చేసారు. దాని ప్రకారంగా మేము పిండిపోరు, ఖమ్మం జిల్లాలో జూనియర్ కాలేజీ కొరకు 50 వేల రూపాయలు కట్టాము. ఇప్పటికి 14 మాసాలు అయినా ఆ కాలేజీ యివ్వకుండా మేము లెటర్ వ్రాస్తే దానికి సమాధానంగా దీనికి సంబంధించిన డిపార్టుమెంటుకు ఆ లెటరు పంపినట్లు మాత్రమే సమాధానం వచ్చింది. రెండవది అంగాడీ స్కూల్సు ఏర్పాటు

చేయడానికి ఖమ్మం జిల్లాలో 36 గ్రామాలు వుండగా కనీసం 4 స్కూల్సు యివ్వండి పంచాయతీ సమితి ద్వారా అందులో టీచర్సుకు జీతాలు యిచ్చుకుంటాము అని అంటే దానికి లెటరు వ్రాస్తే కూడా సంబంధిత డిపార్టుమెంటుకు పంపినట్లు సమాధానం యిచ్చారు. అసలు యీ కాలేజీలు, స్కూల్సు యివ్వడానికి ప్రభుత్వానికి అవకాశం వుందా ? లేదా ? లేకపోతే గవర్నమెంటు చెబితే మేము గ్రామాలకు పోయినపుడు స్కూల్సు, కాలేజీలు రావని చెప్పుకుంటాము. అట్లాగే ఖమ్మంలో నయాబజార్ ప్రాంతంలో వున్న కాలేజీలో 4,000 మంది దాకా పిల్లలు వుండి చాలా ఇరుకుగా వున్న పరిస్థితులలో ఆ కాలేజీని వేరేచోటికి షిఫ్ట్ చేయడానికి పర్మిషన్ యివ్వమంటే యిప్పటికి 14 నెలలు అయినా ముఖ్యమంత్రిగారికి, విద్యాశాఖ మంత్రిగారికి డి. ఓ. లెటర్సు వ్రాసినా, సంబంధిత అధికారులకు వ్రాసినా ఏమి పని జరగలేదు. మేము మా నియోజకవర్గాలలోనికి వెళ్లినపుడు ప్రజలకు ఏమి జవాబు చెప్పుకోవాలి ? మేము ఏమి సమాధానం చెప్పాలో మంత్రిగారు మాకు వివరంగా చెబితే మేము మా ప్రజలకు మంత్రిగారు ఆ విధంగా చెప్పారని చెప్పుకుంటాము.

శ్రీ పి. ఆనందగజపతిరాజు : ఆ డిటైల్స్ నాకు పాస్ ఆన్ చేయండి,

శ్రీ బి. హెచ్. భూపతిరావు : ఆ డిటైల్స్ మంత్రిగారివద్దనే వున్నాయి.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు కన్సిడర్ చేస్తామంటున్నారుకదా ?

శ్రీ బి. హెచ్. భూపతిరావు : మేము అడిగిన స్కూల్సు, కాలేజీలు శాంక్షన్ కావని మంత్రిగారు చెబితే ఆ విధంగా మా ప్రజలకు చెప్పుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : కాలేజీలు రావని నేను చెప్పను అని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఏ పొలిటీషియన్ అయినా ఏ విషయం మీదనైనా నో అని సమాధానం యిస్తారా ? తరువాత మామూలుగా బడ్జటు డిమాండుమీద చర్చ జరిగినపుడు ప్రతి సభ్యునికి వారు లేవనెత్తిన విషయాలమీద మంత్రిగారు సమాధానం చెప్పాలి. కాని మంత్రులు పైపైన సమాధానాలు చెబుతున్నారు. కనీసం మంత్రిగారు సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకొని వాటిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారనేది తరువాత అయినా సభ్యులకు వ్రాస్తే బాగుంటుంది. ఇపుడు సభ్యులు అడిగిన వాటికి సమాధానం రానందువల్ల సభ్యులు క్లారిఫికేషన్స్ అడుగుతున్నారు. ఇదివరకు రాజారామ్‌గారు ఫైనాన్స్ మినిష్టరుగా వున్నపుడు సభ్యులు అడిగిన వాటికి ఇస్యూవైజ్‌గా సమాధానం "మేము యీ యాక్షన్ యీ విధంగా తీసుకున్నామని" వ్రాసే సాంప్రదాయం ఏర్పరిచారు. తరువాత 1981-82 సంవత్సరంలో డ్రాట్ క్రింద డిక్లేర్

చేసి సెకెండ్ టెరమ్, థర్డ్ టెరమ్ ఫీజులు ఎగ్జమ్షన్ యిచ్చినవి పిల్లలు అప్పుడు కడితే యిప్పటివరకు ఆ ఫీజు రీఎంబర్స్ కాలేదు. దాని విషయంలో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు. తరువాత యీ యూనివర్సిటీలలో ఎలక్షన్స్ డెమొక్రటిక్ ప్రిన్సిపల్స్ ప్రకారం చేస్తామని మంత్రిగారు చెప్పలేదు. అన్నింటికన్నా ముఖ్యంగా ఎందుకు ఇంటర్‌ఫియర్ అయినారంటే

to get an assurance from him about the opening of some new elementary schools this year. He was talking that Rs. 7.5 crores were given, but this is for buildings and not for primary education. Not for opening new schools. Will the Minister assure this House that there would be some new schools opened in the coming academic year.

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, regarding the point of opening new schools, first of all let us try to consolidate all the schools as to what schools are there and buildings to those schools etc , Definitely, we will examine the possibility of starting new schools When we start new schools, we have to create posts of teachers and provide facilities and all that. We will definitely and favourably examine the matter.

Regarding the other points raised by the Hon'ble Members regarding replies, that whenever they raised the issues - we should be able to replyt hem, — I am saying that I wanat further details and whatever the details they have said, we have written down and by the department also. Definitely we will find out those issues and take action but we will also request the Hon'ble Members to come forward with further details, so that it will facilitate to take action and process.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ జూనియర్ కాలేజీలు ఓపెన్ చేయడం విషయంలో ఎక్కడయితే కంట్రిబ్యూషన్ కట్టే పరిస్థితి ఉందో అక్కడ యిస్తున్నారు. కాని స్టేట్‌వైడ్‌గా సర్వేచేసి కొన్ని తాలూకాలలోని సరౌండింగు ఏరియాలలో జూనియర్ కాలేజీలు లేనిచోట ఓపెన్ చేయాలి, కొన్ని బాక్‌వర్డు ఏరియాలు ఉన్నాయి. అటువంటి వాటిని సర్వే చేయించి ప్రతి తాలూకాలోనూ జూనియర్ కాలేజీ ఉండేటట్లు చూడాలి. తరువాత మన రాష్ట్రంలోని యూనివర్శిటీలకు యీ మధ్య గ్రాంట్సు రాలేదు. మాచింగ్ గ్రాంట్సు లేనందువల్ల యు జి.సి. వారు వారి గ్రాంట్సు యివ్వడంలేదు. అట్లాగే యూనివర్శిటీలలో ఎస్.సి. లకు, ఎస్.టి. లకు, బి.సి. లకు రిజర్వేషన్స్ చేయడంలో మొత్తంగా 14 పర్సెంటు లేక 7 పర్సెంటో యివ్వడం జరుగుతోంది కాని కాటగిరీ వైజ్‌గా ఒక్కొక్క కాటగిరీకి సపరేట్‌గా పోస్టులు చూపిస్తూ యీ రిజర్వేషన్స్

రూలు 14 పెర్సంటు చొప్పున యింప్లిమెంటేషన్ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ మహమ్మద్ రజబాలి :- నేను కొన్ని విషయాలు యిక్కడ హవుస్‌లో రైజ్ చేసాను. ఈ రాష్ట్రంలో 400 కోట్ల రూపాయలు మంజూరు చేసే యీ పెద్ద పద్దు మీద యింత డబ్బు యిచ్చిన తరువాత టీచర్సు కొరత విషయంలో నాకు ఆన్సర్ రాలేదు. ఇపుడు యీ 16,000 మంది టీచర్సును వేసుకున్నారు కాని ఫిబ్రవరి ఎండింగుతో వారి పని పూర్తి అయిపోతుంది. వారిని హాలిడేస్‌లో కూడా కంటిన్యూ చేస్తారా ? వారిని పెర్మనెంటు చేస్తారా ? తరువాత తెలంగాణా ప్రాంతంలో ట్రైబల్ ఏరియాస్‌లో యీ పబ్లిక్ డొనేషన్స్ యిచ్చి స్కూల్సు, కాలేజీలు ఏర్పాటు చేయడం విషయంలో ప్రీవియస్ గవర్నమెంటు కొన్ని వాగ్దానాలు చేసారు. ఇపుడు యీ గవర్నమెంటు కూడా ఆ హామీల విషయం ఏమి ఆలోచిస్తున్నది ? తరువాత ఉరుదూ లాంగ్వేజి పెంపుదల కోసం కేవలం మహమ్మదీయులు ఉన్నచోట స్కూల్సు పెట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఉరుదూ యూనివర్సిటీ పెట్టడానికి ఏమి ఆలోచన చేస్తున్నారు ?

2-00 P. m. شری خواجه ابو سعید - جناب اسپیکر صاحب یہ جو ٹیچرس ٹریننگ ہوئی اس وقت جتنے لوگوں نے امتحان میں شرکت کی وہ ٹھیک ہے بعض لوگ بیمار ہوگئے اور بعض لوگ کسی وجہہ سے ٹیچرس ٹریننگ امتحان میں شریک نہیں ہوسکے گورنمنٹ نے انکے تعلق سے کیا سوچا ہے۔

బార్కాస్ మరియు మొగల్‌పురాలలో స్కూలు బిల్డింగ్స్ కోసం డబ్బును శాంక్షన్ చేశారు. కానీ నిర్మాణం మాత్రం మొదలు కాలేదు. ఈ విషయంలో ఏమి చర్య తీసుకుంటారు?

بارکس اور اردو یونیورسٹی کے تعلق سے آپ نے جو باتیں بتائی ہیں لیکن میں چاہتا تھا کہ آپ اگر واضح طور پر بتائیں تو آپکی مہربانی ہوگی -

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- అధ్యక్షా- మూడు నాలుగు ప్రశ్నలకు ఒక సారి మంత్రి గారు సమాధానం చెప్పడం ఎట్లా ?

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, రు. 400 కోట్లు ఖర్చు పెడుతున్న దశలో ఎలిమెంటరీ స్కూల్స్ ఓపెన్ చేయకుండా నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు దయచేసి వచ్చే ఆర్థిక సంవత్సరంలో అయినా ప్రతి సమితిలో అత్యవసరం అనుకున్న చోట్ల వీటిని శాంక్షన్ చేయాలి. ముఖ్యంగా లంబాడీ తండాలు నివశించే చోట చేయండి

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- అధ్యక్షా, మేము మా క్లారిఫికేషన్స్‌ను విద్‌డ్రా చేసుకుంటాము. మంత్రిగారు అష్టావధానం చేస్తారా? ఈ ఎక్సర్‌సైజు మాకు అక్కర లేదు. ఈ పద్ధతి సరైనది కాదు. మమ్మలిని క్లారిఫికేషన్స్ అడగ వద్దంటే మానేస్తాము.

శ్రీ పి. ఆనంద గజపతి రాజు :- ప్రతి దానికి వేరుగా జవాబు చెబుతాను.

Sir, they have raised about 10 to 12 points and I will just clarify. I will reply all those points now. The first point was — will any consideration be given for starting colleges in Backward areas? This matter has come in the Legislative Council and here also. I mentioned that Backward areas, educationally backward areas will be identified and there is an exercise going on and we are trying to do and somthing will be done during 1984-85.

Regarding block grants to Universities, definitely we will see to the extent posible to give financial assistance, and we will release the block grants.

Regarding reservations for S. Ts. S. Cs., and B. Cs., it will definitely be given this year to them, because the Engineering Colleges have been brought under Grant-in-aid. Because now they are depending on the Government money, definitely whatever reservations are there in the Government Colleges, will also be implemented in the private Engineering Colleges.

Regarding teacher's appointment, definitely 16000 teachers we have appointed this year plus we have filled up 10,000 vacancies. If there is any scheme like that, we will try to have such scheme for 1984-85.

Regarding donation system, for upgrading the schools of 7th 8th 9th and 10th classes - the system till now what is happening is that the Z.Ps., are giving a gurantee where the party cannot pay the money. We will definitely see and will definitely do something in the matter, keeping in view the backwardness of the areas.

About Urdu Language University, this Government is seized of the matter and we will consider the matter. About Mugalpura schools and the other Urdu Schools, we will definitely find out as to what extent we can release further money to see that the school buildings are constructed.

Regarding elementary schools, as I have already read, the amount of Rs. 7.00 crores has been released for primary education and Rs. 2 crores for secondary schools, definitely, with this

money, we will see that facilities are created here. Still, we will see, if possible to increase the number of elementary schools.

శ్రీ పి. రామస్వామి :- అధ్యక్షా, జంట నగరాలలో ఎన్నో స్కూలు భవనాలు పడిపోయే స్థితిలో వున్నాయి. అక్కడున్న విద్యార్థులను వేరే భవనాలకు తరలించి, రెండు, మూడు షిఫ్టులలో పెట్టి బాధ పెడుతున్నారు. ప్రభుత్వ భవనాలున్నా కూడా వాటిని సరిగ్గా వుపయోగించడం లేదు. ఈ డైలాపిడేటెడ్ కండిషన్‌లో గల భవనాల విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? ఏమి చర్య తీసుకుంటారు ? 16,000 మంది టీచర్లను అప్పాయింట్ చేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. జంట నగరాలలో సైన్సు, మేధమెటిక్స్ టీచర్ల కొరత వుంది. టీచర్లు దొరకడం లేదా ? లేక అప్పాయింట్ చేసే ఆలోచన లేదా ? ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది. ఈ సబ్జెక్టులలో విద్యార్థులకు అవగాహన లేకపోతే ముందు ఎని ధృతులో కష్టం. ఇన్ని లోపాలున్నా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఏదో సాధించిందంటే నేను ఒప్పుకోలేను. మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, relating to the school buildings in twin cities there is a particular problem. Most of these buildings are private buildings. When they are private buildings, they cannot be repaired. Because the private owners are not interested in getting these buildings repaired. Because they want that the schools are vacated from there. It has been brought to our notice that these schools buildings are not in good shape. So, definitely we have to think in terms of constructing new buildings. Sir, defintely, after this Assembly Session is over, somewhere in April or so, I will make it convenient to go round and have a look and see as to what steps have to be taken. We will see what we can do about it.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- హైస్కూల్సులో 8, 9 తరగతులకు పరీక్షలు లేవు. 7 వ తరగతికి తరువాత 10 వ తరగతికే పరీక్షలు. దీనివల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నవన్న అభిప్రాయం వుంది. కనుక 8, 9 తరగతులకు కూడ పరీక్షలు పెట్టి డిటెన్షన్ పద్ధతిని ప్రవేశపెట్టే ఆలోచన వుందా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, it is a policy matter and that has to be decided.

MR. SPEAKER : Now let us take up cut motions from serial No. 41 to 71 pertaining to Education Demand No : XX.

Mr. Speaker :- The Question is :

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

1979-80 లో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా యూనివర్శిటీ వారు జాబ్ ఓరియంటెడ్ డిగ్రీ కోర్సుగా బి. యస్. సి. (ఫిషరీస్) కోర్సు ప్రవేశపెట్టి అందు ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగ నియామకములో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆ డిగ్రీని గుర్తించనందునను, ఇతర యూనివర్శిటీలలో యం. యస్. సి. (ఫిషరీస్) కోర్సులో చేరుటకు యితర యూనివర్శిటీలు యీ డిగ్రీను గుర్తించునట్లు చేయుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

రామారెడ్డి ప్రభుత్వ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హామీలు ముఖ్యమంత్రి యిచ్చినప్పటికి దాని విషయంలో విద్యార్థులు, నిరాహారదీక్షలు, సమ్మెలు చేస్తున్నా ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

ఉర్దుభాషాభివృద్ధికి తగిన నిధులు కేటాయించి అల్పసంఖ్యాకులైన ప్రజల కిచ్చిన వాగ్దానానికి న్యాయం కలిగించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

పెరిగిన ధరలకనుగుణ్యముగా స్కాలర్‌షిప్ మొత్తాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు చేసిన విద్యార్థులపై అరెస్టులు, లాఠీచార్జీలు జరిపిన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

ఉన్నత విద్యకు ప్రాధాన్యమిచ్చి, ప్రాథమిక విద్యను అలక్ష్యం చేస్తూ, నిరక్షరాస్యతను పెంచి ప్రభుత్వ ఆలోచనకు నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

ప్రతి గ్రామంలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించుటకై యోచించని. ప్రభుత్వ ఆలోచనకు నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

విద్యార్థులను, అధ్యాపకులను మోసంచేసి డబ్బులు వసూలు చేసి రాజేపేట సల్లగొండ గీతా విజ్ఞాన మండలి నడుపుచున్న పాఠశాలల అక్రమాన్ని విచారించి కూడా స్వాధీనం చేసుకోకుండా సంవత్సరాల తరబడి జాప్యం చేస్తున్నదానికి.

To reduce the allotment of Rs 451, 60, 55, 000/-
for Education by Rs 100/-

సంఖ్యకు తగినంతమంది అధ్యాపకులు లేకుండా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు నడిపి విద్యార్థుల చదువుకు ఆటంకం కల్గించి ప్రయివేటు పాఠశాలలను ప్రోత్సహిస్తున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs 100/-

వయోజన విద్యపై తగినంత కేంద్రీకరించి నిరక్షరాస్యతను నిర్మూలించని విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs 451,60,55,000/-
for Education by Rs. 100/-

సిద్ధిపేట, కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.యస్.సి ఫిషరీస్ కోర్సును ఉస్మానియా యూనివర్సిటీవారు జాబ్ ఓరియంటెడ్ డిగ్రీ కొర్సు పథకంగా 1978-79లో ఏర్పాటుచేసినా అందు డిగ్రీ పొందినవారికి సర్వీస్ కమీషనువారు ఉద్యోగాలు యిచ్చుటలో గుర్తించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

కాపిటేషషన్ ఫీజు రద్దు చేశాం అని చెప్పుతూ, టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్లు నడువుకొనడానికి భారీఎత్తున అనుమతి యిచ్చినందుకు, యాజమాన్యం వేలాది రూపాయలు విద్యార్థుల నుండి సీట్ల కొరకు వసూలు చేసుకున్నా అరికట్టలేక పోయినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

ఖాలీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో అర్హత ప్రకారం జీతం యివ్వకుండా ప్రవేటు ఎస్టేటులలో మాదిరి కన్సాలిడేటేడ్ జీతం పద్ధతిలో ఉద్యోగాలు యిచ్చి విద్యారంగాన్నే అవమానపరచినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For discriminating Children in Aided Schools from the benefits mid-day meal in Prakasam Dist.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For the misuse of car APA. 6768 and TMC. 1446 by the Vice Chancellor of Sri Krishnadevaraya University, Anantapur and for selling the Car APA. 6768 to the lowest tenderer instead of highest offer there by causing loss to the University.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For indiscriminate selection of untrained Teacher Candidates when trained qualified persons are available and who got high marks in written test and disqualified than in oral tests by the selection comprising purely political people by fixing 10 qualifying marks especially in Prakasam District.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For not sanctioning aid due to the Bramaramba Aided Upper Primary School, Cumbum Prakasam District for year 1983-84.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For not implementing the promises which the Telugu Desam Party has given to the people at the time of election to take over all technical institutions managed by private persons.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

కాకతీయ. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర, శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయాలకు 1982-83-84 సంవత్సరాల బ్లాక్ గ్రాంట్స్, మ్యాచింగ్ గ్రాంట్స్, రూ. 3 కోట్లవరకు బకాయి పడి వీటి అభివృద్ధి ప్రక్కకు పెట్టి కొత్త విశ్వవిద్యాలయాల స్థాపనకు పూనడం విజ్ఞానం లేని ప్రభుత్వ విద్యా విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

వేలు లక్షలు డబ్బు కుమ్మరించి కొనగలిగిన వాళ్లకే సాంకేతిక కళాశాలల్లో సీట్లు దొరుకు చున్నాయి. విద్యకూడా లాభసాటి అయిన అమ్మకపు సరకుగా మారింది అని విమర్శించిన తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ ఇంజనీరింగు కళాశాలలను స్వాధీన పరచుకొనుటలో విఫలమైనందుకు

To reduce the allotment of Rs 451,60,55,000/-
for Education by Rs. 100/-

తెలుగుదేశం అధికారంలోకి వస్తే బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టాలని సంకల్పించింది. ఇందిరాకాంగ్రెస్ ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం బడిపిల్లలకు బలవంతపు బ్రాహ్మణార్థం అయిందన్న తెలుగుదేశం అధికారంలోకివచ్చి సక్రమమైన పద్ధతిలో తీర్చిదిద్ది విజయవంతం చేయలేక, పాలు, రొట్టె పథకం చేపట్టి దానిని నిర్వహించలేక బడిపిల్లలలో ఆర్థిక వ్యత్యాసాలు సృష్టించి బలహీనవర్గాలవారికే అని అదికూడా నిర్వహించలేక రద్దుచేసే స్థితిలో వున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For not giving grant in aid to various private institutions though five year stipulated time is over.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/:

For not sanctioning a teacher's Training Institute and B Ed Training College at Ongole Prakasam District. either by the Government or allowing Private Management to start.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

For not taking over by the Government of S. V. Arts and Science College, Giddalur even though the education Minister assured on the floor of the house in year 1982-83 that many irregularities are brought to the notice of the Government.

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

మిడ్ డే మీల్స్ పథకాన్ని సక్రమంగా అమలు జరపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

ప్రైవేటు కాలేజీలలో కాపిటేషన్ ఫీజు పూర్తిగా రద్దు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

మధ్యాహ్న భోజన పథకము క్రింద యిచ్చిన వస్తువులను పిల్లలకు పెట్టకుండా వుండి. స్థానిక ప్రజలు కంప్లయింట్ చేసినా పోలీసు కంప్లయింట్ ఇచ్చినా చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

పాఠశాలలయందు సరియైన నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యొక్క స్టేడియంకు హయత్‌నగర్‌లో 15 ఎకరముల స్థలము కేటాయించి కూడా నిర్మాణము చేపట్టక పోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

నగరంలోని పరిసర ప్రాంతాలలో వున్న ప్రభుత్వ పాఠశాలలో వున్న విద్యార్థులకు సరైన యేర్పాట్లు లేకపోగా, టీచర్లు కూడా లేకపోవడమునకు నిరసనగా

To reduce the allotment of Rs. 451,60,55,000/-
for Education by Rs. 100/-

హిమాయత్‌నగర్‌లోని నారాయణగూడాలోని గవర్నమెంటు ప్రైమరీ స్కూల్ (నగరం మధ్యన వున్న) లో కనీసం కూర్చొనడానికి క్రింద ఫ్లోరింగ్ కూడా లేకపోవడము. కుర్చీలు ఎట్లయిన లేవు కనీసము కార్పెట్సు అయినా లేకపోవడము. స్కూలు ప్రక్కనే చెత్త చెదారము వున్న కుండీలు వుండడము వలన ఆరోగ్యానికి భంగము కలగడమునకు నిరసనగా

The cut motions were negatived.

MR. SPEAKER:- The question is:

"that the Government be granted a sum not exceeding Rs. 451,60,55,000 under Demand No. XX – Education."

(Pause)

The Motion was carried and the demand was granted.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- మేము ఇన్‌సిస్ట్ చేయకపోయినా ప్రతి కట్ మోషన్ మీదా సమాధానం అయినా వ్రాసి పంపమనండి.

మిస్టర్ స్పీకర్ :- సభను రేపు ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned to meet again at 8-30 a. m. the next day i. e., on Wednesday, the 21st March 1984.)